ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM
తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
హైదరాబాద్ : fb.com/vaartha
Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
12-2-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 11 పేజీలు: 10+4 వెల: 6.50

హైడ్రోజన్ రైలు ట్రయల్‌రన్‌కు సిద్ధం
మహారాష్ట్రలో పెరిగిన జిబిఎస్ వైరస్ కేసులు 5


# ఇక ఎఐ విప్లవం

## డిజిటల్ రంగంలో భారత్ మరింత ముందడుగు

ఎఐతో కొలువులనష్టం అపోహ మాత్రమే

నైపుణ్యాభివృద్ధికి ప్రత్యేక శిక్షణ

ప్యారిస్ ఎఐ సదస్సులో ప్రధాని మోడీ


సదస్సులో ప్రసంగిస్తున్న ప్రధాని మోడీ

**ప్యారిస్, ఫిబ్రవరి 11:** మానవాళి నిత్యజీవితంలో ఇపుడు కృత్రిమమేధ (ఎఐ) కీలకభూమిక పోషిస్తోందని ఎఐతో ఉన్న ప్రయోజనాలు అనేకమని, గ్లోబల్‌సౌత్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను మరింతగాప్రోత్సహించాల్సిన అవసరం ఎంతో ఉందని ప్రధానిమోడీ అన్నారు. ప్యారిస్‌లో జరిగిన కృత్రిమమేధ అంతర్జాతీయ సదస్సులో ఆయన పాల్గొని ప్రసంగించారు. అయితే ఎఐ ద్వారా కొలువుల నష్టం ఎక్కువ ఉన్నదన్న ఆరోపణలపైనా ఆయన స్పందిస్తూ ఈ సమస్యకు కూడా సత్వరపరిష్కారాలుచూపించాలని అన్నారు. మన వనరులను ఏకీకృతంచేసి ప్రతిభ, అభివృద్ధి,ఓపెన్‌సోర్స్ వ్యవస్థలను మరింత >>2



ప్యారిస్‌లో జరిగిన ఎఐ సదస్సుకు హాజరైన వివిధ దేశాధినేతలు



జబల్‌పూర్‌లో మంగళవారం ప్రమాదానికి గురైన మినిబస్సు దృశ్యం

# 8 మంది దుర్మరణం

మృతులంతా హైదరాబాద్ వాసులే, పలువురికి గాయాలు

ప్రయాగ్‌రాజ్ నుంచి తిరిగి వస్తుండగా మినీ బస్సును ఢీకొన్న సిమెంట్ లారీ

మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్ వద్ద దుర్ఘటన

ముఖ్యమంత్రి రేవంత్, కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ దిగ్భ్రాంతి

**హైదరాబాద్ (నాచారం), ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:** మహాకుంభమేళ యాత్రలో తీవ్ర విషాదం నెలకొంది. మధ్యప్రదేశ్‌లో ఘోర రోడ్డు ప్రమాదంతో హైదరాబాద్‌కు చెందిన ఏడుగురు అక్కడికక్కడే మృతి చెందారు. మరోకరు ఆసుపత్రిలో చికిత్సపొందుతూ కన్నుమూశారు. మంగళవారం ఉదయం హైవేపై ఓ మినీ బస్సును ట్రక్కు ఢీ కొట్టింది. హైదరాబాద్‌కు చెందిన భక్తులు పవిత్రమైన ప్రయాగ్ రాజ్ కుంభమేళలో >>2


జబల్‌పూర్ రోడ్డు ప్రమాదంలో మృతులు (ఫైల్)



## పసిడి మరింత పైపైకి

10 గ్రా. రూ.80.600

కిలో వెండి లక్షపైనే

**ముంబయి,ఫిబ్రవరి11:** ఉక్కు, అల్యూమినియం దిగుమతులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ 25 శాతం సుంకాన్ని ప్రకటించిన తర్వాత ప్రపంచ మార్కెట్‌లో బంగారం ధరలు భారీగాపెరిగాయి. ముఖ్యంగా భారత్‌లో గోల్డ్‌రేట్ రికార్డుస్థాయికి చేరింది.బంగారం ధరల్లో పెరుగుదల ఇప్పటికీ ఆగడంలేదు. ముందురోజు 22 క్యారెట్ల బంగారంపదిగ్రాములుపై రూ.350 పెరిగితే మంగళవారం రూ.800లు పెరిగింది. అదే సమయంలో 24 క్యారెట్ల పదిగ్రాముల బంగారంపై వరుసగా ముందురోజు రూ.390, మంగళవారం రూ.870 పెరిగింది. >>2

నేటి నుంచి మేడారం మినీ జాతర 6


సింఘాల్ (రాజస్థాన్) కుశగ్ర (కర్ణాటక) మనోజ్ఞ (ఏపీ) బ్రత (తెలంగాణ)

## జెఇఇ మెయిన్ టాప్ -14లో తెలుగు వారిద్దరు

మొదటి విడత ఫలితాలు ప్రకటించిన ఎన్‌టిఎ

14 మందికి 100 పర్సంటైల్

ఏప్రిల్ 1 నుంచి రెండో విడత ఫలితాలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** దేశంలోని ఎన్ఐటీలు, ట్రిపుల్ ఐటీల్లో బీఈ/బీటెక్ కోర్సుల్లో ప్రవేశాల కోసం జాతీయ స్థాయిలో నిర్వహించే జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్(జేఈఈ) మెయిన్-2025 మొదటి విడత ఫలితాల్లో తెలుగు విద్యార్థులు తమ సత్తా చాటారు. మంగళవారం ప్రకటించిన మొదటి విడత జేఈఈ మెయిన్ ఫలితాల్లో తెలంగాణ నుంచి ఒక విద్యార్థి, ఆంధ్రప్రదేశ్ నుంచి విద్యార్థిని 100 పర్సంటైల్‌ను సాధించారు. మొత్తం 14 మంది 100 పర్సంటైల్ సాధించగా.. వారిలో ఇద్దరు తెలుగు రాష్ట్రాల నుంచి ఉన్నారు. తెలంగాణ నుంచి బనీ బ్రత మజీ 100 పర్సంటైల్ సాధించగా ఏపీ నుంచి గుత్తికొండ సాయి మనోజ్ఞ 100 పర్సంటైల్ సాధించారు. 100 పర్సంటైల్ సాధించిన వారిలో 5 మంది రాజస్థాన్ విద్యార్థులు ఉండగా.. ఇద్దరు ఉత్తర్ ప్రదేశ్, మరో ఇద్దరు ఢిల్లీకి చెందిన వారు ఉన్నారు. దేశ వ్యాప్తంగా జనవరి 22, 23, 24, 28, 29 తేదీల్లో పేపర్ 1 పరీక్షలు జరిగిన విషయం తెలిసిందే. పరీక్షలకి >>2

# చిక్కులు లేని వర్గీకరణ

మాదిగ, ఉపకులాలకు మేలు చేసే లక్ష్యం: సిఎం రేవంత్

ప్రతినిధులతో కలిసి సిఎంతో భేటీ అయిన మంద కృష్ణమాదిగ

వర్గీకరణ సజావుగా జరిపిన సిఎంకు సోదరునిలా అండగా ఉంటానని వెల్లడి


**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి11:** రాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తికరమైన పరిణామం చోటు చేసుకుంది. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణపై జస్టిస్ షమీమ్ అక్తర్ నేతృత్వంలోని ఏకసభ్య కమిషన్ సిఫారసులను శాసనసభ ఆమోదించిన నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మంగళవారం జూబ్లిహిల్స్‌లోని ఆయన నివాసంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణ మాదిగ కలిశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు కే కేశవరావు, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్, మాదిగ ఉపకులాల ప్రతినిధులతో కలిసి సీఎంతో సుమారు రెండు గంటలపాటు సమావేశమయ్యారు. వర్గీకరణకు తీర్మానం చేయాలని ప్రతిపక్ష ఎమ్మెల్యేగా రేవంత్‌రెడ్డి గతంలో అసెంబ్లీలో కొట్లాడిన విషయాన్ని సమావేశంలో ప్రతినిధులు గుర్తు చేశారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ, సుప్రీంకోర్టు తీర్పు రాగానే ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణపై అసెంబ్లీలో చర్చించామని గుర్తు చేశారు. రాజకీయ ప్రయోజనాలకు అతీతంగా మేలు చేస్తామని, మాదిగ, మాదిగ ఉపకులాలకు మేలు చేసే లక్ష్యంతో ఉన్నామని పేర్కొన్నారు. కేబినెట్ సబ్‌కమిటీ, న్యాయకమిషన్ వేసి అధ్యయనం చేయించామని, వేగంగా నివేదిక తీసుకుని, కేబినెట్‌లో చర్చించి, అసెంబ్లీలో ప్రవేశపెట్టామని తెలిపారు. దీని వల్ల ఎలాంటి న్యాయపరమైన చిక్కులు లేకుండా చేశామని అన్నారు.
సమస్యలు,అభ్యంతరాలను కేబినెట్ సబ్ కమిటీతో పాటు కమిషన్ దృష్టికి తీసుకెళ్లాని సిఎం సూచించారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు అనుకూలంగా తీర్మానం చేసినందుకు రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యేలకు మందకృష్ణ మాదిగ ధన్యవాదాలు తెలిపారు. సీఎంతో భేటీ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. జస్టిస్ షమీమ్ అక్తర్ నివేదికపై రాష్ట్ర ప్రభుత్వానికి కొన్ని సూచనలు ఇచ్చినట్లు ఆయన తెలిపారు.
సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన వెంటనే ఎస్సీ వర్గీకరణ చేశారని, ఇందులో సీఎం రేవంత్ రెడ్డి భాగస్వామ్యం అయ్యారని మందకృష్ణ మాదిగ అన్నారు. ఎస్సీ వర్గీకరణ కోసం 3 దశాబ్దాలుగా పోరాటం జరుగుతుందని గుర్తు చేశారు. అసెంబ్లీలో తీర్మానం చేసిన సీఎం రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు >>2


మంగళవారం సిఎం రేవంత్‌తో భేటీ అయిన మందకృష్ణమాదిగ. చిత్రంలో మంత్రి పొంగులేటి తదితరులు

# భూభారతిలో మరిన్ని ఆప్షన్లు!

## కొత్త టెక్నాలజీతో కసరత్తు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి11:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకొచ్చిన భూ భారతి చట్టంపై అవగాహన కల్పించేందుకు సెమినార్లను నిర్వహించాలని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి నిర్ణయించినట్లు తెలుస్తోంది. దీనిలో భాగంగా 17, 18వ తేదీల్లో తొలి సెమినార్ హైదరాబాద్‌లో నిర్వహించడానికి రెవెన్యూ శాఖ సిద్ధమవుతోంది. ధరణి స్థానంలో తీసుకొచ్చిన కొత్త చట్టం ఆర్వోఆర్2025, ఆర్వోఆర్ 2020, భూ భారతిపై సెమినార్‌లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వనున్నారని సమాచారం. కొత్త రెవెన్యూ చట్టం భూ భారతి జనవరి 9న రూపుదాల్చింది. ఈ కొత్త రెవెన్యూ చట్టాన్ని వీలైనంత త్వరగా అమల్లోకి తెచ్చేందుకు రెవెన్యూ శాఖ కసరత్తు చేస్తోంది. ఓవైపు దాని అమలుకు విధి విధానాలు రూపొందిస్తుండగా, మరోవైపు రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిత్తల్ నేతృత్వంలో సాఫ్ట్‌వేర్ నిపుణులు చట్టానికి కొత్త సాంకేతిక రూపం ఇస్తున్నారు. ఈ కొత్త సాంకేతికతలో మండల స్థాయి నుంచి భూ పరిపాలన ప్రధాన కమిషనర్ వరకు అన్ని అంచెల్లో ఆప్షన్‌లు మొదలు అవసరమైన అంశాలను సాఫ్ట్‌వేర్‌కు జోడిస్తున్నారు. ఈ చట్టానికి సంబంధించిన అంశాలను న్యాయ నిపుణులు సునీల్ పర్యవేక్షిస్తుండగా, ధరణిలోని 33 మాడ్యూళ్లను ఆరుకు కుదించగా, పలు కొత్త ఆప్షన్‌లను చేర్చుతున్నారు.మ్యుటేషన్లపై ఆర్డీవో, కలెక్టర్లకు చేసుకునే అప్పీళ్లు, భూ సమస్యలు, నిర్దిష్ట సమయంలో మ్యుటేషన్ పూర్తి చేయకుంటే దానంతట అదే పూర్తయ్యేలా సాంకేతికలో మార్పులు చేశారు. పార్ట్‌బి కింద ఉన్న వారికీ యాజమాన్య హక్కులు కల్పించే విధంగా సాంకేతికతలో మార్పులు చేయగా, దరఖాస్తుల సమర్పణ, విచారణ నివేదికలు, అప్పీళ్ల తదితర ఆప్షన్లు ఉండనున్నాయి.పహాణీలో ఎప్పటికప్పుడు ఉన్నతీకరణ చేపట్టేలా, పట్టాదారు పేరే కాకుండా మరికొన్ని వివరాలను నిక్షిప్తం చేసుకునేలా ఏర్పాట్లు చేస్తున్నారు. దరఖాస్తు చేసుకున్నా, చేసుకోకపోయినా ప్రభుత్వమే ఎసైన్డ్, లావుణీ పట్టాదారులకు పూర్తిస్థాయి హక్కులు జారీ చేసేందుకు కూడా ఆప్షన్ ఉండనున్నాయి. ధరణిలో ప్రస్తుతం ఉన్న 45 రకాల సమస్యలకు కొత్త చట్టం అమలులోకి వచ్చాక తహసీల్దార్లు మండల స్థాయిలో ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేయవచ్చు. ఇలా నమోదు చేస్తే జిల్లా స్థాయిలో కలెక్టర్ పరిష్కరిస్తారు. ఆ పరిష్కారంపై సంతృప్తి లేకపోతే ల్యాండ్ ట్రైబ్యునల్ లేదా సీసీఎల్ఏకు అప్పీల్ చేసుకునేలా ఆన్‌లైన్‌లో ఆప్షన్ ఏర్పాటు చేయనున్నారు.



# రాహుల్ వరంగల్ పర్యటన రద్దు

## పార్లమెంటు సమావేశాలే కారణం!

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి11:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ వరంగల్ పర్యటన రద్దైంది. మంగళవాకం సాయంత్రం వరంగల్ రావాల్సిన ఉన్న రాహుల్ గాంధీ, పార్లమెంటు సమావేశాల కారణంగా పర్యటనను రద్దు చేసుకున్నారు. రాహుల్ గాంధీ హైదరాబాద్, వరంగల్ పర్యటన కోసం మంగళవారం మధ్యాహ్నం 2.45 గంటలకు దిల్లీ నుంచి సాయంత్రం 5 గంటలకు శంషాబాద్ ఎయిర్ పోర్టుకు చేరుకోవాల్సింది. అక్కడ నుంచి సాయంత్రం 5.15 గంటలకు ప్రత్యేక హెలికాప్టర్‌లో బయలుదేరి సాయంత్రం 6 గంటలకు వరంగల్ చేరుకోవాల్సింది. రాహుల్ గాంధీతో పాటు సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ నేడు వరంగల్ వెళ్లాల్సింది. రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జి దీపాదాస్ మున్షీ కూడా రాహుల్ గాంధీతో సమావేశం అయ్యే అవకాశం ఉన్నట్లు పార్టీ వర్గాలు చెప్పాయి. వరంగల్‌లో దాదాపు రెండు గంటల పాటు రాహుల్ గాంధీ ఉంటారని అనుకున్నారు. రాత్రి 7.45 గంటలకు వరంగల్‌లో తమిళనాడు ఎక్స్‌ప్రెస్ ట్రైన్‌లో బయలుదేరి చెన్నై బయలుదేరి వెళ్లాల్సింది. బుధవారం >>2



## ఇవిఎంల డేటాను తొలగించవద్దు

ఇసికి 'సుప్రీం' ఆదేశం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11:** ఎన్నికల ప్రక్రియ ముగిసి ఫలితాలు వచ్చినతర్వాత ఇవిఎంలలో నిక్షిప్తమై ఉన్న డేటాను డిలీట్‌చేయవద్దని ఈసీకి సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈవిఎంలలో నిక్షిప్తం అయి ఉన్న డేటాపై అనుమానాలు వ్యక్తంచేస్తూ హరియాణా రాష్ట్ర అసోసియేషన్ ఆఫ్ డెమొక్రటిక్ రిఫామ్స్, కాంగ్రెస్ నేతలు దాఖలుచేసిన పిటిషన్‌పై విచారణచేసిన సుప్రీంకోర్టు డేటా డిలీట్‌చేసే ప్రక్రియను చేపట్టవద్దని ఎన్నికలసంఘాన్ని ఆదేశించింది. అదే సమయంలో ఎన్నికలు పూర్తయిన తర్వాత ఈవిఎంలకు సంబంధించి ఎలాంటి నిర్ణీతప్రమాణాలు పాటిస్తున్నారో కూడా తెలియజేయాలని ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది. ఓట్లలెక్కింపు పూర్తయిపోయిందని భావించి ఈవీఎంలలో ఉన్న డేటా తొలగించవద్దని, ఏవిధమైన డేటాను ఈవీఎంల నుంచి >>2

# టెక్నాలజీ అంటేనే హైదరాబాద్

జిసిసిలను గ్లోబల్ వాల్యూయాడెడ్ సెంటర్లుగా మార్చుతాం

ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా మారే సత్తా తెలంగాణకు ఉంది: మంత్రి శ్రీధర్‌బాబు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి11:** టెక్నాలజీ అంటేనే ప్రపంచం హైదరాబాద్ వైపు చూసేలా తీర్చిదిద్దడమే సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం లక్ష్యమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. మంగళవారం హెచ్ఐసీసీలో జరిగిన 32వ హైసియా నేషనల్ సమ్మిట్ అండ్ అవార్డ్స్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ల(జీసీసీ)కు హబ్‌గా హైదరాబాద్‌ను మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, ఇప్పుడు మరో అడుగు ముందుకేసి వాటిని గ్లోబల్ వాల్యూ సెంటర్లు(జీవీసీ)గా మార్చాలని సంకల్పించినట్లుగా వివరించారు. ఈ జీసీసీలు తెలంగాణను.. ముఖ్యంగా హైదరాబాద్‌కు అదనపు విలువను జోడించి ప్రపంచ టెక్నాలజీ పటంలో అత్యున్నత స్థాయికి చేర్చుతాయన్నారు. తెలంగాణ ఐటీ రంగం వార్షిక వృద్ధి రేటు 13 శాతం పైచిలుకు, ఐటీ ఎగుమతుల విలువ 32 బిలియన్ డాలర్లు, దేశీయ ఐటీ అవుట్ పుట్ 5 బిలియన్ డాలర్లుగా ఉందన్నారు. రాబోయే రోజుల్లో ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా మారే సత్తా తెలంగాణకు ఉందన్నారు. ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి పక్కాగా అమలు చేస్తుందన్నారు. గ్లోబల్ ఇన్నోవేషన్, డిజిటల్ ట్రాన్స్ ఫార్మేషన్ లో హైదరాబాద్ గ్లోబల్ లీడర్‌గా ఉందన్నారు. హైదరాబాద్‌ను సెమీ కండక్టర్స్, డీప్ టెక్ సొల్యూషన్స్ లోనూ గ్లోబల్ హబ్ మార్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. హైదరాబాద్ లో 1500కు పైగా ఐటీ కంపెనీలున్నాయని, వీటిలో 15 లక్షల మంది పనిచేస్తున్నారన్నారు. వీరిలో 3 లక్షల మంది ఏఐ నిపుణులు, లక్ష మంది చిప్ డిజైనర్లు ఉన్నారని వివరించారు. టెక్నాలజీ పరంగా రోజుకో కొత్త ఆవిష్కరణ తెరపైకి వస్తుందని, ఇలా కొత్త ఆలోచనలతో ముందుకొచ్చే వారికి ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. టెక్నాలజీ ఆవిష్కరణలకు హబ్‌గా తెలంగాణను మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పని చేయాలని ఐటీ నిపుణులను కోరారు. అన్ని రంగాల్లో అద్భుతాలు సృష్టిస్తున్న >>2



మంగళవారం హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రొ.ఝున్‌ఝున్‌వాలాకు అవార్డును అందజేస్తున్న మంత్రి శ్రీధర్‌బాబు

# ఉప ఎన్నికలు ఖాయం

-మాజీ సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి11:** గతఅసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ నుండి గెలిచి అధి కార కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యేలపై మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖ రరావు కీలక వ్యాఖ్యలు చేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేల నియోజక వర్గాల్లో ఉప >>2





బెంగళూరులో మంగళవారం జరిగిన ఎరో ఇండియా 2025 రక్షణ మంత్రుల కాన్ క్లేవ్ బ్రిడ్జ్ సదస్సులో పాల్గొన్న రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్

# తెలుగు వారిద్దరు

>> 13,11,544 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 12,58,136 మంది (95.93శాతం) పరీక్షలకు హాజరైనట్టు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టీఏ) ప్రకటించింది. జేఈఈ మెయిన్ మొదటి విడత ఫలితాలను ఎన్‌టీఏ మంగళవారం విడుదల చేసింది. దేశంలోని ఎన్ఐటీలు, ట్రిపుల్ ఐటీల్లో బీఈ/ బీటెక్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన జేఈఈ (మెయిన్) -2025) తొలి సెషన్ ఫలితాల్లో 14 మంది విద్యార్థులు 100 పర్సంటైల్ స్కోర్‌తో సత్తా చాటారు. దేశవ్యాప్తంగా 13,11,544 మంది దరఖాస్తు చేసుకున్నారు. అందులో 4,43,622 బాలికలు కాగా.. 8,67,920 మంది బాలురు, ఇద్దరు థర్డ్ జెండర్ విద్యార్థులున్నారు. మొత్తం 12,58,136 మంది పరీక్షలకు హాజరుకాగా.. వారిలో బాలికలు 4,24,810 మంది, బాలురు 8,33,325 మంది థర్డ్ జెండర్ ఒకరు ఉన్నారు.

**100 పర్సంటైల్ సాధించిన 14 మంది విద్యార్థుల వివరాలు..**

1.ఆయుస్ సింఘాల్ (రాజస్థాన్), 2.కుశగ్ర గుప్త (కర్ణాటక), 3.దక్ష్ (ఢిల్లీ), 4.హర్ష్ ఝా (ఢిల్లీ), 5.రజిత్ గుప్తా (రాజస్థాన్), 6.శ్రేయస్ లోహియా (ఉత్తర ప్రదేశ్), 7.సాక్షం జిందాల్ (రాజస్థాన్), 8.సౌరవ్ (ఉత్తర ప్రదేశ్), 9.విశాద్ జైన్ (మహారాష్ట్ర), 10.అర్ణవ్ సింగ్ (రాజస్థాన్), 11.శివన్ వికాస్ తోష్నివాల్ (గుజరాత్), 12. సాయి మనోజ్ఞ గుత్తికొండ (ఆంధ్రప్రదేశ్), 13.ఓం ప్రకాశ్ బెహెరా (రాజస్థాన్), 14. బని బ్రతా మజీ (తెలంగాణ)

**ఏప్రిల్ 1 నుంచి 8 వరకు రెండో సెషన్..**

జేఈఈ మెయిన్-2025 మొదటి విడత పరీక్షలను జనవరి 22 నుంచి 29 వరకు పేపర్-1, జనవరి 30న పేపర్-2 పరీక్షలను నిర్వహించిన విషయం తెలిసిందే. రెండో విడత పరీక్షలను ఏప్రిల్ 1 నుంచి 8 వరకు జరగనున్నాయి. మొదటి విడత పరీక్షలో సాధించిన స్కోరుతో సంతృప్తి చెందని వారు రెండో విడత పరీక్షలకు హాజరవుతారు. రెండు విడతల్లో సాధించిన ఉత్తమ స్కోర్ పరిగణలోకి తీసుకుని విద్యార్థులకు ఫైనల్ జేఈఈ మెయిన్ ర్యాంకులను కేటాయిస్తారు. ఇప్పటికే జేఈఈ మెయిన్ రెండో విడతకు సంబంధించిన దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ కొనసాగుతోంది.

# చిక్కులులేనివర్గీకరణ

>> తెలిపామని అన్నారు. ఎన్నో సందర్భాల్లో రేవంత్ ఎమ్మార్పీఎస్‌కు అండగా ఉన్నారని గుర్తు చేశారు. ఎస్సీ ఉపకులాల వర్గీకరణపై సిఎం కమిట్‌మెంట్‌ను అభినందించారు. ఒక కమిట్‌మెంట్‌తో వర్గీకరణ ప్రక్రియను చేపట్టిన ప్రభుత్వానికి ముఖ్యమంత్రికి ఒక సోదరుడిగా అండగా ఉంటానని వెల్లడించారు. రాజకీయ ప్రయోజనాలకు అతీతంగా, మాదిగ,మాదిగ ఉపకులాలకు మేలు చేయాలనే మంచి లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ఉందని సిఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేసినట్లు తెలిపారు. షమీమ్ అక్తర్ నివేదికను ఆలస్యం లేకుండా ఆమోదించారని, రిజర్వేషన్ శాతం విషయంలో కొన్ని లోపాలున్నాయని తెలిపారు. కులాల చేర్పులు మార్పుల్లో లోటుపాట్లపై వినతిపత్రం అందజశామని అన్నారు. ఉపకులాల వర్గీకరణలో పలు సమస్యలను సిఎంకు వివరించానని తెలిపారు. ఎస్సీ కుల్లాల్లో అత్యధికంగా 62 శాతం జనాభా ఉన్న మాదిగలను రిజర్వేషన్ శాతంలో అన్యాయం జరిగిందన్నారు. ఎస్సీ జనాభాలో రెండో స్థానంలో ఉన్న మాలలను జనాభా నిష్పత్తి కంటే ఎక్కువ శాతం రిజర్వేషన్ కేటాయించారని అభ్యంతరం వ్యక్తం చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తరహాలోనే ఏబీసీడీ వర్గీకరణ చేయాలని, చేవెళ్ల డిక్లరేషన్‌లో కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చినట్లు ఎస్సీ వర్గీకరణను 15 నుంచి 18 శాతం పెంచి వెంటనే అమలు చేయాలని మందకృష్ణ సీఎంను కోరారు. ఎస్సీ వర్గీకరణలో ఉన్న లోటుపాట్లను రేవంత్ రెడ్డి సరిదిద్దుతారని భావిస్తున్నామని ఆయన అన్నారు.

# టెక్నాలజీ అంటేనే హైదరాబాద్

>> ఏఐ సాయంతో పౌర సేవలను తెలంగాణ ప్రజల ముంగిటకే చేర్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఏఐ, మెషిన్ లెర్నింగ్, క్వాంటమ్ కంప్యూటింగ్ తదితర అధునాతన సాంకేతిక టెక్నాలజీలకు హబ్‌గా తెలంగాణను మార్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. తెలంగాణ యువతలో ప్రతిభకు కొదువ లేదని, అదే మా ఆస్తి అని అన్నారు. పెట్టుబడులు హైదరాబాద్‌కే పరిమితం చేయకుండా ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాలకు విస్తరిస్తున్నామన్నారు. గ్రామీణ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఆయా ప్రాంతాల్లో పెట్టుబడులు పెట్టాలని పారిశ్రామికవేత్తలను కోరారు. విదేశాలకు ముడి వస్తువులు, విడి భాగాలు సరఫరా చేయడానికే పరిమితం కాకుండా ఇక్కడే అంతిమ వినియోగ వస్తువు(ఫైనల్ గూడ్) తయారయ్యేలా చూడటమే తమ లక్ష్యమన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు తేవడం, యువతకు ఉపాధి అవకాశాలను కల్పించడంతోనే ఆగిపోమని, ఏఐ లాంటి అత్యాధునిక సాంకేతి టెక్నాలజీని సామాన్యుడి ఉపయోగపడేలా చేయడమే లక్ష్యమని వివరించారు. ఏఐ వల్ల రైతులు, చిరు వ్యాపారులు, విద్యార్థులు ప్రయోజనం పొందేలా ప్రభుత్వం చొరవ తీసుకుంటుందన్నారు.

ఏఐ వల్ల ఉద్యోగాలు పోతాయంటూ మనందరిలో భయం నెలకొందన్నారు. ఇదంతా నాణేనికి ఓవైపేనని, మరోవైపు ఇదే ఏఐ కొత్తఅవకాశాలను సృషిస్తుందన్నారు.సాంప్రదాయబద్ధంగా ఆలోచించకుండా కొత్తగా ఆలోచించాలని సూచించారు. తెలంగాణలో 3 లక్షల మంది ఏఐ నిపుణులు సిద్ధంగా ఉన్నారని, రాబోయే రోజుల్లో టెక్నాలజీ పరంగా అత్యున్నత ఉద్యోగాలు సాధించేలా లక్ష మందిని తీర్చి దిద్దుతామన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, హైసియా అధ్యక్షుడు ప్రశాంత్ నందేలా, ఎస్టీపీఐ హైదరాబాద్ డైరెక్టర్ మెస్సీ కవిత తదితరులు పాల్గొన్నారు.

# డిఎస్సీ అభ్యర్థులకు రేపో, మాపో నియామకాలు

## జీవో వెలువడగానే కౌన్సెలింగ్ నిర్వహణ..

## నియామకాలకు అనుమతించిన ఇసి

**హైదరాబాద్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని డీఎస్సీ-2008 అభ్యర్థులకి నియామక పత్రాలను ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైంది. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు(జీవో).. ఇవాళ(బుధవారం), రేపో(గురువారం)వెలువడే అవకాశం ఉంది. డీఎస్సీ-2008 అభ్యర్థులకి ఉపాధ్యాయులుగా నియామకం చేయడం కోసం ప్రభుత్వం ఉత్తర్వులు(జీవో) జారీ చేయగానే.. వెంటనే జిల్లాల్లో డీఈవోలు కౌన్సెలింగ్‌ను నిర్వహించి వారికి నియామక పత్రాలను అందజేయనున్నారు. ఈ నెలాఖరులోగా మొత్తం ప్రక్రియ పూర్తయ్యే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. 2008 డీఎస్సీకి సంబంధించి 1382 పోస్టుల భర్తీ వ్యవహారంపై జస్టిస్ అభినంద్ కుమార్ షావిలి, జస్టిస్ తిరుమల దేవిలతో కూడిన ధర్మాసనం సోమవారం విచారణ చేపట్టిన విషయం తెలిసిందే. డీఎస్సీ- 2008కి సంబంధించి ఉపాధ్యాయ నియామకాలను కాంట్రాక్ట్ పద్ధతిన భర్తీ చేయడానికి ఎన్నికల కమిషన్ అనుమతి తీసుకున్నామని రాష్ట్ర ప్రభుత్వం తరపున కోర్టుకు తెలిపారు. మూడు రోజుల్లో నియమాక ప్రక్రియ పూర్తి చేస్తామని విద్యాశాఖ అధికారులు సోమవారం హైకోర్టు ధర్మాసనానికి తెలిపారు. తదుపరి ఉత్తర్వులను ఈ నెల 17కి వాయిదా వేసింది. ఈ నేపథ్యంలో డీఎస్సీ-2008 అభ్యర్థులకి ఉద్యోగాలు ఇవ్వడానికి ఇవాళ, రేపట్లో జీవోను విద్యా శాఖ అధికారులు జారీ చేయనున్నారు. అనంతరం డీఈవో ఆఫీసుల్లో అభ్యర్థులకి కౌన్సెలింగ్ నిర్వహించి సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను పూర్తి చేసి ఉద్యోగ నియామక పత్రాలను అందించడానికి పాఠశాల విద్య శాఖ కసరత్తు చేస్తోంది.

# పర్యటన రద్దు

>> ఉదయం 8.05 గంటలకు చెన్నైకి చేరుకోవాల్సిన రాహుల్ గాంధీ బృందం, ఉదయం 10.50 గంటలకు చెన్నై నుంచి దిల్లీ బయలుదేరి వెళ్లాల్సింది. ఈక్రమంలో రాహుల్ గాంధీ వరంగల్ పర్యటనలో రెండు గంటల పాటు ఉండటంతో సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, దీపాదాస్ మున్షీలు రాహుల్‌తో ప్రత్యేకంగా సమావేశం అవుతారని అనుకున్నారు. స్థానిక నాయకులతో కూడా రాహుల్ గాంధీ సమావేశ మయ్యే అవకాశం ఉన్నట్లు పీసీసీ వర్గాలు చెప్పాయి. కానీ ఇప్పుడు సడెన్‌గా రాహుల్ గాంధీ పర్యటన రద్దు అవ్వడంతో కాంగ్రెస్ శ్రేణులు నిరాశ చెందారు.

# మరింత పైపైకి

>> బులియన్ మార్కెట్‌లో మంగళవారం 22 క్యారెట్ల పదిగ్రాముల బంగారంధరలు రూ.80,600గా నిలిచింది. 24 క్యారెట్ల పదిగ్రాముల బంగారం రూ.97,930గా కొనసాగింది. అలాగే బులియన్ మార్కెట్‌లో వెండిధరలు కూడా భారీగానే ఉన్నాయి. కిలో వెండిధర లక్షరూపాయలు దాటేసింది. ఢిల్లీ, ముంబయి,బెంగళూరుల్లో మాత్రం 99, 500గా ముందురోజుకొనసాగింది. ప్రాంతాల వారీగా వెండిధరల్లో మార్పులుంటున్నాయి. 22 క్యారెట్ల బంగారందరలు పదిగ్రాములు హైదరాబాద్, విజయవాడల్లో 80,600 నమోదయింది. ముంబయి, బెంగళూరు, కోల్‌కత్తా, కేరళ, చెన్నైలలో కూడా ఇదేధరలు కొనసాగాయి. ఇక కిలో వెండిధరలు హైదరా బాద్‌లో మంగళవారం రూ.1,07,000కు చేరాయి. విజయవాడలో కూడాఅవేధరలుకొనసాగా యి.

# తొలగించవద్దు

>> తీసివేయవద్దని అదేసమయంలో ఏతరహా డేటాను అందులో రీలోడ్ కూడా చేయకూడదని చీఫ్‌జస్టిస్ సంజీవ్‌ఖన్నానేతృత్వంలోని ధర్మాసనం స్పష్టంచేసింది. ఈవీఎంలడేటా అవసరమైన పక్షంలో ఎన్నికల కమిషన్ కోర్టుకు సమర్పించాల్సి ఉండటంతో డేటా తొలగిస్తే సమస్యలు ఉత్పన్నం అయ్యే అవకాశాలున్నాయని వెల్లడించింది. ఓటమి చవిచూసిన అభ్యర్థి వివరణకోరినపక్షంలో ఈవీఎంలలో ఎటువంటి ట్యాంపరింగ్ జరగలేదనే అంశాన్ని ఒకఇంజినీర్ సాయంతో ధృవీకరించాల్సి ఉంటుందని చీఫ్‌జస్టిస్ సంజీవ్ ఖన్నా చెప్పారు. ఈవీఎంలలోని మైక్రో కంట్రోలర్, మెమరీల్లో ఉన్న డేటాను తొలగించేందుకు అనుసరించే విధానంకూడా 15రోజుల్లోపు వివరణ ఇవ్వాలనిసుప్రీంకోర్టు వెల్లడించింది. ఈ పిటిషన్‌పై తర్వాత విచారణను మార్చి మూడవ తేదీకి వాయిదావేసింది.

# ఎన్నికలు ఖాయం

>> ఎన్నికలు రావడం ఖాయమని జోస్యం చెప్పారు. మంగళవారం స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గానికి చెందిన కీర్తి వెంకటేశ్వర్లు, మల్కిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి తదితరులు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ, పార్టీ మారిన ఎమ్మెల్యేలకు ప్రజలే బుద్ధి చెబుతారని ఆయన అన్నారు. ఉప ఎన్నికలు వస్తే స్టేషన్ ఘనపూర్‌లో కడియం శ్రీహరి ఓటమి ఖాయమన్నారు. ఈసారి రాజయ్య విజయం సాధిస్తారని కేసీఆర్ అన్నారు. స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే రాజయ్య కూడా కేసీఆర్‌ను కలిశారు. స్టేషన్‌ఘన్‌పూర్‌లో కడియం శ్రీహరి ఓటమి ఖాయమని, ఆ స్థానంలో రాజయ్య ఎమ్మెల్యేగా గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఆయనతో పాటు పార్టీ మారిన ఎమ్మెల్యేలందరూ ఓడిపోతారని వ్యాఖ్యానించారు.ధైర్యం కోల్పోవద్దని,తన సహకారం ఎప్పటికీ ఉంటుందని సూచించారు.

# 8 మంది దుర్మరణం

>> పుణ్యస్థానాలు చేసి తిరిగి వస్తుండగా మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్‌లోఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఒక లారీ సిమెంట్ సంచులతో రాంగ్‌రూట్‌లో వచ్చి వీళ్ల మినీ బస్సును ఢీకొట్టింది. ఈ ఘటనలో మినీ బస్సు పూర్తిగా నుజ్జు నుజ్జుగా మారింది. ఈ ఘటనతో ఏడుగురు భక్తులు మృతి చెందగా పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. జాతీయ రహదారి (30) మీద హోప్లా బార్గి సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. మొదట మృతులు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారని భావించిన వారి వద్ద ఉన్న ఆదార్‌కార్డులు పరిశీలిస్తే హైదరాబాద్ నాచారంకు చెందిన వారిని పోలీసులు గుర్తించారు. హైదరాబాద్ నాచారంలోని కార్తికేయ నగర్, రాఘవేంద్ర నగర్లకు చెందిన స్థానికులు మూడు మినీ బస్సుల్లో మహా కుంభమేళా యాత్రకు శనివారం వెళ్లారు. అయితే తిరుగు ప్రయాణంలో వీరి బస్సును రాంగ్ రూట్లో వచ్చిన సిమెంట్ లోడ్ ట్రక్కు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఏడుగురు అక్కడికక్కడే చనిపోయారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వాళ్లను ఆస్పత్రులకు తరలించారు. జబల్పూర్ సిహూరా దగ్గర జాతీయ రహదారి 30పై మంగళవారం ఉదయం 9 గంటల ప్రాంతంలో ఈ ఘోరం చోటు చేసుకుందని కలెక్టర్ దీపక్ కుమార్ సక్సేనా మీడియాకు తెలిపారు. ప్రమాదానికి గురైన మినీ బస్ నెంబర్ ఏపీ 29 డబ్ల్యూ1525 అని తెలిపారు. ఘటనపై నాచారం పోలీసులకు సమాచారం అందించినట్లు తెలిపారు. అలాగే.. మృతుల వివరాలను ఆయన మీడియాకు వివరించారు.

మృతుల వివరాలు నాచారం కార్తికేయ నగర్ తిరుమల మేడికల్ షాపు నిర్వహించే రాంపల్లి రవి కుమార్ (56), నాచారం కార్తికేయ నగర్ సాయిలీల అపార్ట్‌మెంట్‌లో ఉంటున్న చెందిన సంతోష్ ఖన్నారీ (47),కు ఇద్దరు పిల్లలు గోల్డ్ స్మిత్ వ్యాపారం చేస్తుంటాడు. కార్తికేయనగర్‌లో నివసించే పాల వ్యాపారం చేసే సురకంటి మల్లారెడ్డి (54)కు ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. అదేవిదంగా నాచారం శ్రీరామ్ నగర్ ఎర్రగుంట ప్రాంతానికి చెందిన డ్రైవర్ కల్మూరి రాజు (38) కు ఇద్దరు కుమారులు ఉన్నారు. నాచారం రాఘవేంద్ర నగర్‌కు చెందిన సోమవరం శశి కాంత్ ఖన్నారీ (38) సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ఈయనకు ఇద్దరు కూతుళ్లు, ఒక కొడుకు. మలక్‌పేట్ ముసారం బాగ్ కు చెందిన ఆనంద్ కుమార్ ఖన్నారీ (47), తార్నాక గోకుల్ నగర్ కు చెందిన బ్యాంకు అఫ్ బరోడాలో పనిచేసే టి.వెంకట ప్రసాద్ ఖన్నారీ(55) మృతి చెందారు. వీరితో పాటు చైతన్యపురికి చెందిన నవీన్ చారీ, నాచారం కార్తికేయ నగర్‌కు చెందిన శ్రీరామ్ బాలకృష్ణ(62)లకు గాయాలై ప్రమాదం జరిగిన పట్టణంలో చికిత్స పొందుతున్నారు.

**హైదరాబాద్ వాసుల మృతిపై సీఎం రేవంత్‌రెడ్డి దిగ్భ్రాంతి**

మధ్యప్రదేశ్‌లోని జబల్పూర్ జరిగిన రోడ్డు ప్రమాదంతో ఏడుగురు తెలంగాణ హైదరాబాద్ వాసులు మృతి చెందడం పై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతులు కుటుంబాలకు ఆయన ప్రగాడ సాను భూతి తెలిపారు. వెంటనే అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని,గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు.

**ప్రమాద ఘటనపై కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ దిగ్భ్రాంతి..**

మధ్యప్రదేశ్‌లో జరిగిన ఘటనపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, కేంద్ర మంత్రి బండి సంజయ్ విచారం వ్యక్తం చేశారు.బాధిత కుటుంబసభ్యులతో ఫోన్ లో మాట్లాడి పరామర్శించారు. దీనిపై ట్విట్టర్ వేదికగా స్పందించారు. పలు కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా వారు మధ్యప్రదేశ్ లోని జబల్పూర్ సమీపంలో ఇవాళ ఉదయం జరిగిన రోడ్డుప్రమాద ఘటనలో ఏడుగురు తెలంగాణ కు చెందిన వ్యక్తులు మృతి చెందిన ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నామని తెలిపారు. అలాగే ఘటన సమాచారం తెలిసిన వెంటనే.. మధ్యప్రదేశ్ ప్రభుత్వ అధికారులతో మాట్లాడి.. మృతుల కుటుంబాలకు అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలను అందించాలని గాయపడిన ఇదరికి సరైన చికిత్స అందించాలని సూచించినట్లు తెలిపారు. ఆయా కుటుంబాలకు అవసరమైన సహాయాన్ని అందించాలని ఆదేశించానని వివరించారు. అంతేగాక బాధిత కుటుంబసభ్యులతో ఫోన్లో మాట్లాడి భరోసా కల్పించడం జరిగిందని వారు తెలిపారు. రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతులు కుటుంబాలకు ఆయన ప్రగాడ సాను భూతి తెలిపారు. వెంటనే అవసరమైన సహాయక చర్యలను ప్రభుత్వం చేపడుతుందని వెల్లడించారు.

# బర్డ్‌ఫ్లూ భయం!

## చికెన్, కోళ్లతో జర జాగ్రత్త..

## వైరస్‌తో తెలంగాణ ప్రభుత్వం వార్నింగ్

**హైదరాబాద్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** చికెన్ ప్రియులకు, కోళ్ల పెంపకందారులకు, చికెన్ వ్యాపారులకు తెలంగాణ ప్రభుత్వం షాకింగ్ వార్నింగ్ జారీ చేసింది. కోళ్లకు సోకుతున్న బర్డ్ ఫ్లూ వైరస్ పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. ఇప్పటికే తెలంగాణతో పాటు, ఆంధ్రప్రదేశ్ లోని వివిధ జిల్లాల్లో భారీ సంఖ్యలో కోళ్ల మరణాలకు ఏవియన్ ఇన్ ఫ్లూయెంజా (హెచ్5ఎన్1-బర్డ్ ఫ్లూ) వైరస్ కారణమని నిర్ధారించారు. ఈ వ్యాధి కోళ్లలో వేగంగా వ్యాపిస్తూ తెలంగాణలో కూడా విస్తరిస్తోందన్న సమాచారం నేపథ్యంలో కొన్ని రోజులు కోళ్ల పెంపకం, మాంసం వినియోగం పట్ల జాగ్రత్తలు పాటించాలని తెలంగాణ ప్రభుత్వం ప్రజలను హెచ్చరించింది. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలకు ఇచ్చిన సూచనలను పరిగణలోకి తీసుకుని ముందస్తుగా జాగ్రత్తగా ఈ హెచ్చరికలు జారీ చేస్తున్నట్లుగా తెలంగాణ పశుసంవర్ధక, మత్స్యశాఖ విభాగం తెలిపింది. కోళ్లు, ఇతర జంతువులలో సంభవించే అనుమానస్పద, వైరస్ మరణాల వివరాల పట్ల కలెక్టర్లు, వివిధ ప్రభుత్వ శాఖలు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించింది. కోళ్ల పెంపకందారులు, పౌల్ట్రీ పరిశ్రమ ప్రతినిధులతో సమావేశమై బర్డ్ ఫ్లూ వ్యాప్తి, తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై అధికారులు అవగాహన కల్పించాలని పేర్కొంది. జిల్లాలోని కోళ్ల ఫారాల్లో కోళ్లు చనిపోతే వెంటనే సంబంధిత వెటర్నీ దవాఖానలో సమాచారం ఇవ్వాలని యాజమానులకు సూచించారు. ఇప్పటికే బర్డ్ ఫ్లూ వ్యాధిపై ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం సూచించిన నేపథ్యంలో జిల్లాలోని కోళ్ల ఫారాల యాజమానులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వెటర్నీ అధికారులు తనిఖీలకు వచ్చినప్పుడు సహకరించాలని, ప్రతి సమాచారం అందించాలని కోళ్ల ఫారాల యాజమానులకు కలెక్టర్లు సూచించారు. మరోవైపు బర్డ్ ఫ్లూ వ్యాపిస్తున్న నేపథ్యంలో ఇతర రాష్ట్రాల నుంచి తెలంగాణలోకి కోళ్లు, గుడ్లు, పౌల్ట్రీ ఫీడ్ (కోళ్ల దానా) దిగుమతులను పశుసంవర్ధక శాఖ నిషేధించినట్లు తెలుస్తోంది. అవి ఇతర రాష్ట్రాల నుంచి రావడం ద్వారా వైరస్ వ్యాపించే అవకాశం ఉంటుందని ఈ చర్యలు తీసుకున్నట్లు సమాచారం.



ప్యారిస్‌లో మంగళవారం జరిగిన ఎఐ సదస్సుకు హాజరైన వివిధ దేశాధినేతలతో ప్రధాని మోడీ

# ఇక ఎఐ విప్లవం

>> ప్రోత్సహించి నమ్మకం, పారదర్శకతను పెంపొందించాలని, నాణ్యతాప్రమాణాలతో డేటా బేస్‌లను ఏర్పాటుచేయాలని ఆయన అన్నారు. అలాగేభద్రత, తప్పుడు సమాచారం, డీప్‌ఫేక్‌లను సమూలంగా కట్టడి చేయాల్సిన అవసరం ఎంతో ఉందని ప్రపంచదేశాలు ఈదిశగా ముమ్మర కృషిచేయాల్సిన అవసరం ఎంతో ఉందని ఆయన అన్నారు. కృత్రిమమేధతో మిలియన్లకొద్దీ జనాభా జీవనశైలిని ఎలా మార్చగలమో అన్న విధానాలతో ముందుకుపోవాలని, ప్రత్యేకించి హెల్త్‌కేర్, విద్య, వ్యవసాయం, సైన్స్ రంగాల్లో కృత్రిమ మేధ వినియోగం మరింతపెరగాలన్నారు. దీనివల్ల సుస్థిర లక్ష్యాల సాధనకు మరింత సులువవుతుందని మోడీ అన్నారు. మానవాళికి సాంకేతికత మరింత ప్రభావవంతంగాను, వినియోగించేదిగా ఉండాలని స్థానిక వాతావరణానికి అనుగుణంగా సాంకేతికత అభివృద్ధిచెందాల్సిన అవసరం ఉందన్నారు. ఇపుడు ఎఐద్వారా కొలువలకు గండం అన్న భయాలను పారద్రోలాల్సిన అవసరం ఎంతో ఉందని, అయితే టెక్నాలజీ వచ్చిందని మాన్యువల్ పని విదానం ఎప్పుడూ అదశ్యం అవుతుందని ఎప్పుడూ చరిత్రలో చెప్పలేదన్నారు. సమయానుకూలంగా ఉపాధి దోరణులు మారతాయని కొత్త వైవిధ్యభరితమైన ఉపాధి కనిపిస్తుందని అన్నారు. ఉద్యోగాలకు గండిపడుతుందన్న అపోహలపై మనం ఇపుడు దృష్టిసారించాలని, ఇందుకోసం నైపుణ్యాల పెంపుపై భారీగా పెట్టుబడులు పెట్టాలని ఉద్యోగుల్లో నైపుణ్యసామర్థ్యాలను పెంచే విధంగా కృత్రిమమేధ ఆధారిత సాంకేతికతను వారిలో అభివృద్ధిచేయాలన్నారు. మానవ మేధస్సు కవిత్వంనుంచి సంక్లిష్టమైన గణితాన్ని కూడా నైపుణ్యం సాయంతో వెంటనే పరిష్కరించగలుగుతుందని అన్నారు. ఇపుడు భారత్‌లో ఎఐ విప్లవం సాగుతున్నదన్నారు. ఇప్పటికే భారత్‌లో డిజిటల్ మౌలికవనరులనుపూర్తిస్థాయిలో ఏర్పాటుచేసామని, 140 కోట్ల ప్రజానీకానికి అతితక్కువ వ్యయంతోనే ఈ డిజిటల్ సౌకర్యాలు అందుతున్నాయని అన్నారు. బహిరంగంగాను, సులువుగా యాక్సెస్ అయ్యే నెట్‌వర్క్‌తో అందిస్తున్నట్లు తెలిపారు. మా ఆర్థికవ్యవస్థ, పాలనా సంస్కరణలు, ప్రజల జీవనశైలిలో పరివర్తనం వంటివి ఇపుడు సులువుగా అమలుచేయగలుగుతున్నామన్నారు. డిజిటల్ కామర్స్ నెట్‌వర్క్‌ను అన్ని వర్గాలకు చేరువచేయగలిగామని, ఇండియా నేషనల్ ఎఐ మిషన్ సాయంతో ఈకలలు సాకారంచేస్తున్నట్లు తెలిపారు. భారత్‌లో ఎఐ మిషన్ మంచికోసమే పనిచేస్తుందని భారత్‌లో ఇపుడు ఎఐ ఆధారిత టెక్నో లీగల్ పరిష్కారాలు, డేటా భద్రత వంటివాటినికూడా పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. భారత్‌లో కొత్తగా ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యమోడల్‌ను ఎఐలో తీసుకువస్తున్నట్లు మోడీ తెలిపారు.భారత్‌లో కృత్రిమమేధ ప్రతి ఒక్కరికీ అనుసంధానం అయ్యేటట్లుగా ఎఐను పూర్తిస్థాయిలో అమలుకు కృషిచేస్తున్నామనిమోడీ చెప్పారు. ప్రధానిమోడీ ఫ్రెంచ్ అద్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్‌లు ఈ సదస్సుకు ఇరువురూ అధ్యక్షత వహించారు. వివిధ ప్రభుత్వాల అధినేతలు, అంతర్జాతీయ సంస్థల అధిపతులు, చిన్న పెద్ద టెక్ కంపెనీల సిఇఒలు, విద్యారంగంలోని మేధావులు, స్వచ్ఛందసంఘాలు, కళాకారులు, పౌరసమాజం ప్రతినిధులు అనేక మంది హాజరు అయ్యారు.

## వారం - వర్జ్యం

తేది : 12-02-2025, బుధవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మాఘమాసం, ఉత్తరాయణం,
శిశిర ఋతువు, శుక్లపక్షం,
పౌర్ణమి రా.7.23
ఆశ్లేష రా.7.34
వర్జ్యం : ఉ.8.20-ఉ.10.02
దు.ఉ.12.07-12.53
శుభసమయం : ఉ.9.30-10.30,
సా.5.30-7.00
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం:** కుటుంబసభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. ఇంటా బయటా అనుకూలం.

**వృషభం :** కొత్త మిత్రుల పరిచయాలు పెరుగుతాయి. బంధువుల నుండి ఆహ్వానాలు.

**మిథునం:** సంఘంలో గౌరవం పొందుతారు. మానసిక ప్రశాంతత పొందుతారు.

**కర్కాటకం :** పాతమిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు. ప్రయాణాలు.

**సింహం:** ఆరోగ్యం పట్ల జాగ్రత్త చాలా అవసరం. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే.

**కన్య :** వృత్తి, వ్యాపారాలలో నిరాశ పరుస్తాయి. ప్రయాణాలలో తొందరపాటు వద్దు.

**తుల :** గృహనిర్మాణ ఆలోచనలు స్థిరంగా ఉండవు. వివాదాలకు దూరంగా వుండండి.

**వృశ్చికం:** కుటుంబ బాధ్యతలు పెరిగి సమర్థ వంతంగా నిర్వహిస్తారు. ధనలాభం.

**ధనుస్సు:** ఆర్థిక ఇబ్బందులు ఎదురైన అధిగమిస్తారు. ఆకస్మిక బదిలీలు.

**మకరం:** ముఖ్యమైన పనులలో ఇబ్బందులు ఎదురైన సన్నిహితుల సాయం అందిస్తారు.


**కుంభం:** బంధువర్గం నుండి కీలక సమాచారం అందుకొంటారు. వాహన సౌఖ్యం.

**మీనం:** సంఘంలో గౌరవం పొందు తారు. పనులు వేగంగా పూర్తి చేస్తారు. బాధ్యతలను సమర్థ వంతంగా నిర్వహిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# 45కోట్లకు చేరిన కుంభ్‌మేళా యాత్రికుల సంఖ్య

**మహాకుంభ్‌నగర్, ఫిబ్రవరి 11:** ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగరాజ్‌లోజరుగుతున్న మహా కుంభమేళాకు భక్తులు పోటెత్తుతున్నారు. గంగ యమున సరస్వతి నదులు కలిసే పవిత్ర త్రివేణి సంగమంలోపుణ్యస్నానాలు ఆచరించేందుకు కోట్లాదిగా తరలివస్తున్నారు. జనవరి 13న ప్రారంభం అయిన ఈకుంభమేళా ఫిబ్రవరి 26తో ముగియనున్నది. మహాకుంభమేళాలో మరో 16 రోజుల్లో ముగుస్తుందనగా భక్తులు పుణ్యస్నానాలు ఎక్కువ పెరుగుతున్నారు. ఉదయం పదిగంటలకే ఒక్కసారిగా 74.96 లక్షల మంది నదీస్నానాలుచేసారనియుపి సర్కారు వివరించింది. ఇక ప్రారంభం నుంచి ఇప్పటివరకూ 45కోట్లమంది యాత్రీకులు త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలుచేసినట్లు వెల్లడించింది. కాగా పౌష్ పూర్ణిమ సందర్భంగా జనవరి 13వ తేదీ ప్రారంభం అయిన మహాకుంభమేళా ఈనెల 26వ తేదీవరకూ జరుగుతుంది. సుమారు 45 రోజులపాటుజరిగే ఈ మహాకుంభమేళాకు ప్రపంచం నలుమూలలనుంచి సుమారు 55కోట్లమంది వస్తారని యుపి ప్రభుత్వం అంచనావేస్తోంది. కాగాప్రయాగరాజ్‌లో భక్తుల రద్దీపెరిగిపోతూన్నాయి. స్టేషన్లలో ప్రయాణీకులతోరద్దీ మరింతపెరిగింది. మధుబని రైల్వేస్టేషన్‌లో స్వతంత్ర సేనాని సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలుపై దాడిచేసారు. బీహార్‌లోని జైనగర్‌నుంచి ప్రయాగ రాజ్‌మీదుగా ఢిల్లీకి వెళుతున్న ఈరైలు మధుబని స్టేషన్‌లో కుంభమేళా భక్తులు ఎక్కేందుకు ప్లాట్‌ఫామ్‌పై భారీ సంఖ్యలోచేరారు. అప్పటికేరైలు పూర్తిగా నిండిపోయింది. దీనితో అధికారులు మధుబని స్టేషన్‌లో డోర్లు తీయలేదు. ఆగ్రహించిన యాత్రీకులు రైలుపై రాళ్లతో దాడిచేసారు. ఏసీకోచ్‌కిటికీ అద్దాలు పగలగొట్టి లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించారు. ప్రయాణీకుల చర్యలతోరైల్వేస్టేషన్‌లో భయాందోళనలు తలెత్తాయి. ప్రయాగరాజ్ మహాకుంభమేళాతోపాటు అయోధ్యలోకూడా భక్తులరద్దీపెరిగింది. నూతనంగా నిర్మించిన రామాలయాన్ని సందర్శించేందుకు మహాకుంభ్‌మేళాకు వచ్చిన భక్తులు అయోధ్యకు కూడా తరలివెళుతున్నారు. బాలరాముడి దర్శనానికి వచ్చే భక్తుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతున్నట్లు ఆయోధ్యమందిర నిర్వాహకులు చెపుతున్నారు. గడచిన 20 రోజుల్లోనే 50 లక్షలకుపైగా భక్తులు రామ్‌లల్లా ఆస్థానానికి వచ్చారని నిర్వాహకులు చెప్పారు.



హెచ్ఐవి పరీక్ష చేయించుకున్న

## బ్రిటన్ ప్రధాని

**లండన్, ఫిబ్రవరి 11:** బ్రిటన్ ప్రధాని కీర్‌స్టార్మర్ హెచ్ఐవి పరీక్ష చేయించుకున్నారు. ఆయన జి7 దేశాల నాయకుల్లో బహిరంగంగా హెచ్ఐవి పరీక్ష చేయించుకన్న తొలి ప్రధానిగా నిలిచారు. ఈ సమాచారం యుకె ప్రధాన మంత్రి కార్యాలయం అధికారి కంగా ప్రకటించింది. హెచ్ఐవి పరీక్ష వార్షికోత్సవం సందర్భంగా టెరెన్ హిగ్గిన్స్ ట్రస్ట్‌తో కలిసి ప్రధానమంత్రి స్టార్మర్ ర్యాపిడ్ హోమ్‌టెస్టు చేయించు కున్నారని తెలిపింది. కీర్‌స్టార్మర్ మాట్లా డుతూ హెచ్ఐవి పరీక్ష ఎంతో ముఖ్యమైదని అందులో పాల్గొనడం తనకు ఎంతో గౌరవంగా ఆనందంగా అనిపించిందని తెలిపారు. కొన్ని క్షణాల్లో పూర్తయ్యే ఈపరీక్షను ఒక వారం పాటు ఉచితంగా అందుబాటులో ఉంచుతున్నట్లు ఆయన వెల్లడించారు.

# నిస్పృహాలో ఉన్నాం.. అందుకే ఎమ్మెల్సీ ఎన్నికలకు దూరం

### మాజీ ఎంపి వినోద్‌కుమార్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 11:** అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఓటమితో బీఆర్ఎస్ నేతలం నిరాశ, నిస్పృహాలో ఉన్నామని మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ కీలక కామెంట్స్ చేశారు. ఉన్నమాటే చెబుతున్నానని.. దీనిలో దాపరికం ఏమీ లేదని చెప్పారు. తెలంగాణభవన్‌లో మంగళవారం వినోద్‌కుమార్ మీడియా సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ మధ్య లోపాయికారీ ఒప్పందం లేదని చెప్పారు. ఓటరు నమోదు కార్య క్రమం లో తాము పాల్గొనలేదన్నారు. అందుకే ఎమ్మెల్సీ ఎన్నికలకు దూరంగా ఉన్నామని చెప్పారు. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణలో తప్పిదాలు న్నాయన్నారు. గతంలో కూడా బీఆర్ఎస్ పోటీ చేయని సందర్భాలు ఉన్నాయని అన్నారు. మోదీ సర్కార్ వెంటనే దేశంలో జనాభా లెక్కింపు జరపాలని డిమాండ్ చేశారు. కులగణన నుంచి తప్పించుకోవటానికే మోదీ.. జనగణన చేయటంలేదని విమర్శించారు. డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్లు నుంచి తప్పించుకోవాలని కేంద్ర ప్రభుత్వం చూస్తోందని విమర్శించారు. డిలిమిటేషన్ జరిగితే తెలంగాణలో అసెంబ్లీ సీట్లు పెరుగుతాయని చెప్పారు. 2026లో అసెంబ్లీ సీట్లు పెరుగుతాయని విభజన చట్టంలో ఉందని చెప్పుకొచ్చారు. 2021లో జరగాల్సి న జనాభా లెక్కలు కోవిడ్ ప్రభావం వల్ల వాయిదా పడ్డాయన్నారు. గుడ్డి ఎద్దు చేనులో పడినట్లు.. మోదీ పాలన చేస్తున్నారని ఆక్షేపించారు. 2011లో నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ యాక్ట్ యూపీఏ ప్రభుత్వం తీసుకొచ్చిందని గుర్తుచేశారు. పేదలకు రేషన్ ఇవ్వటం ఇష్టం లేకనే జనాభా లెక్కలకు వెనకడుగు వేస్తున్నారని తెలిపారు. జనాభా లెక్కింపు జరిపితే కొత్తగా 10కోట్ల మందికి కొత్త రేషన్ కార్డులు వస్తాయని వినోద్ కుమార్ పేర్కొన్నారు. జనగణన జరిగితే కులగణన జరగాలనే డిమాండ్ ఉంది, ఈ డిమాండ్ నుంచి తప్పించుకునేందుకే మోడీ జనగణన చేయడం లేదనే అనుమానం కలుగుతోందన్నారు. జనాభా లెక్కలు తీయాలంటే రూ.8వేల కోట్లు అవసరం. 2019లో బడ్జెట్‌లో నిధులు కేటాయించి ఇప్పుడు రూ.574 కోట్లు కేటాయించడం ఏంటీ? అని ప్రశ్నించారు. కొత్త జనాభా లెక్కల ప్రకారమే మహిళా రిజర్వేషన్ల చట్టం అమలు కావాలని, మహిళా రిజర్వేషన్లను మరో 20 యేళ్లు వాయిదా వేసే కుట్ర జరుతోందన్నారు.

# చిలుకూరు ఆలయ ప్రధాన అర్చకుడిపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ద్వారా

మూడు నెలల్లో నిందితులను కఠినంగా శిక్షించాలి

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ

**హైదరాబాద్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** చిలుకూరు ఆలయ ప్రధాన అర్చకుడిపై దాడిని సిపిఎం రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండించింది. ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటుచేసి మూడు నెలల్లో నిందితులను కఠినంగా శిక్షించాలని రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ డిమాండ్ చేశారు. మొయినాబాద్ మండల పరిధిలోని చిలుకూరు బాలాజీ టెంపుల్‌లో ప్రధానఅర్చకుడు రంగ రాజన్‌పై జరిగిన దాడిని ఖండిస్తున్నట్టు తెలిపారు. వారికి తమ పార్టీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని వెస్లీ స్పష్టం చేశారు. తెలంగాణ తిరుపతిగా పేరుగాంచిన చిలుకూరు బాలాజీ టెంపుల్ .. అతి ప్రసిద్ధమైనదని ఆలయ అభివృద్ధి కోసం రంగరాజన్ ఎంతో కృషి చేశారని అన్నారు. లౌకికవాది, ప్రజాస్వామ్యవాది పరమత సహనం కలిగిన వ్యక్తి అయిన రంగరాజన్‌పై మతోన్మాదులు దాడి చేయడం సభ్య సమాజం తలదించుకునేలా ఉందన్నారు. రంగ రాజన్‌పై దాడికి పాల్పడిన వారిని .. ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటుచేసి మూడు నెలలలోనే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పూజారులపై ఇలాంటి దాడులు పునరా వృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభు త్వాన్ని జాన్‌వెస్లీ డిమాండ్ చేశారు. సోమవారం రంగ రాజన్‌ని పరామర్శించి ఆయనకు తెలియజేశారు. జాన్ వెస్లీతోపాటు సీపీఎం రాష్ట్ర నాయకులు డిజి నరసింహారావు, హిమబిందు, శ్రీరామ్ నాయక్, ఆశయ్య, కోట రమేష్, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాడిగళ్ల భాస్కర్, సామెల్, జగదీష్ ఉన్నారు.



# రామరాజ్యం పేరుతో అరాచకాలు సృష్టిస్తే సహించేది లేదు

చిలుకూరు బాలాజీ ప్రధానఅర్చకుడిని పరామర్శించిన మంత్రి శ్రీధర్‌బాబు

**హైదరాబాద్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** రామరాజ్యం పేరుతో అరాచకాలు సృష్టిస్తే సహించేది లేదని, ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు హెచ్చరించారు. మంగళవారం ఆయన చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకుడు రంగారాజన్‌ను ప్రభుత్వ చీఫ్‌విప్ డాక్టర్ పట్నం మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే కాలే యాదయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు వి.హనుమంతరావుతో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్యపరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అంనతరం ఆయన మాట్లాడుతూ చిలుకూరు బాలాజీ ప్రధానఅర్చకుడు రంగరాజన్‌పై జరిగిన దాడి అమానీయచర్య అని, దాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. అనంతరం చిలుకూరు బాలాజీ దేవాలయం వద్ద భద్రత పెంచాలని పోలీసు అధికారులను ఆదేశించారు. రాముని పేరుతో దాడులు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. రంగరాజన్‌పై దాడి చేసిన నిందితుల్లో ఇప్పటికే కొందరని పోలీసులు అరెస్టు చేశారని మంత్రి గుర్తుచేశారు.

# బిజెపిలో ఇద్దరు కాంగ్రెస్ నేతల చేరిక

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 11:** తెలంగాణలో స్థానిక ఎన్నికల వేళ ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. మాజీ ఎంపీ సీతారాం నాయక్, బీజేపీ ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు డా. కల్యాణ్‌నాయక్ నేతృత్వంలో తాజాగా ఇద్దరు కాంగ్రెస్ నాయకులు బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు, ఎంపీ డీకే అరుణ ఢిల్లీలోని తన నివాసంలో పార్టీ కండువా కప్పి బీజేపీలోకి ఆహ్వానించారు. బీజేపీలో చేరిన వారిలో సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షుడు సభావత్ శ్రీనివాస్ నాయక్, మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థి సభావత్ విజయ ఉన్నారు. కష్టపడి పనిచేస్తే తప్పక గుర్తింపు ఉంటుందని ఈ సందర్భంగా ఎంపీ డీకే అరుణ అన్నారు. కేంద్రంలో నరేంద్రమోడీ సర్కార్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాలకు ఆకర్షితులై కమలం పార్టీలో చేరడం ఆనందంగా ఉందన్నారు. ఇక రాష్ట్రంలో అధికార కాంగ్రెస్.. ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందని అరుణ మండిపడ్డారు. మహిళలకు ఉచిత బస్సు పథకం తప్పితే, కాంగ్రెస్ ఇచ్చిన ఏ హామీ కూడా సరిగా అమలుకావడం లేదని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ఇటీవల చేపట్టిన కులగణన తప్పులతడకగా ఉందని ఎద్దేవా చేశారు.



కేంద్రమంత్రికి వినతిపత్రం అందచేస్తున్న రాజ్యసభ సభ్యుడు ఎం.అనిల్‌కుమార్‌యాదవ్

# హైదరాబాద్‌లో ఐఐఎం ఏర్పాటు చేయండి

కేంద్రమంత్రి ధర్మేంద్రప్రధాన్‌కు ఎంపి అనిల్‌కుమార్‌యాదవ్ వినతి

**హైదరాబాద్ (ముషీరాబాద్), ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** స్టార్టప్ హాబ్‌గా అత్యం త వేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్‌లో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం) ఏర్పాటుచేయాలని రాజ్యసభ సభ్యుడు ఎం. అనిల్‌కుమార్‌యాదవ్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంగళవారం ఢిల్లీలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్రప్రధాన్‌ను కలిసి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా కొత్తగా ఏర్పడిన తెలంగాణ రా ష్ట్రంలో ఐఐఎం ఆవశ్యకత గురించి కేంద్రమంత్రికి వివరించారు. తెలంగాణలో పరిశ్రమల ప్రగతి, పెరుగుతున్న ఆర్థిక వ్యవస్థ డిమాండ్‌కు అను గుణంగా మానవ వనరుల అందు బాటు ఎంతో అవసరమని తెలిపారు. పారిశ్రామిక ఉత్పత్తులు, స్టార్టప్ మౌలిక వసతుల కోసం తెలంగాణకు తప్ప నిసరిగా ఐఐఎం ఆవశ్యకత ఉందని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని షెడ్యూల్ 13లో కూడా కీలకమైన కేంద్రసంస్థల ఏర్పాటు అంశాన్ని ప్రస్తావించారని గుర్తు చేశారు. అన్ని అంశాలను, అవసరాలను గుర్తించి హైదరాబాద్‌లో ఐఐఎం ఏర్పాటు చేసేందుకు తగినచర్యలు తీసుకోవాలని కోరారు.

# హైవేల వెంట జీడి తోటలను పెంచాలి

నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా చైర్మన్‌కు బిజెపి ఎంపిల విజ్ఞప్తి

**హైదనాబాద్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** జాతీయ రహదారుల వెంట జీడితోటల పెంపకం చేపట్టాలని బిజేపీ ఎంపి రఘునందన్‌రావు నేషనల్ హైవే ఆథార్టీ ఆఫ్ ఇండియా చైర్మన్ సంతోష్ యాదవ్‌కు విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఢిల్లీలో ఆదిలాబాద్ ఎంపి గోడం నగేష్‌తో కలిసి ఆయన ఎన్‌హెచ్‌ఏఐ చైర్మన్‌ను కలిశారు. ఈ సందర్భంగా జాతీయ రహదారులు వెంట జీడి పండ్ల తోటల పెంపకం చేపట్టాలని వినతి పత్రం సమర్పించారు. వీటి ద్వారా స్థానిక ఆర్థిక వ్యవస్థ బలోపేతం కావడంతో పాటు ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. అదే విధంగా టోల్ ప్లాజాల యాజమాన్యాలు మారినా వాటిలో పనిచేస్తున్న సిబ్బందినికొనసాగించేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కొత్త సిబ్బంది రాకతో పాత సిబ్బంది ఉపాధి కోల్పోతున్నారన్నారు. తమ విజ్ఞప్తికి సానుకూల స్పందన వస్తుందని ట్విట్టర్‌లో ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఉపాధ్యాయుల సమస్యలపై శాసనమండలిలో పోరాడుతా

కరీంనగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమరయ్య

**హైదరాబాద్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలపై శాసన మండలిలో పోరాటం చేస్తానని కరీంనగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమరయ్య తెలిపారు. తనకు మద్ధతు తెలపడానికి వచ్చిన సంఘాల నేతలో ఆయన మాట్లాడారు. తనకు మద్ధతు తెలిపినందుకు సంఘాలకు ధన్యవాదాలు తెలిపిన కొమరయ్య.. ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న ప్రతి సమస్య పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్టు ఉపాధ్యాయ సంఘాల నేతలు తెలిపారు.

కరీంనగర్ - మెదక్ - నిజామాబాద్- ఆదిలాబాద్ ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థికి ఉపాధ్యాయ, అధ్యాపక సంఘాలు పెద్ద ఎత్తున మద్దతు ప్రకటిస్తున్నాయి. గతంలో పలు ఉపాధ్యాయ, అధ్యాపక సంఘాలు మద్దతు ప్రకటించగా.. తాజాగా తెలంగాణ ఆదివాసీ టీచర్స్ అసోయేషన్(ఏటీఏ టీజీ) మద్దతు ప్రకటించింది. సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేస్రం గంగారం, రాష్ట్ర కార్యదర్శి కల్లూరి జయబాబాబు తమ మద్ధతు తెలుపుతున్నట్టు మల్క కొమరయ్యకు మద్ధతు కాపీని మంగళవారం హైదరాబాద్‌లో అందజేశారు. వారితోపాటు తెలంగాణ రీజినల్ టీచర్స్ యూనియన్(టీఆర్‌టీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నగేశ్ యాదవ్ మల్క కొమరయ్యకు సంఘం తరఫున మద్దతు ప్రతిని అందజేసి .. సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమరయ్య మాట్లాడుతూ.. టీచర్ల సమస్యలపై మండలిలో పోరాడుతారనే విశ్వాసంతో ఉపాధ్యాయ సంఘాలు తనకు స్వచ్ఛంద మద్దతు ప్రకటించడం ఆనందంగా ఉందని, తన బాధ్యత మరింత పెరుగుతోందన్నారు.

ఉపాధ్యాయ, అధ్యాపక లోకం తనకు ఓటు వేసి మండలిలో టీచర్ల సమస్యలపై పోరాడే అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో కరీంనగర్-నిజామాబాద్- ఆదిలాబాద్-మెదక్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న మల్కా కొమరయకి తమ మద్దతు తెలియజేస్తున్నామని టీఎస్‌టీసీఈఏ అధ్యక్షులు అయినేని సంతోష్ కుమార్ తెలిపారు. కరీంనగర్, నిజామాబాద్, అదిలాబాద్, మెదక్ జిల్లాల్లోని వివిధ కళాశాలల్లో పనిచేస్తూ.. ఓటు హక్కుఉన్న ప్రతి ఒక్క అధ్యాపకుడు మల్కా కొమరయ్య ఓటు వేసి గెలిపించాలని కోరుతున్నామని తెలిపారు. తమ సంఘం నుంచి సంపూర్ణ మద్దతను తెలుపుతున్నట్టు ప్రకటించారు.

# జిన్‌పింగ్‌తో మాట్లాడా.. మా మధ్య మంచి సంబంధాలున్నాయ్!

### అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్



**వాషింగ్టన్, ఫిబ్రవరి 11:** చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో తాను మాట్లాడానని ఆ దేశ అధ్యక్షుడితో తనకు మంచి సంబందాలున్నాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ తెలిపారు. అయితే ఏయే అంశాలపై ఆయనతో మాట్లాడారో ట్రంప్ వివరణ మాత్రం ఇవ్వలేదు. ఆయనతోపాటు ఆయన మంత్రివర్గసభ్యులతోనూ మాట్లాడానని ఒక టెలివిజన్ ఇంటర్వ్యూలో ఆయన చెప్పారు. మా ఇద్దరి మధ్య మంచి వ్యక్తిగత సంబంధం ఉందన్నారు. అయితే ఎప్పుడు మాట్లాడింది, ఏం మాట్లాడారన్నది మాత్రం ట్రంప్ వెల్లడించలేదు. గత వారంలోనే ట్రంప్ తాను జిన్‌పింగ్‌తో హడావిడిగా మాట్లాడాలన్న ఆతృత ఏమీలేదని అన్నారు. రెండుదేశాల మధ్య కొనసాగుతున్న ట్రేడ్‌వార్‌ను తగ్గించేందుకు జిన్‌పింగ్, ట్రంప్ మధ్య చర్చలుండవచ్చని అందరూ భావించారు. ఇపుడు తాజాగా ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై అటు వైట్‌హౌస్‌కానీ, ఇటు చైనా విదేశాంగశాఖ కాని స్పం దించలేదు. ట్రంప్ బాధ్యతలు స్వీకరించేందుకు ముందు మాత్రమే జిన్‌పింగ్ ఫోన్‌చేసి మాట్లాడారని, అప్పుడు టిక్‌టాక్ వాణిజ్యం, తైవాన్ అంశాలు మాత్రమే చర్చకు వచ్చాయని చైనా విదేశాంగ శాఖ చెపుతోంది. అమెరికా చేసుకునే చైనా దిగుమతులపై ట్రంప్ 10 శాతం సుంకాలు విధించారు. ఇటు వాణిజ్య సుంకాలతోపాటు సైబర్‌సెక్యూరిటీ, తైవాన్; హాంకాంగ్ మానవ హక్కులు, కొవిడ్ 19 పరంగా రెండుదేశాల మధ్య వివాదాలు ఇప్పటికీ కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో తాను జిన్‌పింగ్‌తో మాట్లాడానని ట్రంప్ చేసిన వ్యాఖ్యలు ఇపుడు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి.

# 10వ తరగతి విద్యార్థి జీవితంలో ముఖ్యమైన భాగం

కష్టమైన సబ్జెక్టును ప్రణాళికబద్ధంగా చదవాలి

విద్యార్థులతో టి-శాట్ ద్వారా మాట్లాడిన విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణా

**హైదరాబాద్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల్లో ఉత్తీర్ణతా శాతం పెంచడానికి ప్రభుత్వం స్పెషల్ క్లాసులను నిర్వహిస్తోంది. మార్చి 21 నుంచి వార్షిక పరీక్షలు ఉన్న నేపథ్యంలో విద్యార్థులకి మానసిక స్థైర్యం ఇవ్వడం కోసం విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా మంగళవారం టీ-సాట్ ద్వారా 10వ తరగతి విద్యార్థులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్య డైరెక్టర్ ఈవీ నరసింహారెడ్డి, ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్ ఏ కృష్ణారావు, ఎస్‌సీఈఆర్‌టీ డైరెక్టర్ రమేష్ పాల్గొన్నారు. 10వ తరగతి అనేది విద్యార్థి జీవితంలో ఒక ముఖ్యమైన భాగమని.. దానిలో ఉత్తీర్ణులు అయితే ఆత్మవిశ్వాసం పెంపొందుతుందని, ఒత్తిడి లేకుండా ప్రత్యేక దృష్టి పెట్టి పరీక్షలకు సన్నద్ధం కావాలని యోగితా రాణా విద్యార్థులకు సూచించారు. ప్రతి ఒక్క విద్యార్థి తప్పనిసరిగా ఉత్తీర్ణుల య్యేలా ఉపాధ్యా యులందరూ కార్యాచరణ ప్రణాళికా రూపొందించుకొని అమలు చేయాలన్నారు. ప్రత్యేక తరగతుల సమయంలో ఐఎఫ్‌పీలను పూర్తి స్థాయిలో వాడుకొని వాటి ఆధారంగా స్లో లెర్నర్స్ ప్రగతి సాధించేలా ప్రయత్నించాలని ఉపాధ్యాయులకి సూచించారు. స్లో లెర్నర్స్‌కు ప్రతి ఒక్కరి సహకారం అవసరమన్నారు. విద్యార్థులు తమని తాము నమ్మాలని, వాయిదా మనస్థత్వం వదిలిపెట్టాలని యోగితా రాణా సూచిం చారు. పరీక్షల సమయంలో ఆరోగ్యం కూడా ముఖ్యమ న్నారు. కష్టమైన సబ్జెక్టును ప్రణాళికబద్ధంగా చదవాలన్నారు. విద్యార్థుల బలాలు బలహీనతలు ఉపాధ్యాయులకి తెలుసు కాబట్టి వాటికి అనుగుణంగా విద్యార్థులను ప్రోత్సహించాలన్నారు. పాఠశాల విద్య డైరెక్టర్ ఈవీ నరసింహారెడ్డి మాట్లాడుతూ.. చదివిన అన్ని అంశాలను మళ్లీ ఒకసారి ప్రణాళిక ప్రకారం రివిజన్ చేసుకోవాలన్నారు.

# అమలులోకి వచ్చేసిన పెరిగిన బీర్ల ధరలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 11:** రాష్ట్రంలో సోమవారం నుంచి బీర్ల ధరలు పెరిగాయి. ప్రాథమిక ధర (బేసిక్ ప్రైస్)ను పెంచు తూ ఎక్సైజ్ శాఖ కొత్త ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో అన్ని బ్రాండ్ల బీర్ల గరిష్ట చిల్లర ధర (ఎమ్మార్పీ)లో సుమారు 15 శాతం పెరుగుదల సోమవారం నుంచి అమలులోకి వచ్చింది. ఎమ్మార్పీ పెంపు జరగడంతో లైట్, స్ట్రాంగ్ బీర్ల కొత్త ధరలు వచ్చాయి. లైట్ బీరు ధర రూ.150 నుంచి రూ.180కి, స్ట్రాంగ్ బీరు ధర రూ.160 నుంచి రూ.190కి పెరిగింది. రౌండింగ్ ఆఫ్ విధానాన్ని అనుసరించే ప్రభుత్వ ధోరణి కారణంగా కచ్చితమైన పెంపు వివరాలు వచ్చేశాయి. కొత్త స్టాక్‌కు కొత్త ధరలు అమలులోకి వచ్చాయి. అయితే పాత స్టాక్‌కు మార్పుల్లేవు. సోమవారం నుంచి వైన్ షాపులు, బార్ రెస్టారెంట్లకు డిపోల్లో చేరే కొత్త స్టాక్ కొత్తధరలకు విక్రయిస్తున్నారు. సోమవారం నాటికి డిపోల నుంచి పంపిణీ చేసిన బీర్లను పాత రేటుకే అమ్మాల్సి ఉంటుంది.

బీర్ల కంపెనీల డిమాండ్‌కు ప్రభుత్వం స్పందిస్తూ బేసిక్ ధర పెంపును అంగీకరించింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. బకాయిల చెల్లింపుల విషయంలో గతంలో బీర్ల తయారీ కంపెనీలు ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చాయి. ముఖ్యంగా కింగ్‌ఫిషర్ బ్రాండ్ కొంతకాలం సరఫరా నిలిపివేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ప్రభుత్వం ధరల నిర్ణాయక కమిటీ సిఫారసుల మేరకు ఎట్టకేలకు ప్రాథమిక ధర పెంచుతూ నిర్ణయం తీసుకుంది. పెంపుతో మద్యం వినియోగదారులపై అదనపు భారం పడనుంది. కొత్త ధరలు సోమవారం నుంచి కొత్త స్టాక్‌కు మాత్రమే అమలులోకి వచ్చాయి. వేసవి కాలం సమీపిస్తుండటంతో ధరలు పెరిగినా సరే బీర్ల ప్రియులు బీర్ల స్టాక్ మరింతగా అందుబాటులో ఉండాలని కోరుకుంటున్నారు. పెరిగిన ధరలను సైతం భరించేలా ఉన్నారు.

పురుగుమందు తాగి

# ప్రేమజంట ఆత్మహత్య

**ములుగు జిల్లా క్రైమ్, ప్రభాతవార్త:** పురుగుల మందు తాగి ఇద్దరు ఆత్మహత్య చేసుకున్న ఘటన ములుగు జిల్లాలో చోటు చేసుకుంది. ఈ విషాదకర సంఘటన ములుగు జిల్లా కన్నాయిగూడెం, మండలంలోని తుపాకులగూడెం గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.... కుటుంబ కలహాలతో ఓ జంట మంగళవారం పురుగుల మందు తాగి మృతి చెందారు. మృతులు ఆలం స్వామి, ఆలం అశ్విని 15 రోజులుగా కలిసి సహజీవనం సాగిస్తున్నారు. అశ్వినికి ఇదివరకు వేరొకరితో పెళ్లి కాగా భర్త ఉండగానే ప్రియుడితో 20 రోజుల క్రితం వెళ్ళిపోయింది. దీంతో మొదటి భర్త కుల పెద్దల సమక్షంలో పంచాయతీ పెట్టించి రూ.5 లక్షలు డిమాండ్ చేసినట్టు సమాచారం. కుల పెద్దలు అంతా కలిసి తప్పు జరిగింది కాబట్టే స్వామిని రెండు లక్షలు కట్టాలని ఒప్పించినట్టు తెలిసింది.

దీనిని మొదటి భర్త ఒప్పుకోకుండా పోలీస్ స్టేషన్‌లో కేసు పెట్టినట్లు సమాచారం. దీంతోనే భయపడి పోయిన ఆలం స్వామి తీసుకెళ్లిన అమ్మాయిని ఇక నువ్వు మీ ఇంటికి వెళ్ళిపో నాకు వద్దు అని పలుమార్లు గొడవలు చేసి వేధించడం వలన ఈరోజు ఉదయం కూడా నువ్వు నాకు వద్దు మీ ఇంటికి వెళ్ళు అని అబ్బాయి వాళ్ళ ఇంట్లోనే గొడవ పడగా అమ్మాయి మనస్థాపానికి గురై ఇంట్లో ఉన్న పురుగుల మందు సేవించింది. దీంతో ఆందోళన చెందిన అబ్బాయి కూడా అదే పురుగుల మందు సేవించి స్పృహ కోల్పోయారు. ఇది గమనించిన ఇంట్లో వాళ్లు హుటా హుటిన 108 కి కాల్ చేసి ఏటూరునాగారం హాస్పిటల్ కి తరలించే మార్గమధ్యంలోనే ప్రాణాలు కోల్పోయారని సంచారం.


BEFORE THE HONE'BLE DEBTS RECOVERY TRIBUNAL-II
1st Floor, Triveni Complex, Abids, At: Hyderabad
O. A. No. 445 of 2024
BETWEEN
HDFC Bank Limited ...Applicant
And
M/s. Legend Power Solutions And Others ...Defendant(s)
SUMMONS BY WAY OF PAPER PUBLICATION
To,
1. M/s. Legend Power Solutions, Rep. by its Proprietor, Mr. Nakka Chandraih, Plot No. 4, Beside Inner Circle Hotel, Somajiguda, Hyderabad - 500082, Telangana State. Mail ID: legenddgsets @gmail.com Also at: M/s. Legend Power Solutions, Rep. by its Proprietor, Mr. Nakka Chandraih, Shop/Factory: 1st Floor, H. No. 6-3-456/13, Near Yashoda Hospital, Dwarakapuri Colony, Panjagutta, Hyderabad -500082, Telangana State. ..Borrower
2. Mr. Nakka Chandraih, S/o. Muthaiah Nakka, Age: Major, Occ: Business, R/o. H. NO. 3-108, Duppelli, Atmakur, Nalgonda - 508111, Telangana State. ...Proprietor ...Defendants
Please take the summons in the above O.A. No. 445 of 2024 filed by the Applicant for recovery of money of Rs. 24,28,810.87 PS against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in "Vaartha Telugu Daily", Hyderabad and Edition Newspaper and posted the matter to 21-03-2025.
In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under;
i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the Original application;
iii) You are restrained from dealing with or disposing of secured assets or such other pending hearing and disposal of the application for attachment of properties;
iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of assets over which security interest in created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets of other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are hereby required to show cause on 21.03.2025 at 10.30 a.m. at Debts Recovery Tribunal–II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad-500001 in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.
Take notice that in case of default the Application will be heard and determined in your absence.
Given under my hand and seal of this Tribunal on this the 5th day of February 2025.
(By order of the Court)
Asst Registrar
Debts Recovery Tribunal - II
Hyderabad.



BEFORE THE HONE'BLE DEBTS RECOVERY TRIBUNAL-II
1st Floor, Triveni Complex, Abids, At: Hyderabad
O. A. No. 442 of 2024
BETWEEN
HDFC Bank Limited ...Applicant
And
M/s. Sri Aditya International And Others ...Defendant(s)
SUMMONS BY WAY OF PAPER PUBLICATION
To,
1. Sri Aditya International, Rep. by its Partners Aman Sethi and Mr. Chandan Mohan Sethi, Ganesh Chamber, Ground Floor, 2-2-105 to 108/1, Ranigunj, Hyderabad - 500003, Telangana State.
2. Mr. Aman Sethi, S/o. Ashok Kumar Sethi, Age: 59 Years, Occ: Business, R/o. Flat No.7, Threemurthy, Road No.6, Mahindra Hills, West Marredpally, Nehrunagar, Hyderabad - 500026, Telangana State. ...Partner
3. Chandan Mohan Sethi, S/o. Ashok Kumar Sethi, Age 49 Years, Occ: Business, R/o. Flat No.7, Threemurthy, Road No. 6, Mahindra Hills, West Marredpally, Nehrunagar, Hyderabad - 5000026, Telangana State. ...Partner, ...Defendants
Please take the summons in the above O.A. No. 442 of 2024 filed by the Applicant for recovery of money of Rs. 35,13,110/- against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in "Vaartha Telugu Daily", Hyderabad and Edition Newspaper and posted the matter to 21-03-2025.
In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under;
i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the Original application;
iii) You are restrained from dealing with or disposing of secured assets or such other pending hearing and disposal of the application for attachment of properties;
iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of assets over which security interest in created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets of other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are hereby required to show cause on 21.03.2025 at 10.30 a.m. at Debts Recovery Tribunal–II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad-500001 in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.
Take notice that in case of default the Application will be heard and determined in your absence.
Given under my hand and seal of this Tribunal on this the 5th day of February 2025.
(By order of the Court)
Asst Registrar
Debts Recovery Tribunal - II
Hyderabad.



BEFORE THE HONE'BLE DEBTS RECOVERY TRIBUNAL-II
1st Floor, Triveni Complex, Abids, At: Hyderabad
O. A. No. 503 of 2024
BETWEEN
HDFC Bank Limited ...Applicant
And
M/s. Hotcrete Infrastructure Pvt. Ltd. Represented by its Directors and Others ...Defendant(s)
SUMMONS BY WAY OF PAPER PUBLICATION
To,
1. M/s Hotcrete Infrastructure Pvt. Ltd., Represented by its Directors Sy. No. 148, Ramalingampally Village, Bommalaramaram Mandal, Nalgonda District, Telangana. Also at: 1. M/s Hotcrete Infrastructure Pvt. Ltd., Represented by its Directors Plot No. 12, Sy. No. 152/7, Flat No. 101, Deccan Towers, Raghava Colony, Trasport Karkhana, Secunderabad, Hyderabad, Telangana - 500009. Also at: 1. M/s Hotcrete Infrastructure Pvt. Ltd., Represented by its Directors D. No. 6-3-879/B, 2nd Floor, G Pulla Reddy Building, Greenlands Road, Somajiguda, Hyderabad - 500016, Telangana. Also at: 1. M/s Hotcrete Infrastructure Pvt. Ltd., Represented by its Directors, H. No. 310/A/A, MLA's Colony, Road No. 12, Banjara Hills, Hyderabad - 500034, Telangana. ...Borrower
2. Mr. Paduri Ravikanth Reddy, S/o. Paduri Ramsunder Reddy, Age: 46 Years, Occ: Business, Plot No. 9, Sitharam Nagar, Near Diamond Point, Sikh Village, Hyderabad, Telangana - 500029. ...Director/Guarantor
3. Mr. Paduru Karuna, D/o. Venkata Narsimha Reddy, Age: 68 Years, Occ: Business, Plot No. 9, Sitharam Nagar, Near Diamond Point, Sikh Village, Hyderabad, Telangana - 500029. ...Director/Guarantor
4. Mr. Sashikanth Paduri, S/o. Mr. Paduri, Age: Major, Occ: Business, H. No. 8-2-293/82/L/310/A/A, MLA Colony, Raod No. 12, Banjarahills, Telangana - 500034. ...Director
5. Mr. Ram Sunder Reddy Paduru, S/o. Mr. Paduru, Age: Major, Occ: Business, H. No. 8-2-293/82/L/310/A/A, MLA Colony, Raod No. 12, Banjarahills, Telangana - 500034. ...Guarantor
6. Mrs. Shwetha Reddy Perati, W/o. Mr. Sashikanth Paduri, Age: Major, Occ: Business, H. No 8-2-293/82/L/310/A/A, MLA Colony, Raod No. 12, Banjarahills, Telangana - 500034. Also at: Mrs. Shwetha Reddy Perati, W/o. Mr. Sashikanth Paduri, Age: Major, Occ. Business, 5-8-32 to 5-8-35, Flat 204, Sharada Fountain, Nampally, Hyderabad. Guarantor, ....Defendants
Please take the summons in the above O.A. No. 503 of 2024 filed by the Applicant for recovery of money of Rs. 7,62,10,543.09 Ps against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in "Vaartha Telugu Daily", Hyderabad and Nalgonda Editions Newspaper and posted the matter to 21-03-2025.
In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under;
i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the Original application;
iii) You are restrained from dealing with or disposing of secured assets or such other pending hearing and disposal of the application for attachment of properties;
iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of assets over which security interest in created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets of other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are hereby required to show cause on 21.03.2025 at 10.30 a.m. at Debts Recovery Tribunal–II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad-500001 in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.
Take notice that in case of default the Application will be heard and determined in your absence.
Given under my hand and seal of this Tribunal on this the 5th day of February 2025.
(By order of the Court)
Asst Registrar
Debts Recovery Tribunal - II
Hyderabad.



సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్
ఆపరేషన్ / మేడ్చల్ జోన్
సంక్షిప్త టెండర్ పత్రికా ప్రకటన నెం: 18/24-25
"హఫీజ్‌గూడ సర్కిల్‌లో వే వసుల నిర్వాణానికి TSP, నంబరు: 47 మరియు 48" కొరకు ఆమోదిత మరియు GST నమోదిత వికేతల నుండి ఇ-ప్రొక్యూర్‌మెంట్ సంక్షిప్త టెండర్ కోరబడుతోంది. సైజ్: 8x3 చ.సెం.మీ. 24చ.సెం.మీ. బిడ్ డౌన్‌లోడ్ ప్రారంభ తేదీ, సమయం : 12.02.2025 మ.14.00గం. నుండి. బిడ్ దాఖలు ముగింపు తేదీ, సమయం : 20.02.2025 మ.14.00గం. వరకు. టెక్నికల్ బిడ్ తెరచు తేదీ, సమయం: 21.02.2025 మ.14.30గం. వద్ద మరియు ప్రైస్ బిడ్ తెరచు తేదీ, సమయం: 24.02.2025 మ.15.00గం. వద్ద. తదుపరి వివరాలకు www.tender.telangana.gov.in/www.tgsouthernpower.org దయచేసి వీక్షించండి.
సం/-. చీఫ్ ఇంజనీర్, ఆపరేషన్స్/మేడ్చల్ జోన్, TGSPDCL, మింట్ కాంపౌండ్.
DIPR.NO. 10157-PP/CL/ADVT/1/2024-25 తేదీ: 11.02.2025

వార్త


పరాజయం నుంచి గుణపాఠం నేర్చుకోవాలి,
విజయాల నుంచి వినయం అలవర్చుకోవాలి.

-దిజ్రేలి

# సంక్షోభంలో యువజనం!

మేధస్సును పంచేవాడు మనిషి, మనస్సును పంచేవారు మహర్షి అన్నారు పెద్దలు. మన విద్యాలయాల్లో అంతోఇంతో మేధస్సును అందిస్తున్నారు. కానీ మనస్సును పంచేవారు కరవైపోతున్నారేమోననిపిస్తున్నది. అన్నింటికంటే ముఖ్యంగాఎంతో కష్టపడి చదువుకున్న చదువులు జీవనోపాధికి ఉపయోగపడేలా తీర్చిదిద్దడంలో పాలకపెద్దలు విఫలమవుతున్నారనే చెప్పొచ్చు. దేశంలో కోట్లాదిమంది యువతీయువకులు నిరాశానిస్పృహలకు లోనవుతున్నారు. వారిలోఉత్సాహాన్ని నింపి జీవితం మీద ఆసక్తిని రేకెత్తించింది. కార్యోన్ముఖులను చేసేందుకు చర్యలు తీసుకోవాలనే విషయం పెద్దలకు తెలియంది కాదు. కానీ ఆవైపు అడుగులు పడడంలేదు. రాజకీయ నాయకులు ఎప్పుడూ రాబోయేఎన్నికల గూర్చి ఆలోచిస్తే రాజనీతిజ్ఞులు భావితరాల భవిష్యత్తు గురించి మదనపడుతుంటారు. అధునాతన ప్రపంచంలో కాలాన్ని మించిన వేగంతోశాస్త్ర, సాంకేతిక రంగాలు పురోగమిస్తున్నాయి. ఆధునిక మానవుడు అపూర్వమైన మేధాసంపత్తిని సంతరించుకొని శక్తియుక్తులు ప్రతిభా సామర్థ్యాలతో విశ్వాంతరాళంపై సాధిస్తున్న విజయాల వెనుక యువశక్తిపాత్ర అత్యంత కీలకమైందని మననేతలు ఎప్పుడూ వక్కాణిస్తూనే ఉంటారు. నవభారత నిర్మాణానికి ఉద్యమించి దేశకీర్తిప్రతిష్టలను ఇనుమడింప చేయాల్సిన పవిత్రబాధ్యత యువజన భుజస్కంధాలపైఉందని, సమాజాన్ని ముందుకునడిపేది, కొత్త మార్పులకు, జాతి వికాసానికి చేతులు కలిపి దోహదంచేసేది యువజనులేనన్న విషయాన్ని పదేపదే పెద్దలు సెలవిస్తుంటారు. కాగితాలపై కలాల విన్యాసంతో అవి సిద్ధించేవికావని, పల్లెపల్లెల్లో ప్రతి బస్తీలోనూ స్థితిగతులను చక్కదిద్దిఆర్థికంగా, సామాజికంగా సాంస్కృతికంగా యువజనులందరూ కలిసికట్టుగా కృషి చేస్తే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమవుతుందని పదేపదే చెబుతుంటారు. అందుకోసం ప్రధానంగా యువజనుల సంక్షేమమే ధ్యేయంగా అనేక పథకాలు ప్రవేశపెట్టారు. దేశవ్యాప్తంగా కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నారు. కానీ మారిన కాలానుగుణ పరిస్థితుల దృష్ట్యా ముఖ్యంగా విద్యావిధానంలో మార్పు చేయాల్సిన అవసరం ఉందని స్పష్టంగా తెలిసినా ఆ కోణంలో సమగ్రమైన సత్వరచర్యలు చేపట్టలేకపోతున్నారు. దేశంలో ఒకరిద్దరు కాదు, కోట్లాది మంది విషయంలో చదువే చదువుకు జీవనోపాధికి సంబంధం లేకుండాపోతున్నది. ఈ పరిస్థితి రానురాను పెరిగిపోతుండడం ఆందోళన కలిగిస్తున్నది. ఇంజినీరింగ్ విద్య అభ్యసించిన విద్యార్థులు ఎందరో పోలీసు,హోంగార్డు ఉద్యోగాలకు ప్రైవేట్వ్యాపార సంస్థల్లో క్లర్కులుగా చేరిపోతున్నారు. ఈ ఉద్యోగాలకోసం లక్షలాది రూపాయలు ఖర్చుపెట్టేందుకు కూడా సిద్ధపడు తున్నారంటే అర్థం చేసుకోవచ్చు. ఈ ఆశల ఆరాటంలో దళారుల చేతుల్లో మోసపోయినవారెందరో ఉన్నారు. అన్నింటికంటే ముఖ్యంగా ప్రభుత్వ ఉద్యోగమనేది ఒక బంగారు కొలువుగా మారిపోయింది. ఆ ఉద్యోగంలో చేరితే ఆ కుటుంబానికి ఆరోగ్యం, ఆర్థిక సెక్యూరిటీతోపాటు అన్ని సౌకర్యాలు లభిస్తాయనే ఆశలు పెరిగిపోయాయి. పోటీ తట్టుకోలేనంతగా విస్తరించింది. చదివిన చదువులకు తగ్గట్టుగా ఉపాధి దొరక్కపోయినా జీవించేందుకు అవసరమైన కనీస సంపాదనకు సైతం నోచుకోని దుర్భర పరిస్థితుల్లో దేశంలో కోట్లాదిమంది యువతీయువకులు కొట్టుమిట్టాడుతున్నారు. పోస్టుగ్రాడ్యుయేషన్ లాంటి ఉన్నత చదువులు పూర్తిచేసి గ్రామాల్లో రోజువారీకూలీకి వెళ్లలేక, ఒకవేళ పరిస్థితుల ప్రభావంతో వెళ్లినా అలవాటులేని కష్టం చేయలేక దేశంలో కోట్లాది మంది యువకులు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీకావు. ఈపోటీ పరీక్షలకోసం నగరాలకు చేరుకొని అర్థాకలితో జీవనంగడుపుతూ చదువే జీవన్మరణసమస్యగా పోరాటం చేస్తున్న యువతీయువ కులుపడుతున్న టెన్షన్ వర్ణనాతీతం. పనిచేసే శక్తి ఉంది. ఉన్నంతలో కొద్దోగొప్పో మేధాశక్తి ఉంది. సంఘంలో తమకు ఒకస్థానం కల్పించుకోవాలనే తపన ఉంది. అయినా ఏఆధారం లేక నిరుత్సాహం అర్థాకలితో అల్లాడిపోతున్నారు. ఏ చిన్న ఆధారం దొరికినా కష్టపడి పనిచేయడానికి వెనుకాడడంలేదు. ఇప్పటివరకు మెడికల్,ఇంజినీరింగ్ లాంటి ప్రొఫెషనల్ కోర్సులు చేసిన మెరిట్లాంటి యువతీయువకులు విదేశీబాటపట్టేవారు. లక్షలాది రూపాయల ప్రజాధనంతో చదువుకున్నామని వారికి కూడా తెలుసు. ఇక్కడ ప్రజల డబ్బుతో చదివి ఈప్రాంత ప్రజలకు సేవలు అందించాల్సిన యువతరం ఏదోరకంగా విదేశాలకువెళ్లి తమవిజ్ఞానాన్ని మరింత పెంపొందించుకొని అక్కడి ప్రజలకు సేవలుఅందించడానికి ఆరాటపడు తున్నారు. ఇలా విదేశాలకు వెళ్తున్నవారిలో ప్రపంచంలోనే భారతదేశం అగ్రస్థానంలో ఉంది. ఇప్పుడు అక్కడ పరిస్థితులు కూడా సానుకూలంగా లేవు. ప్రధానంగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ రెండోసారి బాధ్యతలు స్వీకరించిన తర్వాత దాదాపు వలసవాదులపై యుద్ధమే ప్రకటించారు. వందమందికిపైగా అక్రమ వలసదారులంటూయువకులను సంకెళ్ల వేసిమరీ భారత్కు సైనికవిమానంలో పంపారు. ఇప్పుడు తాజాగా నిన్నటినుంచిబ్రిటన్లో కూడాఅలాంటి కార్యక్రమమే చేపట్టారు. ముఖ్యంగా ఒక పక్క చదువుకుంటూ ఖర్చుల కోసం పార్ట్టైమ్ ఉద్యోగం చేస్తున్న అనేక మంది యువతీయువకుల పరిస్థితి అక్కడ ఆందోళనకరంగా ఉంది. ఇకప్రభుత్వం కల్పిస్తున్నస్వయం ఉపాధి కల్పన ఏ మేరకు అర్హులకు చేరుతున్నాయో పరిశీలిస్తే విస్తుపోయే విషయాలు వెలుగులోకి వస్తాయి. అటు ఉద్యోగాలురాక, విదేశాల్లో అవకాశాలు మూసుకుపోయి స్వయం ఉపాధిపథకాలు కళ్లముందే అనర్హులపాలవుతుంటే నిరాశా నిస్పృహలకు లోనవుతూ ఆత్మహత్యలకుపాల్పడుతున్న వారుకూడా లేకపోలేదు. ఇప్పటికైనా పాలకులు కళ్లు తెరవాలి. యువజనుల్లో ఆత్మవిశ్వాసం పెంచాలి.

ఇతరులలో మీరు ఎత్తిచూపే లోపాన్ని, మీలో కూడా లేకుండా చేసుకోవాలి. ఇతరుల లోపాలే మంచి గురువులు.



సిసిరో

నిస్వార్థత ఎంత అధికంగా ఉంటుందో, విజయం అంత అధికంగా లభిస్తుంది.



రోజర్

# ప్రజావాక్కు



### రుణయాప్లతో పెరుగుతున్న ఆత్మహత్యలు

తెలుగురాష్ట్రాలలో సులభలోన్ యాప్ల హవా యధేచ్ఛగా సాగుతోంది. తక్కువవడ్డీ,ఎలాంటి షూరిటీ అవసరం లేకుండా సులభతర విధానంలో క్షణాలలో ఋణాల మంజూరు వంటి కారణాల వలన యువత సులభంగా ఈయాప్ల ఉచ్చులో పడిపోతున్నారు. మొబైల్ల ద్వారా కనీసం నిబంధనలు, షరతులు చదవకుండా అంగీకారం తెలపడంలోయువత మరీతొందరపాటు ప్రదర్శిస్తున్నారు. దీనినిఅలుసుగా చేసుకొని,ఋణాలను మంజూరు చేశాక, అసలువడ్డీ విధానాన్ని బయటకు తీసుకువచ్చి ఒక రూపాయికి నాలుగింతలు వసూలు చేస్తున్నారు. ఒకవేళ వడ్డీనీ సకాలంలో చెల్లించకపోతే, ఫోన్లుచేసిఅసభ్యకర, విచక్షణా రహిత సంభాషణలతో మనోవేదనకు గురిచేస్తున్నారు.

-సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

### కఠిన చర్యలు తీసుకోవాలి!

మాజీమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అటవీ భూములను ఆక్రమించిన వైనంపై విజిలెన్స్ అధికారులు క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, ఆక్రమించిన భూములను స్వాధీనం చేసుకోవాలని నివేదిక ఇచ్చారు. ఒక్క పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాత్రమే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా చాలా మందిఅటవీ,ప్రభుత్వ భూములను ఆక్రమించారు. ప్రభుత్వం వద్ద అన్ని వివరాలున్నాయి. ఇంకా పత్రికల్లో పుంఖానుపుంఖాలుగా కథనాలు వస్తున్నాయి. ఉదాహరణకు పల్నాడు జిల్లాలో సరస్వతీ ఇండస్ట్రీస్ లిమిటెడ్ సంస్థ అటవీ భూములను కైంకర్యం చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేయలేదు. అలాగే తీర ప్రాంతంలో, కొల్లేరు సరస్సులో భూములను ఆక్రమించి చేపల చెరువులుగా మార్చిన వైనాలు వెలుగు చూస్తున్నాయి.

- గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరు జిల్లా

### బస్సులు నడపాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి తెలంగాణ బార్డర్ జిల్లాలో ఉన్న బస్సులను నడపాలి. ఆంధ్రప్రదేశ్లోని అన్ని పట్టణాల నుంచి హైదరాబాద్కు బస్సులు నడుపుతున్నారు. బార్డర్ జిల్లాల్లో నివసిస్తున్న ప్రజలకు ఇప్పటికీ ఆంధ్రప్రదేశ్లోని పలు పట్టణాలతో వైద్యసేవలు, ఇతర కార్యకలాపాలకొరకు ఆధారపడాల్సి వస్తుంది. ఆంధ్రప్రదేశ్ ఆర్టీసీ వారు బస్సులు నడిపితే చాలా బాగుంటుంది.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

### దద్దరిల్లిన దండకారణ్యం

దద్దరిల్లిన దండకారణ్యంమరో దహనకాండగా మారి31 మంది మావోయిస్టులు హతమయ్యారనే వార్త హృదయాన్ని కలచివేసింది. వీరు అడవుల బాటపట్టి తుపాకులను చేతబట్టి సాధించేదేమిటి. వారనుకుంటున్న రాజ్యం రాదు. దశాబ్దాలుగా వారు పోరాటంలో అసువులుబాస్తున్నారు. కొత్తవారు చేరుతున్నారు. ఎదురుదాడిలో చనిపోతున్నారు. దీనికి అంతం లేకుండా పోతున్నది. గడిచిన నలభైరోజులలో సుమారు80మంది మావోయిస్టులు మరణించారన్న వార్తకన్నవారికి కడుపుకోతగా మిగిలిపోతుంది. ఎన్కౌంటర్లలోరక్షకభటులుకూడా హతులవుతున్నారు. నక్సలైట్లనబడే మావోయిస్టులను జనజీవన స్రవంతిలోకి రమ్మని ప్రభుత్వాలు పదేపదే విజ్ఞప్తి చేస్తున్నా వచ్చేదెంతమంది? వయసు మీదపడినవారో,అనారోగ్యం పాలైన వారో వచ్చి లొంగిపోతున్నారు. మావోయిస్టులు కూడా మనలాంటి మానవులే.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### వారిని చూసైనా నేర్చుకోండి

తెలంగాణలో ఏదైనా పథకానికి అంకురార్పణ చేస్తున్నట్లు ముఖ్యమంత్రి నోటనుండి ఒక మాటరావడం బిఆర్ఎస్, బిజెపి నాయకులు రేవంత్రెడ్డిపై ఒంటికాలుపై లేవటం జరుగుతోంది. ప్రభుత్వం పని చేయడం, పథకాలు ప్రారంభించడమే తప్పు అన్నట్టుగా వారు మాట్లాడుతున్నారు. అసలు పథకం ఏమిటి? ఎలా ఉంది? ప్రజలకు ఏ విధంగా ఉపయోగపడుతుంది అని ఆలోచించకుండా విమర్శిస్తున్నారు. అలాఅని అందరు ఇలా లేరు. బిజెపి సీనియర్ నాయకుడు మాజీ కేంద్ర మంత్రి విద్యాసాగర్రావు హైడ్రా ఏర్పాటు, మూసీ ప్రక్షాళన కోసం చర్యలు చేపట్టడం మంచిదేనని ముఖ్యమంత్రి ప్రశంసించారు. ఎవరైనా గాని మంచి పనులు చేస్తుంటే మెచ్చుకోవటం, ప్రోత్సహించడం ఉత్తమ సంస్కారం అనిపించుకుంటుంది.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### ఆప్ అస్తిత్వాన్ని నిలబెట్టుకోవాలి

ఆప్ ఓటమికి కారణాలు ఏమిటి?చీపురు పట్టి అవినీతిని ఊడ్చేస్తాం అని ప్రకటించినప్పుడు సామాన్య మధ్యతరగతి ప్రజలు నమ్మినారు. వారు కొంత ఆశాభావాన్ని వ్యక్తం చేసినారు. కానీ కాలం గడుస్తున్నా కొద్దీవ్యక్తి కేంద్ర రాజకీయాలు పెరిగిపోవడం స్వయంగా కేజ్రీవాల్ మద్యం కుంభకోణంలో చిక్కుకోవడం స్వాతి మాలివాల్ ఉదంతం తో ఆప్ ప్రతిష్ట దిగజారిపోయింది. ఆప్ పార్టీగాఅస్తిత్వంను నిలబెట్టుకోవడానికిప్రయత్నం చేయాలి.

-భారత అవినాష్,జనగామ

మన వి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# పాలకులూ, ప్రతిపక్షాలూ ధోరణి మార్చుకోవాలి

*దేశంలో సమస్యల మాట అటుంచి సామరస్య ధోరణి కూడా కొరవడటం దురదృష్టకరం. గ్రామాలలో రచ్చబండలు ఎందుకంటే గ్రామపెద్దలు అక్కడ సమావేశమై సమస్యల అవగాహనతో అనునయ వాతావరణంలో సాధ్యమైనంతవరకూ గ్రామ ప్రజల హితవు కోసం ఏకపక్ష ధోరణితో కాకుండా, ఏకగ్రీవంగా పరిష్కారాలు సాధించటానికే! అదే ధోరణి ప్రజల వాణిని ప్రతిబింబించే పార్లమెంటులో ఎందుకు అవలంబించకూడదు. వ్యక్తులు, పార్టీల మధ్య ఉన్న రాజకీయ శత్రుత్వాలకు ప్రజలను బలిచేయకూడదు. ప్రగతిని దూరం చేసుకోకూడదు. ఎన్నికలు ఆయుధంగా ప్రజాస్వామ్య ప్రభుత్వాలను 76 యేళ్ల నుంచి విజయవంతంగా ఏర్పాటు చేసుకుంటున్న మనం, మన రాజకీయ నాయకులు ఈ చిన్న సత్యాన్ని ఎందుకు విస్మరిస్తున్నారు. పట్టువిడుపుల ధోరణి ఎందుకు ప్రదర్శించలేకపోతున్నారు. అందుకే రాజకీయాలను ఎన్నికల వరకే పరిమితం చేయాల్సిన అవసరం పార్టీలకూ పాలకులకూ ఏర్పడింది.*



రావులపాటి సీతారాంరావు

ఢిల్లీలో ఎన్డిఏ కూటమి మ్రోగించిన విజయదుందుభితో ఆమ్ ఆద్మీపార్టీ ఊడ్చిపెట్టుకొని పోయింది. ప్రస్తుత ముఖ్యమంత్రి తప్ప హైప్రొఫైల్ కేజ్రీవాల్తోసహా అంతా మట్టికరవడం పోల్స్టర్స్ ఊహించి సర్వేలలో ప్రకటించినా, సర్వేలు ఎప్పుడు నిజమవుతాయో, ఎప్పుడు నవ్వులపాలవుతాయో తెలియని పరిస్థితి వల్ల, ఫలితాలు వెలువడే దాకా, నిజానికి ఎన్.డి.ఏ కూడా సందిగ్ధంలోనే ఉంది. బీహార్ ఎన్నికలలో కూడా ఎన్.డి.ఏ అధికారాన్ని జారిపోనివ్వదన్న అంచనాలతోనే ఉన్నారు. మణిపూర్ ముఖ్యమంత్రి రాజీనామాతో ప్రసిడెంట్ పాలన తథ్యమనిపిస్తున్నది. ఇలాంటి పరిస్థితుల్లో కేంద్రంలోని పాలకులు మరింత ఉదారంగా ఉంటే బాగుంటుందని రాజకీయ పరిశీలకులు తలపండిన మేధావులు ఆశిస్తున్నారు. గెలుపు గుర్రాలు చేరాల్సిన చోటుకే చేరుకున్నాయి. కొన్నాళ్లు రాజకీయాలనూ గెలుపు గుర్రాలనూ కట్టేసి ఎన్నికలే ధ్యేయంగా భావించని రీతిలో దేశంలో సామరస్య ధోరణి నెలకొల్పటం అవసరం అని ప్రజలు భావిస్తున్నారు. లోక్సభలో, రాజ్యసభలో అంటే పార్లమెంటులో జరుగుతున్న డిబేట్లలో ముష్టియుద్ధాలే ముఖ్యస్థానాన్ని ఆక్రమించుకుంటున్నాయి. ప్రజాస్వామ్యంలో ప్రజల వాణిని ప్రతిబింబించే ప్రతినిధుల పాత్ర తృప్తికరంగా ఉంటేనే వారిని ఎన్నుకున్న ప్రజలు సంతోషపడి ఆ ప్రతినిధులను గుర్తించి మరోసారి పార్లమెంట్కు పంపటమో, లేని పక్షంలో కాదని వేరే ప్రతినిధులని ఎన్నుకోవటమో చేయగలరు. ఆ అవకాశాన్ని ఇటు పాలకవర్గం అటు ప్రతిపక్షాలూ ఏమాత్రం గుర్తించకుండా వీధిపోరాటాలను, నల్లాల దగ్గర తగాదాలను రెండు సభలలోనూ జ్ఞప్తికి తెచ్చే విధంగా డిబేట్లు నడుపుతున్నారేమో అన్న అనుమానం చాలా మంది విజ్ఞులకు కలుగుతున్నది. పార్లమెంటు సభ్యులుగా ఉన్న పాలకవర్గాన్ని, ప్రతిపక్షాలనూ ఎవర్నీ తప్పుపట్టలేము. రాజకీయ సంస్కృతి ఆ విధంగా రూపుదిద్దుకున్నప్పుడు విజ్ఞత ఉన్న కొద్దిమంది పార్లమెంట్ సభ్యులు మాత్రం ఏం చేయగలరు? 2014లో ప్రధాన మంత్రిగా అధికారంలోకి వచ్చిన మోడీ కొన్ని అద్భుతాలు చేయబట్టే ఇప్పటికీ ప్రధానమంత్రిగా కొనసాగుతున్నారు. రాష్ట్రాలలో ఎన్.డి.ఏను అసెంబ్లీ ఎన్నికలలో గెలిపిస్తున్నారు. అంతర్జాతీయంగా భారతదేశాన్ని ఒక శక్తిగా ఆవిర్భవింపచేసే ప్రయత్నంలో అహర్నిశలూ కృషి చేస్తూనే ఉన్నారు. అయితే వారి శ్రమ అంతా ఏకాభిప్రాయం దిశగా సాగకుండా, తమ కూటమి అధికారంలో ఎల్లకాలమూ ఉండాలన్న రీతిలో సాగుతున్నదా అన్న విమర్శను తిప్పికొట్టే ప్రయత్నాలు చేయకపోవడంవల్ల రాజకీయ పార్టీలు అసహనానికి గురి అవుతున్నాయి. ఇలాంటి సందర్భాలలోనే గడిచిన కాలంలోని ప్రధాన మంత్రులు జవహర్లాల్ నెహ్రూ, వాజ్పాయ్, పివి నర్సింహారావు లాంటి వారు ఎప్పటికప్పుడు పార్లమెంటులో అవకాశం దొరికినప్పుడల్లా అన్ని సమస్యలను సాకల్యంగా చర్చించడానికి సమయం తీసుకొనేవారు. తమ పార్టీకి తిరుగులేని బలంఉన్నా, చిన్నాచితకా ప్రతిపక్షాలనూ, ప్రధాన ప్రతిపక్షాన్ని, సంఖ్యతో, బలంతో నిమిత్తం లేకుండా సద్విమర్శలను, సహేతుకతను, స్వీకరించటమేకాకుండా కావల్సిన నివారణలు అడిగినా, అడగకపోయినా ఇస్తూ అధికారం అంతా ప్రజల కోసం, పాలకులు ఉన్నది ప్రజలను సమదృష్టితో చూస్తూ వారి ప్రగతికి పాటుపడటం కోసమే అన్న స్పష్టమైన సంకేతాలన్నీ, సందేశాన్ని, పార్లమెంటును వేదికగా చేసుకొని ఇచ్చేవారు. కొన్ని సందర్భాలలో ఖండితంగా ఉండటమే కాకుండా ప్రతిపక్షాలను అవసరమైనప్పుడు ఎండకట్టడానికి ఎన్నడూ వెనుకాడకపోయేవారు! అలాంటి వాతావరణం ఇప్పుడు ప్రధానపార్టీ, అధికారంలో ఉన్న ఎన్.డి.ఏ ఎందుకు కల్పించలేకపోతున్నది అన్న ప్రశ్నకు మేధావులూ,



విజ్ఞులు, ప్రజల్లో కూడా జవాబుదొరకక, చర్చల్లో ఎడతెగని రీతిలో నలుగుతున్నది. ఎన్.డి.ఏ ప్రభుత్వం, నాయకులు సబ్కావికాస్ లాంటి స్లోగన్లు సమయం దొరికినప్పుడల్లా వినిపిస్తున్నారు. కానీ ఆచరణలో ఆ దృక్పథంతో ముందుకు సాగటం లేదా అన్న అనుమానాన్ని కలిగిస్తున్నారు. అడ్డంగా పెరుగుతున్న ఆ మబ్బుతెరను తొలగించాల్సిన బాధ్యత నిస్సందేహంగా పాలకులదే. పార్లమెంట్లో ప్రతిపక్షాలులేవనెత్తుతున్న విషయాలు, చేస్తున్న సద్విమర్శలకు సహేతుకంగా సమాధానం ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే!చాలా కీలకమైన సంఘటనలు భారతదేశపు వలసదారులను సంకెళ్లతో అమెరికా బహిష్కరించి వారిని సంకెళ్లతో ఆర్మీ విమానాల్లో త్రిప్పి పంపటం ఎంతోమంది భారతీయుల హృదయాలను కలచివేసింది. వారి దేశంలో అది చట్టంకావచ్చు కానీ ఇతర దేశాలతో సరైన సంబంధాలు కొనసాగించడానికి మోడీని ముఖ్య స్నేహితుడిగా భావించే అధ్యక్షుడు ట్రంప్ కొంత సంయమనంతో కనీసం మనదేశంలో వారిని వదిలిపెట్టేటప్పుడయినా సంకెళ్లు లేకుండా చేర్చాల్సిందిపోయి కొత్తగా పదవిలోకి వచ్చానన్న అహంకారంతో అలాంటి రీతిలో ప్రవర్తించినప్పుడు ఆ సమస్య ప్రతిపక్షాలు లేవనెత్తినప్పుడు ఆ సమస్యకు సూటిగా సమాధానం ఇవ్వకుండా దాట వేయడం ఎంతవరకు సబబు? ప్రయాగ్రాజ్ మహా కుంభమేళాలో జరిగిన ఘోరమైన తొక్కిసలాట దుర్ఘటనలో ఏదీ సరైన అవగాహనతో కూడిన సమాధానం? ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్కు సంబంధించిన చర్చలో మనదేశం సాధిస్తున్న పురోగతి వివరాలు ఎక్కడ? ప్రభుత్వం బాధ్యత తీసుకున్న విధానం ఈ విషయాల్లో దేవాలయం లాంటి పార్లమెంటులో ప్రస్ఫుటంగా ప్రతిబింబించకపోవడం చాలా మందికి అసంతృప్తిని కలిగించిన మాట నిజం! రామ మోహన్ నాయుడు లాంటి కేంద్రమంత్రి ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చే తీరు డిబేట్లలో ప్రదర్శించే సంయమనం ముఖ్యంగా కొట్టొచ్చేట్లు కనపడే విషయ పరిజ్ఞానం పొల్చుకూడదు కానీ చాలా మంది కేంద్రమంత్రుల్లో కనపడకపోవటం పార్లమెంటు ప్రొసీడింగ్స్ నిశితంగా పరిశీలించే వారికి అసంతృప్తినే మిగులుస్తున్నది. ప్రధాన మంత్రి ఏంచెప్పినా ప్రతిపక్షాలపై విమర్శలు చేసినా, ఘాటుదనం కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. అందుకే పైచేయి సాధించగలుగుతున్నారు. అయితే కొత్తగా ఎన్నికయిన ప్రియాంక గాంధీ, రాజకీయాల్లోని లోతును అనుభవంలోకి తెచ్చుకుంటున్న రాహుల్ గాంధీ, సుస్తీతో కాలం వెళ్లబుచ్చుతున్న తల్లి సోనియాల మీద వారువేస్తున్న విసుర్లు చాలా మందికి నచ్చకపోవచ్చు. కానీ లోక్సభ నాయకుడిగా డిబేట్లలో ఆధిపత్యాన్ని ప్రదర్శించే విధానాన్ని మాత్రం తప్పుపట్టలేదు. సీరియస్నెస్ను ఆయుధంగా కాకుండా హాస్యాన్ని మాటల్లో జోడిస్తే మరింత రంజుకట్టే అవకాశం ఉంటుందేమో! ప్రతిపక్షాల మీద చేసే విమర్శలు, మాట విరుపులు, అర్థవంతంగా రూపుదిద్దుకొని మరింత గౌరవాన్ని పాలకవర్గానికి దక్కిస్తాయి. అయితే పార్లమెంట్ డిబేట్లల్లో ప్రెసిడెంట్ ద్రౌపది ముర్మును లాగటం ప్రతిపక్షాలతోసహా ఎవరికీ శ్రేయస్కరం కానేకాదు! అన్నిటినీ మించి విదేశాంగ విధానం ఇంకా సమగ్ర స్పష్టత సమకూర్చుకున్నట్లు లేదు. రష్యా, ఉక్రెయిన్, ఇజ్రాయిల్–అమెరికా వలసవాదుల సమస్య పట్ల అవలంబించిన పద్ధతులు మన విదేశాంగ విధానాన్ని సరైనరీతిలో స్పష్టపరచటం లేదని అంతర్జాతీయ నిపుణులు భావిస్తున్నారు. ఆ లోటుపాట్ల విమర్శ ఎంతవరకు సమంజసమో పూర్తి అవగాహన లేకుండా అంచనా వేయటం తగదు కానీ మన విదేశాంగ శాఖ విధానాల రూపకల్పనపై పూర్తి దృష్టిని కేంద్రీకరించాల్సిన ఆవశ్యకతను ఎవరూ కాదనలేరు. దేశంలో సమస్యల మాట అటుంచి సామరస్య ధోరణి కూడా కొరవడటం దురదృష్టకరం. గ్రామాలలో రచ్చబండలు ఎందుకంటే గ్రామపెద్దలు అక్కడ సమావేశమై సమస్యల అవగాహనతో అనునయ వాతావరణంలో సాధ్యమైనంతవరకూ గ్రామ ప్రజల హితవు కోసం ఏకపక్ష ధోరణితో కాకుండా, ఏకగ్రీవంగా పరిష్కారాలు సాధించటానికే! అదే ధోరణి ప్రజల వాణిని ప్రతిబింబించే పార్లమెంటులో ఎందుకు అవలంబించకూడదు. వ్యక్తులు, పార్టీల మధ్య ఉన్న రాజకీయ శత్రుత్వాలకు ప్రజలను బలి చేయకూడదు. ప్రగతిని దూరం చేసుకోకూడదు. ఎన్నికలు ఆయుధంగా ప్రజాస్వామ్య ప్రభుత్వాలను 76 యేళ్ల నుంచి విజయవంతంగా ఏర్పాటు చేసుకుంటున్న మనం, మన రాజకీయ నాయకులు ఈ చిన్న సత్యాన్ని ఎందుకు విస్మరిస్తున్నారు. పట్టువిడుపుల ధోరణి ఎందుకు ప్రదర్శించలేకపోతున్నారు. అందుకే రాజకీయాలను ఎన్నికల వరకే పరిమితం చేయాల్సిన అవసరం పార్టీలకూ పాలకులకూ ఏర్పడింది. ●

# స్మార్ట్ ఆలోచనలతో ఉత్పాదకతకు ఊతం!


**బి. మధుపాళి**

పన్నెండు ఫిబ్రవరి 1958న ఏర్పడిన జాతీయ ఉత్పాదకత కౌన్సిల్ (నేషనల్ ప్రొడక్టివిటీ కౌన్సిల్)కు గుర్తుగా ప్రతి ఏటా 12 ఫిబ్రవరిన జాతీయ ఉత్పాదకత దినం (నేషనల్ ప్రొడక్టివిటీ డే)" నిర్వహించడం ఆనవాయితీగా మారింది. వ్యక్తి నుంచి బడా పరిశ్రమల వరకు వారివారి ఉత్పాదకతను పెంచి పోషించడానికి అనునిత్యం కావలసిన నాణ్యతపైదృష్టి,ఆరోగ్యకర పోటీతత్వం, క్రియాశీలత, మానవ వనరుల అభివృద్ధి, విలక్షణ ఆవిష్కరణలు లేదా ఇన్నోవేషన్లకు ప్రోత్సహించి, పెద్దపీట వేస్తూ సుస్థిర దేశాభివృద్ధికి బాటలు వేయడాన్ని జాతీయ ఉత్పాదకత దినం వేదికలు ఉపయోగపడుతున్నాయి. ఆధునిక డిజిటల్ ఏఐయుగం అందిపుచ్చుకున్న శాస్త్రసాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని సాంప్రదాయ పద్ధతులకు అవసరమైన సవరణలు చేసుకుంటూ ప్రగతి పరుగులు పెట్టించాలనే ఉద్దేశంతో జాతీయ ఉత్పాదకత దినం2025 ఇతివృత్తంగా ఆలోచనల నుంచి ప్రభావితం కావడం స్టార్టప్ల్లో పోటీతత్వం పెంచడానికి మేధోసంపత్తి పరిరక్షణ' అనే అంశాన్ని తీసుకున్నారు. జాతీయాభివృద్ధి పరుగులు పెట్టించడానికి మనలో ఉద్భవించిన విలక్షణ ఆలోచనలు, ఆవిష్కరణలను క్షేత్రస్థాయిలో ఆచరణలో పెట్టడం నేటి కనీస అవసరంగా మారిందని ఈ వేదికలు వివరిస్తున్నాయి. ఆర్థికాభివృద్ధి,ఆవిష్కరణలు, పరిశ్రమల్లో ఆరోగ్యకర పోటీతత్వం, దీర్ఘకాలిక విజయాలకు మేధోసంపత్తిని రక్షించుకోవడం, వినూత్న ఆలోచనలకు ఆజ్యం పోయడం లాంటివి సుసాధ్యం చేయడానికి వ్యక్తులు, మేధావులు, విద్యావేత్తలు,పాలసీ మేకర్స్,పరిశ్రమలు కృషి చేయడం అవసరమని ప్రచారం చేయడం కొనసాగుతున్నది. జాతీయ ఉత్పాదకత దినం రోజున అంకురసంస్థలను ప్రోత్సహించడానికి పరిశ్రమల్లో లేదా కంపెనీల్లో కార్యశాలలు,వెబినార్లు, ఆన్లైన్ పోటీలు,హాకథాన్లు, కేసుస్టడీస్, సిఎస్ఆర్ చొరవ, ఐపిఆర్ రిజిస్ట్రేషన్లు, అర్హులకు అవార్డులు లాంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ఉత్పాదకత అంటే తక్కువసమయంలో ఎక్కువ ఉత్పత్తులు చేయడం మాత్రమేకాదని, మనం స్మార్ట్ ఆలోచనలను ఆచరణలో పెట్టడం, నవ్యఆలోచనలను ఆచరణలో పెట్టడం,భవిష్యత్తును దృష్టిలోపెట్టుకొని నూతన ఆవిష్కరణలకు ఆజ్యంపోయడం కొనసాగాలని గమనించాలి. ఈమార్గంలో ఔత్సాహికులు, విద్యార్థినీ విద్యార్థులు, ఉద్యోగులు, ఆవిష్కర్తలు, సృజనశీల మేధావులు తమతమ పరిధిలో ఉత్పాదకత పెంచడానికి కృషి చేయాలని భావించాలి. నేటి నవ్య ఆలోచనలు, ఆవిష్కరణలను సత్వరమే ఆచరణలో పెడుతూ, నేటి టెక్నాలజీ రేపు అవుట్డేట్ అవుతుందని గమనించి తమతమపరిధిలో ఉత్పాదకత పెంచడానికి అందురు కృషిచేస్తే ప్రపంచ దేశాల్లో స్టార్టప్ల హబ్గా భారతం గుర్తించబడుతుంది. ●

# కొనసాగుతున్న విశాఖ ఉక్కు ఉద్యమం

**రామ కిష్టయ్య సంగన భట్ల**

విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు నినాదంతో పెద్దఎత్తున ఉద్యమించి సాధించుకున్న విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణకు సిద్ధమైన నేపథ్యంలో,కేంద్రప్రభుత్వ వైఖరికి, ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా మరో ఉద్యమానికి తెర లేచి నాలుగేళ్లు అయింది. విశాఖ పట్టణంలో ఉక్కు పరిశ్రమ కోసం జరిగిన ఉద్యమం. ఈ ఉద్యమాన్ని తెన్నేటి విశ్వనాథం నాయకుడై ముందుండి నడిపించారు. తాటికొండ ఎమ్మెల్యే టి.అమృత రావు, ప్రత్తి శేషయ్య లాంటి నాయకులు ఈ ఉద్యమంలో పాల్గొన్నారు. ఈ ఉద్యమంలో భాగంగా 32మంది ప్రాణాలర్పించారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అంటూ తెన్నేటి విశ్వనాథం నడిపిన ఉద్యమ ఫలితంగా, నాటి దేశ ప్రధాని ఇందిరాగాంధీ 1970 ఏప్రిల్ 10 విశాఖ పట్నంలో ఉక్కు కర్మాగారాన్ని నెలకొల్పనున్నట్లు పార్లమెంటులో ప్రకటించింది. కర్మాగారం కోసం కురుపాం జమీందారులు 6000ఎకరాలను 1970లో దానం చేసారు. 1970 జూన్లో ఏర్పాటు చేసిన స్థల పరిశీలన కమిటీతో కర్మాగారపు ప్రణాళికలు మొదలయ్యాయి. 1971 జనవరి 20న ఇందిరాగాంధీ చేత కర్మాగారం శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. 26వేల ఎకరాల విస్తీర్ణంలో ఈ కర్మాగారం ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీనికి 10వేల కోట్ల రూపాయలతో 20ఎకరాల భూమినిచ్చి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సహకరించింది. 1977లో నిర్మాణం మొదలైంది. 1979లో రష్యాతో ఒప్పందం కుదుర్చుకున్నారు. రూ.3897.28 కోట్ల అంచనాతో 3.4 మిలియన్ టన్నుల సామర్థ్యం గల కర్మాగార నిర్మాణం ప్రారంభించారు. కానీ నిర్మాణంలో ఎన్నో అడ్డంకులు ఎదురుకావడం, ప్రభుత్వాలు మారడం వలన ఇది పూర్తవడానికి 20 ఏళ్లు పట్టింది. పూర్వ సంయుక్త రష్యా సహకారంతో నివేదికలో అనేక మార్పులు చేర్పులు జరిగాయి. నాటి సీఎం బ్రహ్మానంద రెడ్డికృషికి 1980లో ఇందిరాగాంధీ చొరవతోడై, ఫలితంగా 80 నుండి 1983 వరకు విశాఖ ఉక్కు కర్మాగారం వేగం పుంజుకుంది. రష్యాతో సాంకేతిక ఒప్పందం చేశారు. 1980 నవంబరులో దస్తూర్ కో సమగ్ర నివేదిక సమర్పించింది. కోక్ ఒవెన్, సెగ కొలిమి, సింటర్ ప్లాంట్ల రూపకల్పనకై పూర్వపు రష్యా దేశంతో 1981 ఫిబ్రవరిలో ఒప్పందం కుదిరింది. 1982 జనవరిలో సెగ కొలిమి నిర్మాణానికి, ఉద్యోగస్తుల పట్టణానికి శంకుస్థాపన జరిగింది. 1982 ఫిబ్రవరిలో రాష్ట్రీయ ఇస్పాత్ నిగం లిమిటెడ్ ఏర్పడింది. ఏప్రిల్ నెలలో వైజాగ్ స్టీల్, భారతీయ ఉక్కు సంస్థ నుండి విడివడిగా గుర్తింపు పొందినది. వైజాగ్ స్టీల్గా ప్రసిద్ధమైన విశాఖ ఉక్కు కర్మాగారం భారతదేశంలోని అత్యాధునికమైన ప్రభుత్వరంగ ఉక్కు తయారీదారు. ఇది, విశాఖ పట్టణం నగరానికి దాదాపు 26 కిలోమీటర్ల దూరంలో, జర్మనీ, సోవియట్ రష్యాల సాంకేతిక సహకారంతో నిర్మించబడింది. 1987డిసెంబరు నాటికి కర్మాగారం నిర్మాణం పూర్తయ్యింది. 1990 సెప్టెంబరులో ఉత్పత్తి ప్రారంభమైంది. అప్పటికి




నిర్మాణ వ్యయం రూ.9 వేలకోట్లకు చేరుకుంది. 1992 ఆగస్టు 8న అప్పటి ప్రధాని పి.వి. నరసింహా రావు విశాఖ ఉక్కు కర్మాగారాన్ని జాతికి అంకితం చేశారు. మొదట్లో ఉక్కు ఉత్పత్తిలో దేశంలోనే మొదటగా నిలిచింది. 1994లో మొదటి సారిగా రూ.50 కోట్ల నికరలాభాలను ఆర్జించింది. కానీ కర్మాగారం నిర్మాణం కోసం నిధులు లేకపోవడంతో ఇతరసంస్థలపై ఆధార పడటంతో 1998-2000 సం॥లో ఖాయిలా పరిశ్రమగా మిగిలింది. ఈ సందర్భంగా ఉక్కు కార్మిక సంఘాలు అనేక ఉద్యమాలు చేపట్టడంతో కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి ఉక్కు వడ్డీలను ఈక్విటీగా మార్చడం జరిగింది. ఆ తర్వాత ఉక్కుఉత్పత్తిలో అగ్రగామిగా ఉంటూ ప్రపంచ శ్రేణి ఉక్కు కర్మాగారంగా నిలబడింది. కర్మాగారం ఉత్పత్తులు మన్నిక కలిగినవిగా దేశవిదేశాలలో పేరుగన్నవి. సంస్థ రాబడిలో 80 శాతం,జపాన్, జర్మనీ, అమెరికా సంయుక్త రాష్ట్రాలు, దుబాయ్, సింగపూర్, ఆస్ట్రేలియా, దక్షిణ అమెరికా దేశాలకు చేయబడుతున్న ఎగుమతుల ద్వారానే వస్తున్నది. 33వేల ఎకరాలలో విస్తరించి ఉన్న వైజాగ్ స్టీల్, భారత దేశంలో తీర ప్రాంతంలో ఉన్న ఏకైక ఉక్కు కర్మాగారం. 3.6ఎం.టిగా ఉన్న ఉత్పత్తి సామర్థ్యాన్ని 6.3ఎం.టికి పెంచే రూ. 8,692 కోట్ల విస్తరణ ప్రాజెక్టును నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ 2009 మే 29న ప్రారంభించారు. మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రి పాలనలో దాని ఉత్పత్తి సామర్థ్యం పెంచారు. 2010 నవంబరు 10న నవరత్న హోదాపొందినది. కర్మాగారం విస్తరించి ఉన్నప్రాంతం, భారతదేశం, ఆసియా మైనర్లలోనే అతిపెద్దది. సంవత్సరానికి 21మిలియన్ టన్నుల సామర్థ్యం ఉన్నప్పటికీ, విశాఖపట్నం స్టీల్ప్లాంట్ ముడి పదార్థాలకొరత, కొవిడ్ 19 మహమ్మారి,మార్కెట్ తిరోగమన కారణాల వల్ల 7.3మిలియన్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యానికి తగ్గింది. విశాఖస్టీల్ ప్లాంట్కు స్వంత ఇనుప ఖనిజం గనులు లేకపోవడంవల్ల ఏటావిశాఖ స్టీల్ సుమారు మూడు వేల కోట్లు ఇనుప ఖనిజం కోసం అదనంగా ఖర్చుచేస్తున్నది. టాటాస్టీల్, స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా, జిందాల్ స్టీల్, ఇతర ప్లాంట్లకు స్వీయ ముడి సరుకు సమకూర్పులేకుండా, నేషనల్ మినరల్ కార్పొరేషన్ నిర్వహణలో బైలాదిలా గనులు, ఆస్ట్రియా నుండి ముడి బొగ్గుసరఫరాపై విశాఖ ప్లాంట్ ఆధారపడి ఉండడం వల్ల సమస్యలు ఎదురవుతున్నాయి. ఇలా మరో రెండేళ్ల పాటు నష్టాలు రావడం తథ్యమనే భావనతో, కేంద్రం ప్రైవేటీకరణ నిర్ణయం తీసుకుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో సీమాంధ్ర, తెలంగాణకు చెందిన నేతలు పోరాటాలు, కొందరి ప్రాణత్యాగంతో పోరాడి సాధించుకున్న విశాఖ ఉక్కు సంస్థ నేడు ప్రైవేటుపరం కావడాన్ని ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అంశం విషయంలో అన్ని రాజకీయ పార్టీలు ఏకతాటిపైకి వచ్చాయి. 'విశాఖ ఉక్కు ఆంధ్రప్రదేశ్ ప్రజల హక్కు అనే నినాదం రాష్ట్ర వ్యాప్తంగా వినిపిస్తోంది. వైజాగ్ స్టీల్ను ప్రైవేటీకరణ చేయవద్దంటూ అధికార వైఎస్ఆర్సీపీతో పాటు టీడీపీ, వామ పక్షాలు గళమెత్తాయి. విశాఖస్టీలు కర్మాగారాన్ని అమ్మాలనే కేంద్ర ప్రభు త్వం ప్రయత్నాలను మూడేళ్ల కాలంగా ఎదిరిస్తూనే ఉన్నారు. నిరసన గళాలు ప్రకటిస్తూనే ఉన్నారు. ఆంధ్రుల ఆత్మగౌరవం పేరిట అన్ని ప్రాంతాలలో అఖిల పక్ష సమావేశాలు, కోటిసంతకాల సేకరణ ఉద్యమాల లాంటివి నానాటికీ ఉధృతం అవుతున్నాయి. విశాఖఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యమం పురుడు పోసుకుని, ఫిబ్రవరి 12వ తేదీనాటికి నాలుగేళ్ళు పూర్తయింది. కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణ నిర్ణయం వాపసు తీసుకోవాలని, తీసుకునే వరకూ దీర్ఘకాలిక పోరాటం కొనసాగుతుందని ఆందోళన కారులు స్పష్టం చేస్తున్నారు. ●

# హైడ్రోజన్‌రైలు ట్రయల్ రన్‌కు సిద్ధం




## రాజ్యసభలో కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11:** భారత్‌లో అత్యాధునిక హైడ్రోజెన్ రైళ్లను త్వరలోనే ప్రవేశపెడుతున్నట్లు రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు. రాజ్య సభలో సభ్యులు లేవనెత్తిన ప్రశ్నలకు ఆయన సుదీర్ఘ వివరణ ఇచ్చారు. ప్రపంచదేశాల్లో ఈ రైళ్ల ఇంజిన్లు 500 నుంచి 600 అశ్వికశక్తితో మాత్రమే ఉంటాయని భారత రైల్వేల హైడ్రోజెన్ రైళ్ల ఇంజిన్లు మాత్రం 1200 అశ్వికశక్తితో ఉన్నాయని అన్నారు. రైలు ప్రపంచంలోనే అత్యంత పొడవయిన రైలుగా వస్తోందని రైల్వే మంత్రి వెల్లడించారు. రైలు పొడవుతోపాటు సాంకేతికగా అభివృద్ధిచేసామన్నారు. హైడ్రోజెన్ రైలు ప్రగతిపై ఎంపి అజిత్‌కుమార్ భూయాన్ ఆడినిప్రశ్నకు రైల్వే మంత్రి సమాధానం ఇచ్చారు. రైలుతోపాటు హైడ్రోజెన్‌ను తిరిగి నింపేందుకు ఇంటిగ్రేటెడ్ హైడ్రోజెన్ ఉత్పత్తినిల్వ పంపిణీ సౌకర్యాన్ని రూపొందించినట్లు వెల్లడించారు.

డీజిల్ ఎలక్ట్రిక్ మల్టిపుల్ యూనిట్ ర్యాక్‌లపై హైడ్రోజెన్ ఇంధన కణాల రెట్రోఫిట్మెంట్‌ద్వారా ఈరైలును తయారుచేస్తున్నారు. రైల్వే రీసెర్చి డిజైన్ అండ్ స్టాండర్డ్స్ ఆర్గనైజేషన్ స్పెసిఫి కేషన్లు సిద్ధంచేసింది. హైడ్రోజెన్ రైలు స్టేటస్‌పై ఎంపి అజిత్‌కుమార్‌భూయాన్‌అడిగిన ప్రశ్నకు ఆయన రైల్వే మంత్రి సమాధానం చెప్పారు. హైడ్రోజెన్‌ను తిరిగి నింపేందుకు అదనపు సౌకర్యాలు పెంపొందించామన్నారు. ఇందుకు అవసరమైన ఆమోదంకోసం పెట్రోలియం, పేలుడు పదార్థాల భద్రతా సంస్థ పెసోను అభ్య ర్థించామన్నారు. ప్రత్యామ్నాయ ఇంధన వనరులైన క్లీన్ ఎనర్జీ, గ్రీన్ ఎనర్జీ వినియోగాన్ని ప్రోత్సహించేందుకు భారతీయ రైల్వే తీసుకున్న కీలకమైన చొరవ అని అన్నారు. ఇప్పటివరకూ కేవలం నాలుగుదేశాలుమాత్రమే హైడ్రోజెన్ రైళ్లనుప్రారంభించాయి. జర్మనీ,ఫ్రాన్స్, స్వీడన్ చైనాలు ప్రారంభించాయని, ఇపుడు ఐదోదేశంగా భారత్ నిలుస్తుందన్నారు. అంతేకాకుండా ఈ ఐదు దేశాలలోని ఇంజన్ల సామర్థ్యం కంటే భారత్ ఇంజిన్ల సామర్థ్యం ఎక్కువ ఉంటుందని అన్నారు.

ప్రస్తుతం ఈరైలు చెన్నైలోని ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీలో తయారవుతున్నదని త్వరలోనే ట్రయల్ ఆపరేషన్‌కు తీసుకువస్తున్నట్లు తెలిపారు. హైడ్రోజెన్ అనేది పూర్తిగా కాలుష్య రహితమని, రైలు ఇంజిన్‌ను భారత రైల్వేల పరిశోధన రూపకల్పన ప్రమాణాల సంస్థ పూర్తిగా దేశీయంగా నిర్మించిందని అన్నారు. భారత దేశపు మొట్టమొదటి హైడ్రోజెన్ రైలు జింద్ సోనెపట్ సెక్షన్‌లోని 89 కిలోమీటర్ల మార్గంలో ట్రయల్‌రన్ నిర్వహిస్తారన్నారు.



## మహారాష్ట్రలో 167కి పెరిగిన జిబిఎస్ వైరస్‌కేసులు

**ముంబయి, ఫిబ్రవరి 11:** మహారాష్ట్రలో గులియన్‌బారే సింద్రోమ్ (జిబిఎస్) కేసులు పెరుగుతున్నాయి. ప్రపంచ దేశాల్లో కరోనా సృష్టించిన కల్లోలం తర్వాత మళ్లీ ఈకొత్తపేరు ఇపుడు గడగడలాడిస్తోంది. ఏరోగం ఎంత విధ్వంసంచేస్తుందోనని హడలెత్తిపోతున్నారు. ఈ క్రమంలోనే ప్రస్తుతం జిబిఎస్ వ్యాప్తి ఆందోళన కలిగిస్తోంది మహారాష్ట్రలో ఈ జిబిఎస కేసులు క్రమంగా పెరుగుతున్నాయి. ఇప్పట వరకూ రాష్ట్రంలో 192 గులియన్ బారే సింద్రోమ్ అనుమానిత కేసులు నమోదు అయ్యాయి. వాగిలో 167 కేసులు నిర్ధారణ అయినట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఇక ఈ వైరస్ కారణంగా ఏడు మరణాలు కూడా నమోదయ్యాయి. అందులో ఒకరు జిబిఎస్ కారణంగానే మరణించినట్లు నిర్ధారణ అయింది. మిగిలిన ఆరు కేసులపై అనుమానాలు ఉన్నా యని అధికారులు చెపుతున్నారు. 167 కేసుల్లో పూణె కార్పొరేషన్‌పరిధిలో 39, ఇతర గ్రామాల నుంచి 91 పింప్రిచింద్వాడ్ మున్సిపల్ కార్పొ రేషన్ నుంచి 29, పూణె గ్రామీణప్రాంతంలో 25, ఇతర జిల్లాలనుంచి 8 కేసులు రికార్డ య్యాయి. ప్రస్తుతం 48మంది రోగులు ఐసి యులో చికిత్సపొందుతున్నారు. వారిలో 21 మంది వెంటిలేటర్లపై ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఇక చికిత్స అనంతరం సుమారు 91 మంది బాధితులు ఆసుపత్రులనుంచి డిశ్చార్జి అయినట్లు వెల్లడించారు. కేసులు పెరుగుతున్న నేపథ్యంలో మహారాష్ట్రప్రభుత్వం చర్యలు చేపట్టింది. ప్రభావితప్రాంతాల్లో నిఘాను పెంచి నివారణచర్యలు వేగవంతంచేసింది. పూణె కార్పొరేషన్, సింహగడ్ రోడ్డు లోని నాందేడ్ గ్రామం, ధయారి పరిసర ప్రాంతాల్లో 30 ప్రైవేటు నీటిసరఫరా ప్లాంట్లను సీజ్‌చేసింది. జిబిఎస్ వ్యక్తి రోగనిరోధక వ్యవస్థపై తీవ్ర స్థాయిలో దాడిచేస్తుంది. తద్వారా నాడీవ్యవస్థన ప్రభావితంచేస్తుంది. అందుకే దీన్ని ఆటో ఇమ్యూన్ సింద్రోమ్ అని అంటారు. వీటివల్ల బాధితుడిలోని నరాలు కండరాలు బలహీనంగా మారతాయి. వైరల్ బ్యాక్టీరియల్ ఇన్‌ఫెక్షన్లు సోకినవారు అలాంటి సమయంలో ఈ గులియన్ బారే సింద్రోమ్ బారినపడే ప్రమాదం ఉంది.

దీనివల్ల రోగి నాడీవ్యవస్థ నిర్వీర్యం అవుతుంది. పాదాలనుంచి మొదలై పైవరకూ ఈ సింద్రోమ్ పాకుతుంది. కాళ్లనుంచి శరీరంలోని ఒక్కోభాగం కదలిక లేకుండాపోతుంది. కండరాలు బలహీన మవుతాయి. భరించలేని నొప్పితో బాధపడ తారు. విపరీతమైన నిస్సత్తువ ఆవహిస్తుంది. ఎక్కువగా పురుషుల్లోనే ఈ సింద్రోమ్ కనిపి స్తుంది. అన్ని వయసులవారికి ఈ జిబిఎస్ ముప్పు పొంచి ఉంటుంది.

ప్రధానమైన లక్షణం అత్యంత నీరసంగా ఉంటుందని ఎన్ఐఎన్‌డిఎస్ సంస్థ ప్రకటిం చింది. తొలిదశలో మెట్లెక్కుతున్నా, నడుస్తున్నా కూడా విపరీతమైన నీరసం రావడాన్ని తొలిలక్షణంగా భావించవచ్చని వైద్యనిపుణులు చెపుతున్నారు.



## డబుల్‌ఇంజన్ సర్కారు డబుల్ తప్పిదాలే!

### యుపి తొక్కిసలాటపై ఎస్పీ చీఫ్ అఖిలేష్ యాదవ్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11:** మహాకుంభ్ నిర్వహణలో యాజమాన్య లోపాలు అనేకం ఉన్నాయని, ఇప్పటికీ ఎంతమంది తొక్కిసలాటలో చనిపో యారన్న తుది గణాంకాలను విడుదలచేయలేక పోతోందని యుపి ప్రభుత్వంపై అఖిలేష్ యాదవ్ మండిపడ్డారు. డిజిటల్ వ్యవస్థలను అమలుచేస్తున్నామన్న ప్రభుత్వం తన సాంకేతి కతతో ఎంతమంది చనిపోయారో కూడా గుర్తించ లేకపోయిందని, ఎంతోభారీ ఎత్తున డిజిటైజేషన్ సాయంతో ప్రచారం చేసుకున్నదని తీరా వాస్త వాల్లోకి వెళ్లితే సమాచార లోపం కనిపిస్తోందని కన్నౌజ్ ఎంపి అఖిలేష్ అన్నారు. డబుల్ ఇంజన్ ప్రభుత్వం డబుల్ తప్పిదాలు చేస్తోందని ఎద్దేవాచేసారు. కుంభ్‌లో మొదటిసారిగా భక్తులు 300 కిలోమీటర్లమేర ట్రాఫిక్ జామ్‌లో చిక్కుకు పోయారని సరిహద్దులు సీల్‌చేసారని, ఇదేనా వికసిత్ భారత్ అంటే అని ఆయన తీవ్రంగా ప్రశ్నించారు. కనీసం ట్రాఫిక్‌ను కూడా సరిచేయ లేని పరిస్థితుల్లో ప్రభుత్వం ఉందని భూమిపైనే ఏమీ చేయలేని ప్రభుత్వం ఇక చంద్రునిపై ఏంచేస్తుందని అఖిలేష్ ఎద్దేవాచేసారు. ఇపుడు ఆ డ్రోన్లు ఎక్కడ ఉన్నాయని డిజిటైజేషన్‌గురించి పెద్దఎత్తున ప్రచారంచేసుకుంటున్నామని, మహాకుంభ్‌లో ఆచూకీ గల్లంతయినవారు, చని పోయిన వారి తుదిగణాంకాలు కూడా విడుదల చేయలేని అదునాతన సాంకేతిక వ్యవస్థలో మనం ఉన్నామా అంటూ ఆయన మండి పడ్డారు. యుపిలో డబుల్ ఇంజన్‌ప్రభుత్వం ఉందని చెప్పుకుంటున్నారని, అయితే ఈ డబుల్ ఇంజన్ ప్రభుత్వం డబుల్ తప్పిదాలు చేయడంలో ఆరితేరిపోయిందని అన్నారు. ప్రతి12 ఏళ్లకోసారి ఈ మెగా కార్యక్రమం జరుగుతున్నదని, అలాంటప్పుడు ముందుగానే ఎందుకు జాగ్రత్తలు ప్రణాళికలు తీసుకోలేదని, 45 రోజుల పాటుజరిగే ఈ వేడుకను ఇలాగేనా నిర్వహించడం అని లోక్‌సభలో అఖిలేష్ ప్రశ్నిం చారు. ప్రభుత్వ గణాంకాల ప్రకారం 44 కోట్ల మంది భక్తులు త్రివేణి సంగమంలో స్నానమాచ రించినట్లు చెపుతున్నారని మరిన్ని భద్రతా చర్యలు చేపట్టని పరిస్థితుల్లో మరింతగా ప్రమాదాలు జరుగుతాయని యుపి ప్రభుత్వం ఇందుకు జవాబుదారి కావాలని అన్నారు.

## రూ.72కోట్ల ఆస్తి రాసిచ్చిన సంజయ్‌దత్ వీరాభిమాని

**ముంబయి, ఫిబ్రవరి 11:** సినీ హీరోలకు విపరీత మైన ఫాలోయింగ్ ఉంటుందన్నది మనందరికీ తెలిసిందే. అభిమాన హీరోలకోసం చావకొట్టు కోడంకూడా చూస్తున్నాం. కొందరు అభిమా నులు ప్రాణాలు సైతం పోగొట్టుకుంటున్న సంగతి తెలిసిందే. కానీ తాను అభిమానించే హీరోకు ఏకంగా కోట్ల రూపాయల విలువైన ఆస్తులను రాసివ్వడం ఎప్పుడూ లేదు. కానీ ఇది వాస్తవమే. ముంబయికిచెందిన నిషా పాటిల్‌కు బాలివుడ్ హీరో సంజయ్‌దత్ అంటే విపరీత మైన అభిమానం. ఆయన ప్రతిసినిమా లెక్కలే నన్ని సార్లుచూసింది. ఇటీవలే ఆమె కన్ను మూసింది. ఆమె వయసు 62 ఏళ్లుకాగా ఆమె పేరిట సుమారు 72 కోట్లరూపాయల విలువైన ఆస్తులున్నాయి. తనకు చివరిరోజులు దగ్గరపడు తున్నాయనే విషయం గ్రహించిన నిషా పాటిల్ 2018లోనే తన ఆస్తి బ్యాంకు అకౌంట్లలో ఉన్న డబ్బు సంజయ్‌దత్‌కు చెందేలా వీలునామా రాయించింది. ఆమె చనిపోయిన తర్వాత ఆమె వీలునామా దస్తావేజులు సంజయ్‌దత్ ఇంటికి వచ్చాయి. సంజయ్‌దత్ ఒక్కసారిగా షాక్‌కకు దురయ్యాడు. పరిచయంలేని వ్యక్తి ఆస్తిరాసివ్వడంచూసి చలించిపోయారు. అయితే ఆ ఆస్తిని సంజయ్‌దత్ తీసుకోలేదు. ఆ ఆస్తి తిరిగి ఆమె కుటుంబానికి చెందేలా చూడాలని తన లీగల్‌టీమ్‌కు సూచించారు.

## పంజాబ్‌లో నాయకత్వ మార్పిడి తప్పదా!



### ఆప్ ఎమ్మెల్యేలతో కేజ్రివాల్ సమావేశం

**అమృత్‌సర్,ఫిబ్రవరి 11:** ఢిల్లీఎన్నికల ఫలితాలతో పొరుగుననే ఉన్న పంజాబ్ అప్రమత్తం అయింది. పంజాబ్‌లో ఎట్టిపరిస్థితుల్లో అయినా సరే బిజెపి ఆప్ ప్రభుత్వాన్ని కూలగొడుతుందన్న భయాలు ఆపార్టీలోపెరిగాయి. దీనితో ఇపుడు కేజ్రీవాల్ ఆప్ ఎమ్మెల్యేలతో సమావేశం అయ్యారు. ఢిల్లీలోని కపుర్తలా హౌస్‌లో జరిగిన ఈ సమావేశం పలువురి దృష్టిని ఆకర్షించింది. పంజాబ్ ఆప్ ఎమ్మెల్యేలతో కేజ్రివాల్ ఎందుకు సమావేశం అయ్యారన్న అంశాలపై ఎక్కువ ఊహాగానాలు జరిగాయి. పంజాబ్ సిఎం భగవంత్‌సింగ్ మాన్ స్థానంలో కొత్త వ్యక్తిని సిఎంగా నియమించబోతున్నారన్న ప్రచారం జరిగింది. ముఖ్యంగా రాజౌరి గార్డెన్‌నియోజకవర్గంనుంచి ఎన్నికైన ఎమ్మెల్యే మంజిందర్‌సింగ్ సిర్సా ఆప్ సమావేశంపై కీలక వ్యాఖ్యలుచేసారు. పంజాబ్‌లో మాదకద్రవ్యాలు నియంత్రించడంలోను, ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లుగా నెలనెలా ప్రతి మహిళకు వెయ్యి రూపాయలు అందచేయడంలో ఆప్ సర్కారు విఫలం అయిందని, ఈవైఫల్యాలన్నింటినీ భగవంత్‌మాన్‌పై నెట్టేసి ఆయనను పదవీచ్యుతుడిని చేయాలని కేజ్రివాల్ భావిస్తున్నట్లు ఆరోపించారు. భగవంత్‌మాన్‌ను గద్దెదించి సిఎం పీఠంపై కూర్చోవాలనేది కేజ్రివాల్ ఉపాయంగా ఉందన్నారు.


సమావేశం తర్వాత బయటికి వచ్చిన పంజాబ్ సింగ్ భగవంత్‌మాన్‌ను సిర్సా కామెంట్స్‌పై ప్రశ్నించగా ఆయన బిగ్గరగా నవ్వారు. తర్వాత మాట్లాడుతూ బిజెపి వారికి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుకోనీయండి అన్నారు. పంజాబ్‌లో అర్హులైన ప్రతి మహిళకు రూ.1000 అందుకోబోతోందని అన్నారు. పంజాబ్‌లో 20 మంది ఎమ్మెల్యేలు తమతో టచ్‌లో ఉన్నారని ఆ రాష్ట్ర కాంగ్రెస్‌నేత ప్రతాప్‌సింగ్ బజ్వాచేసిన వ్యాఖ్యలపైనా భగవంత్‌మాన్ స్పందించారు. కాంగ్రెస్‌నేత ప్రతాప్‌సింగ్ బజ్వా తనతో 20 మంది ఆప్ ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారని గతమూడేళ్లుగా చెపుతున్నారని, ముందుగా ఆయన ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ వరుసగా మూడోసారి ఎన్ని సీట్లు గెలిచిందో లెక్కపెట్టుకోవాలని ఎద్దేవాచేసారు. ఢిల్లీలో వరుసగా 15 ఏళ్ల అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ వరుసగా గత మూడు అసెంబ్లీ ఎన్నికల్లోఒక్క ఎమ్మెల్యే సీటుకూడా గెలుచుకోలేక పోయిందని, ఈసారి ఓటుషేరుమాత్రం పెంచుకోగలిగిందని కాంగ్రెస్ పార్టీ ఎట్టకేలకు గుర్తించిందన్నారు. అయితే స్వయంగా తనసోదరుడు బిజెపిలో చేరితేనే బజ్వా ఆపలేకపోయారిన ఆప్ ఎమ్మెల్యేల గురించి ఆలోచిస్తున్నారని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఒకపార్టీలో ఇలాంటి సమావేశాలు స్వసాధారణమని తాము భవిష్యత్తు కార్యాచరణపై చర్చించనున్నామని ఆప్‌నేతలు వెల్లడించారు. ఇందులో కొత్తేమీ లేదన్నారు.

## అఖనూర్ సెక్టార్‌లో మందుపాతర పేలుడు

### ఇద్దరుసైనికులు మృతి, మరొకరికి తీవ్రగాయాలు

**జమ్ము, ఫిబ్రవరి 11:** జమ్ముకాశ్మీర్‌లో ఉగ్రవాదులు అమర్చిన మందుపాతరకు ఇద్దరు సైనికులు మృతిచెందారు. మరోసైనికుడు తీవ్ర గాయాలపాలయ్యారు. అఖనూర్ సెక్టార్‌లో మంగళవారం సైనికదళాలు సరిహద్దు వెంబడి గస్తీ నిర్వహిస్తుండగా మధ్యాహ్నం 3.30 గంటలసమయంలో ఈ బాంబు పేలి నట్లు ఆర్మీ ఒకప్రకటనలో తెలిపింది. పేలుడుతో తీవ్ర గాయాలపాలయిన సైనికులను స్థానిక ఆసుపత్రికి తరలించారు. ఈ క్రమంలో ఓ కెప్టెన్ మరో సైనికుడు చికిత్సపొందుతూ మృతిచెందారు. మరో సైనికుడిచికిత్సకోసం గగనమార్గంలో ఆర్మీ ఆసుపత్రికి తరలించినట్లు ఆర్మీ వర్గాలు తెలిపాయి. ఈ ఘటన తర్వాతసైన్యం ఆప్రాంతంలో అదనపు దళాలను మోహరించింది. ఎల్వోసీ వెంబడి తనిఖీలు తీవ్రతరంచేసింది. పేలుడుఘటన గురించి జమ్ములోని వైట్‌నైట్ కోర్‌యూనిట్ ఎక్స్‌వేదికగా వెల్లడించింది. ప్రాణ త్యాగం చేసిన సైనికులకు ఆర్మీ వందనాలు అని పోస్టుచేసింది.

## ఉక్రెయిన్ ఏదో ఒకరోజు రష్యాలో కలిసిపోవచ్చు!



### అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్

**వాషింగ్టన్, ఫిబ్రవరి 11:** రష్యా–ఉక్రెయిన్‌ల మధ్య యుద్ధాన్ని ఆపేస్తానని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇప్పటికే పలుమార్లు పేర్కొన్న సంగతి విదితమే. ఈ క్రమంలో ఉక్రెయిన్ ఏదో ఒకరోజు రష్యాలో భాగం కావచ్చు.. కాకపోవచ్చు అని పేర్కొన్నారు. ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈవ్యాఖ్యలుచేశారు. 'వారు (రష్యా-ఉక్రెయిన్‌లను ఉద్దేశిస్తూ) ఒప్పందం చేసుకోవచ్చు. చేసుకోకపోవచ్చు. ఉక్రెయిన్‌లు రష్యన్‌లు కావొచ్చు.. కాకపోవచ్చు' అని ట్రంప్ వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ఉక్రెయిన్‌తో 500 మిలియన్ డాలర్ల డీల్‌తోపాటు అరుదైన ఖనిజాల వినియోగం అంశాన్ని ఆయన పునరుద్ఘాటించారు. ఈ పోరాటాన్ని ఆపేం దుకు ప్రయత్నిస్తున్న తన రాయబారి కీత్ కెల్లాగ్‌ను త్వరలో కీవ్‌కు పంప నున్నట్లు ఆయన వెల్లడించారు. ఇక, అమెరికా ఉపాధ్యక్షుడు జెడి వాన్స్ వచ్చేవారం మ్యానిచ్‌లో జెలెన్‌స్కీతో భేటీ అవుతారని అక్కడి అధికారి తెలిపారు. దాదాపు మూడేళ్లుగా ఉక్రెయిన్–రష్యాల మధ్య యుద్ధం కొనసా గుతుంది. అయినా ఎక్కడా ముగింపు ఛాయలు కనిపించడం లేదు. ఈ క్రమంలో అధికారంలోకివచ్చిన ట్రంప్.. తాను యుద్ధాన్ని ఆపేస్తానని పలు మార్లు పేర్కొన్నారు. అందులో భాగంగా ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ, రష్యా అధ్యక్షుడు పుతిన్‌లు శాంతిచర్చలకు రావాలని పిలుపునిచ్చారు. రష్యా చర్చలకు వచ్చేందుకు నిరాకరిస్తే.. ఆంక్షలు విధిస్తానంటూ హెచ్చరికలు సైతం చేశారు.

ఇదిలా ఉండగా.. ఇటీవల పుతిన్‌తో తాను ఫోన్‌లో మాట్లాడానని ట్రంప్ స్వయంగా తెలిపారు. యుద్ధం కారణంగా అమాయక ప్రజలు చనిపోవడం ఆపాలని పుతిన్ కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు. మరోవైపు.. ఉక్రెయిన్‌కు అమెరికా చేస్తున్న సాయానికి.. 500 మిలియన్ డాలర్ల డీల్‌ను ప్రతిపాదించగా, దీనికి వారు సైతం అంగీకరించారన్నారు. ఈ డీల్‌లో భాగంగా కీవ్ అధీనంలోని అరుదైన ఖనిజాలను అమెరికాకు ఇవ్వాల్సి ఉంటుంది. వీటితోపాటు గ్యాస్‌ను కూడా సరఫరా చేయాల్సి వస్తుంది. తమకు ఖనిజాలు లభిస్తే.. ఆ దేశానికి అవసరమైన వాటిని అంది స్తామన్నారు.

## కవ్వింపు చర్యలతో తీవ్ర సైనిక ఘర్షణ!



### అమెరికాకు ఉత్తరకొరియా హెచ్చరిక


**ప్యాంగ్‌యాంగ్, ఫిబ్రవరి 11:** కొరియా ద్వీపకల్పంలో తీవ్ర ఉద్రిక్తతలకు కారణమయ్యేలా అమెరికా వ్యవహరిస్తోందని ఉత్తర కొరియా తీవ్రస్థాయిలో ఆరోపించింది. దక్షిణ కొరియాలో బూసాన్ రేవులో అమెరికా అణ్వాయుధ జలాంతర్గామిని నిలపడం అత్యంత ప్రమాదకరమని పేర్కొంది. తమ జాతీయ భద్రతకు వాషింగ్టన్ తీవ్రమైన ముప్పుగా కనిపిస్తోందని ప్యాంగ్ యాంగ్ ఆరోపించింది. ఈ మేరకు కెసిఎన్ఎ న్యూస్ ఏజెన్సీ ఉత్తర కొరియా రక్షణ మంత్రిత్వ శాఖ ప్రకటనను ప్రచురించింది.

'ఘర్షణ కోసం అమెరికా బలమైన ఉన్మాదానికి ఇది అద్దం పడుతోంది. వాషింగ్టన్ ప్రమాదకర కవ్వింపు చర్యలతో మేము ఆందోళన చెందుతున్నాం. ఇది కొరియా ద్వీపకల్పం చుట్టుపక్కల తీవ్రమైన సైనిక ఘర్షణకు దారితీయొచ్చు. కవ్వించేవారిపై చర్యలు తీసుకొనే మా చట్టబద్ధమైన హక్కును కచ్చితంగా వాడుకొంటాము' అని ఉత్తర కొరియా రక్షణ శాఖ ఆ ప్రకటనలో పేర్కొంది. అమెరికా గుడ్డిగా తన బలాన్ని నమ్ముకొంటోందని వ్యాఖ్యానించింది.

అమెరికాకు చెందిన యుఎస్‌ఎస్ అలెగ్జాండ్రియా జలాంతర్గామిని బుసాన్ పోర్టులో నిలిపారు. ఇందులోని సిబ్బందికి అవసరమైన నిత్యావసరాలను సరఫరా చేసేందుకు ఈ నిర్ణయం తీసుకొన్నారు. ఈ విషయాన్ని దక్షిణకొరియాకూడా ధ్రువీకరించింది. కాకపోతే.. ఈ జలాంతర్గామి రాకతో.. దక్షిణ కొరియా, అమెరికా నౌకాదళాలు సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకునే అవ కాశం ఏర్పడుతుంది. అమెరికా పసిఫిక్ దళంలో యుఎస్‌ఎస్ అలెగ్జాండ్రియా అత్యంత కీలకమైంది. ఇది అత్యంత వేగంగా శత్రువుపై దాడి చేయగలదు. ఇందులో అమెరికాకు అత్యంత ఇష్టమైన తోమహాక్ క్షిపణులు ఉన్నాయి. మరోవైపు ఉత్తర కొరియా ప్రభుత్వ ప్రకటనపై సియోల్ స్పందించలేదు. కొరియా ద్వీపకల్పానికి అమెరికా–దక్షిణ కొరియాల సైనిక చర్యలు ప్రమాదకరమని ఆరోపించింది.

ఉత్తర కొరియా సరిహద్దుకు కేవలం 25 కిలోమీటర్ల దూరంలో వాషింగ్టన్–సియోల్ యుద్ధ విన్యాసాలు నిర్వహించాయి. దీనిపై ఆదివారం ప్యాంగ్ యాంగ్ స్పందిస్తూ.. ఇరు దేశాలు ఊహించని పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించింది.

## బలహీనంగా ఉంటే అంతర్జాతీయ క్రమబద్ధత, శాంతి అసాధ్యం



### రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్

**బెంగళూరు, ఫిబ్రవరి 11:** అభివృద్ధి చెందుతున్న ప్రపంచ భద్రత, వినూత్న విధానాలు, బలమైన భాగస్వామ్యాలకు దారితీస్తాయని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ పేర్కొన్నారు. ఏరో ఇండియా 2025లో భాగంగా బెంగళూరులో ఏర్పాటు చేసిన 'బ్రిడ్జ్' కాన్‌క్లేవ్‌లో పాల్గొన్న ఆయన రక్షణ సామర్థ్యాల గురించి మాట్లాడారు. 'నానాటికి ప్రపంచంలో సంఘర్షణలు పెరిగి పోతున్నాయి. భవిష్యత్తులో ఏం జరుగుతుందో తెలియడం లేదు. కొత్తగా ఆయుధీకరణ, అభి వృద్ధి చెందిన సాంకేతిక ఇలా ఎన్నో అంశాలు ప్రపంచాన్ని బలహీనపరుస్తున్నాయి. ప్రపంచ భద్రత వినూత్న విధానాలు, బలమైన భాగస్వా మ్యాలకు దారితీస్తుందని నా ప్రగాఢ విశ్వాసం. శాంతిని పునరుద్ధరించేందుకు భారత్ ఎప్పుడూ ప్రయత్నిస్తూనే ఉంటుంది' అని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. 'బలహీనంగా ఉంటే అంతర్జాతీయ క్రమబద్ధత, శాంతి సాధ్యం కాదు. కాబట్టి రక్షణ సామర్థ్యాలను పెంపొందించుకుంటున్నాం. మరింత మార్పును తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నాం. హిందూ మహాసముద్రం ప్రాంతంలో మేమంతా సాగర్ (సెక్యూరిటీ అండ్ గ్రోత్ ఫర్ ఆల్ ఇన్ ద రీజియన్) విధానాన్ని అనుసరి స్తున్నాం. మారిటైం సెక్యూరిటీ, ఆర్థికవృద్ధి, బ్లూ ఎకానమీపై దృష్టి సారించాం. మా నిబద్ధతకు బ్రిడ్జ్ ఓ ఉదాహరణ. ప్రస్తుతం రక్షణ రంగంలో అభివృద్ధి, పరిశోధనలకు భారత్ గ్లోబల్ హాబ్‌గా మారడం శుభపరిణామం. ఇది మన సామర్థ్యాలకు, ఆకాంక్షలకు నిదర్శనం' అని ఆయన పేర్కొన్నారు.

## డాలరు వర్సెస్ రూపాయి

### 3.3శాతం తరుగుదల

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11:** డాలరుతో రూపాయి మారకం విలువలు మరింత క్షీణించాయి. మంగళవారం కరెన్సీ మార్కెట్‌లో భారీగా తగ్గుదల కనిపించింది. లోక్‌సభలో సభ్యులు వేసిన ప్రశ్నలపై ఆర్థికశాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి లిఖితపూర్వకంగా సమాధానం ఇస్తూ గత ఏడాది అక్టోబరునుంచి 2025 జనవరి వరకూ 3.3శాతం క్షీణించిందని వివరించారు. కొన్ని ఆసియా కరెన్సీలకంటే తక్కువగా కూడా ఉందని మంత్రి వివరించారు. 2024 కేలండర్ సంవత్సరంలో చివరి త్రైమాసికం ప్రారంభంనుంచి కూడా ఇతర ఆసియా కరెన్సీలతోపాటు రూపాయి కూడా క్షీణిస్తోందని అమెరికా డాలర్ మరింత పటిష్టపడిందని ఆయన అన్నారు. ఇందుకు అమెరికా ఎన్నికలు కూడా ఒక కారణం అయిందని ఆయన అన్నారు.

అక్టోబరు ఒకటి నుంచి ఈ ఏడాది జనవరి నెలాఖరు వరకూ డాలర్ సూచీ ఏడుశాతం పెరిగిందని, ఇతర మేజర్ ఆసియా కరెన్సీలన్నింటికంటే డాలర్ పటిష్టంగా ఉందని ఆయన వివరించారు. ఇక భారత రూపాయి ఈ కాలంలోనే 3.3శాతం క్షీణించిందని దక్షిణకొరియా వన్, ఇండోనేసియా రూపాయిలు కూడా 8.1శాతం, 6.9శాతం చొప్పున క్షీణించాయన్నారు. ఇక అన్ని జి10 దేశాల కరెన్సీలు కూడా డాలరుతో బేరీజువేస్తే క్షీణించాయన్నారు. ఆరుశాతం కంటే ఎక్కువ క్షీణించినట్లుచెప్పారు. యూరో, బ్రిటన్ పౌండ్లతోపోలిస్తే 6.7శాతం 7.2శాతం చొప్పున క్షీణించాయని పంకజ్‌చౌదరి వివరించారు.



అమెరికా, భారత్‌లమధ్య వడ్డీరేట్లలో తేడాలుండటం కూడా రూపాయి ఒత్తిడి గురికావడానికి మరింతకారణం అని చెపుతున్నారు. అమెరికా పదేళ్ల బాండ్ల రాబడులు 74 బేసిస్ పాయింట్లకు మించాయి. భారత పదేళ్ల బాండ్లరాబడులు మాత్రం స్థిరంగానే కొనసాగుతున్నట్లు ఆర్థిక శాఖమంత్రి చెప్పారు. విదేశీ పోర్టుఫోలియో ఇన్వెస్టర్లు సుమారు 20 బిలియన్ డాలర్లవరకూ భారత మార్కెట్లనుంచి విత్‌డ్రాచేసుకున్నారు గత ఏడాది అక్టోబరునుంచి ఈ ఏడాది జనవరివరకూ 20 బిలియన్ డాలర్లు వెనక్కిపోయినట్లు తేలింది. ఇక భారత వాణిజ్యలోటు కూడా 31.8 బిలియన్ డాలర్లుగా ఉంది. ఇక పిఎంజన్‌ధన్ యోజన ఖాతాలు 21.17శాతంగా భారత్‌లో ఉన్నాయన్నారు. కొవిడ్19 తర్వాతనుంచి కూడా భారత జిడిపి క్రమేపీ పెరుగుతూ వస్తోందని చెప్పారు. ఇక పన్నులు జిడిపి నిష్పత్తిపై మాట్లా డుతూ కొవిడ్ తర్వాత చేపట్టిన నిర్మాణాత్మక సంస్కరణలు అమలుచేయడంతో ప్రభావం కనిపించలేదని, పన్నురేట్లను క్రమబద్ధీకరించామన్నారు.



మంగళవారం సచివాలయంలో సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహిస్తున్న మంత్రి కొండా సురేఖ

# మహాశివరాత్రికి విస్తృత ఏర్పాట్లు చేయండి

**ఉత్సవాలపై అధికారులతో మంత్రి కొండా సురేఖ సమీక్ష**

**హైదరాబాద్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** మహాశివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని రాష్ట్రంలోని అన్ని శివాలయాల్లో విస్తృత ఏర్పాట్లు చేయాలని దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం సంబంధిత అధికారులతో సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. భక్తుల తాకిడి అధికంగా ఉండే వేములవాడ, కాళేశ్వరం, భద్రకాళి దేవస్థానాల్లో తాము చేసిన ఏర్పాట్లను అధికారులు మంత్రికి వివరించారు. గత యేడాది నిర్వహించిన ఉత్సవాల అనుభవం ఆధారంగా ఈ సంవత్సరం కూడా తగుఏర్పాట్లు చేయాలని మంత్రి వారికి సూచించారు. ప్రధానంగా క్యూ మేనేజ్‌మెంట్, మంచి నీటి వసతి, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, వాహనాల పార్కింగ్, ఆరుబయట విద్యుత్ దీపాల అలంకరణ, చలువ పం దిళ్ల ఏర్పాటు, తాత్కాలిక మరుగుదొడ్ల ఏర్పాటు తదితర ఏర్పాట్లకు సంబం ధించిన పూర్తి వివరాలను మంత్రి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ ఉత్సవాలకు పెద్దసంఖ్యలో భక్తులు రానున్న నేపథ్యంలో ఆయా జిల్లా యం త్రాంగం సహాయంతో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగుచర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా పోలీసు శాఖ సమన్వయంతో ట్రాఫిక్ నియంత్రణకు తగుచర్యలు చేపట్టాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో దేవాదాయ శాఖ ముఖ్యకార్యదర్శి శైలజారామయ్యర్, కమిషనర్ శ్రీధర్, అడిషనల్ కమిషనర్ కృష్ణవేణి, వరంగల్ డీసీ సంధ్యారాణి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# డిగ్రీ అధ్యాపకుల పదవీవిరమణ వయస్సు 65 యేళ్లకు పెంచాలి

**ఉన్నత విద్యామండలి ఛైర్మన్‌కు టిజిసిటిఎ విజ్ఞప్తి**

**హైదరాబాద్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో లెక్చరర్ల పదవీ విరమణ వయస్సును 65 ఏళ్లకు పెంచాలని తెలంగాణ కాలేజ్ టీచర్స్ అసోసియేషన్(టీజీసీటీఏ) డిమాండ్ చేసింది. ఈ మేరకు సంఘం నేతలు మంగళవారం ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ వి బాలకిష్టారెడ్డికి వినతిపత్రం సమర్పించారు. యూజీసీ 7వ స్కేల్ తీసు కుంటున్న డిగ్రీ అధ్యాపకులకు కూడా యూనివర్సిటీ అధ్యాపకులతో సమానంగా పదవీ విరమణ వయస్సును 65 సంవత్సరాలకు పెంచాలని సంఘం అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఈ బ్రిజేష్ కోరారు. రాష్ట్రంలో డిగ్రీ అడ్మిషన్ల కొరకు నిర్వహిస్తున్న ఆన్‌లైన్ అడ్మిషన్ సర్వీస్ దోస్త్‌ను కొనసాగించాలని కోరారు. డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సంఘ అధ్యక్షులు సంఘీ రమేష్, ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్‌తోపాటు తమ సంఘం నాయకులు ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ దృష్టికి ఈ సమస్యలను తీసుకొచ్చినట్లు వారు తెలిపారు. రాష్ట్రంలో ఉన్న డిగ్రీ కళాశాలల బలోపేతానికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో అడ్మిషన్ల సంఖ్య పెంచడానికి తాము కృషి చేస్తామన్నారు. ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు.

# ఎపి ఎస్సీ, ఎస్టీ, బిసి కులపత్రాలు చెల్లవు

**మెడికల్ అడ్మిషన్లకు పనిచేయవన్న హైకోర్టు**

**హైదరాబాద్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జారీచేసిన కుల ధ్రువీకరణ పత్రాలు తెలంగాణాలోని పీజీ మెడికల్ అడ్మిషన్లకు చెల్లబాటు కాదని హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. ఇక్కడ చేరాలంటే తెలంగాణ కుల ధ్రువీకరణ పత్రాలు సమర్పించాల్సి ఉందేనని, అటువంటి అభ్యర్థులకే రిజర్వేషన్లు వర్తిస్తాయని స్పష్టం చేసింది. ఏపీ ప్రభుత్వం జారీచేసిన ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రాల ద్వారా రిజర్వేషన్ క్యాటగిరీ కింద తన దరఖాస్తును అనుమతించేలా ఉత్తర్వులు ఇవ్వాలంటూ దాఖలైన పిటిషన్లపై ధర్మాసనం డిస్మిస్ చేసింది. రాష్ట్రానికి చెందిన నిర్దేశిత అధికారి జారీ చేసే ఎస్సీ, ఎస్టీ, బీసీ కుల ధ్రువీకరణ పత్రాలను సమర్పించిన అభ్యర్థులకే పీజీ మెడికల్ అడ్మి షన్లలో రిజర్వేషన్లు కల్పిస్తామన్న వైద్య విశ్వ విద్యాలయ చర్యను సమర్థించింది. ఆ నిబంధనను సవాలు చేస్తూ దాఖలైన పలు పిటిషన్లపై తాతాలిక ప్రధాన న్యా యమూర్తి జస్టిస్ సుజయ్పాల్, జస్టిస్ రేణుక యారాతో కూడిన ధర్మాసనం సుదీర్ఘంగా విచారణ జరిపింది. ఈ సందర్భంగా ప్రభుత్వ అడ్వకేట్ జనరల్ ఏ సుదర్శనరెడ్డి వాదనలు వినిపిస్తూ ఎపికి చెందిన ఎస్సీ వర్గాలు తెలంగాణలో రిజర్వేషన్లు కోరడం సరికాదని అన్నారు. ఎపి కుల ధ్రువీకరణ పత్రాన్ని తెలం గాణలో అమలు చేయాలని కోరడం చట్ట వ్యతిరేకమని తెలిపారు. రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ చట్టం షెడ్యూలు 5లో తెలంగాణలో ఏ కులాలు ఎస్సీలు, ఎస్టీలు, బీసీలుగా ఉన్నాయో స్పష్టంగా ఉందని చెప్పారు. ఆ మేరకు రిజర్వేషన్ల అమలు ఉంటుందన్నారు. ఎపీ ఇచ్చి న ధ్రువీకరణ పత్రాన్ని అనుమతిస్తే తెలంగాణ ఏర్పాటు లక్ష్యం నీరుగారుతుందని చెప్పారు. ఒక రాష్ట్రం లోని ఎస్సీలను మరో రాష్ట్రంలో ఎస్సీలుగా పరిగణించాలని లేదని స్పష్టం చేశారు. సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన తీర్పు ప్రకారం రాష్ట్రంలో తీసుకున్న కుల ధ్రువీకరణ పత్రమే చెల్లుబాటు అవుతుందని చెప్పారు. ఇతర రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీగా ఉన్న వారి పిల్లలు వలస రాష్ట్రంలో పుడితే వారి కులం అక్కడ షెడ్యూలులో లేకపోతే రిజర్వేషన్ క్లెయిం చేయడానికి వీల్లేదని తెలిపారు. ఇరుపక్షాల వాదనల విన్న ధర్మాసనం ఈ మేరకు తీర్పు వెలువరించింది.

# సింగరేణి, రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా సివిల్స్ అభ్యర్థులకు మాక్ ఇంటర్వ్యూలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** సింగరేణి సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం పథకం కింద సివిల్ సర్వీసెస్ మౌఖిక పరీక్షకు హాజరవుతున్న అభ్యర్థుల కోసం మాక్ ఇంటర్వ్యూలను నిర్వహించారు. హైదరాబాద్ సింగరేణి భవన్‌లో మంగళవారం ఇంటర్వ్యూలకు ఎంపికైన వారికి మాక్ ఇంటర్వ్యూలను నిర్వహించి వారిలో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించే ప్రయత్నం చేస్తోంది. ఇందుకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మార్గనిర్దేశంలో సీనియర్ అధికారుల నేతృత్వంలో నమూనా మౌఖిక పరీక్షలను నిర్వహిస్తున్నారు. అభ్యర్థుల నుంచి వస్తున్న విజ్ఞప్తుల మేరకు గత 15 రోజుల నుంచి ఆన్లైన్ పద్ధతిలో మాక్ ఇంటర్వ్యూలను నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం రాష్ట్ర ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్, ట్రాన్స్ కో సీఎండీ కృష్ణ భాస్కర్, ఎస్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ అలీ ఫారూఖీ, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్యానెల్‌లో మాక్ ఇంటర్వ్యూలు జరిగాయి. ప్యానెల్ సభ్యులు ఒక్కొక్క అభ్యర్థిని వివిధ అంశాలపై ప్రశ్నలు అడిగారు. అనంతరం తుది ఇంటర్వ్యూను ఎలా ఎదుర్కోవాలి అన్న అంశంపై పలు కీలకమైన సూచనలు చేశారు. ఆత్మ విశ్వాసంతో సిద్ధం కావాలని, సందేహాలను నివృత్తి చేయడానికి తాము ఎప్పుడూ సిద్ధంగా ఉంటామని భరోసా ఇచ్చారు. అభ్యర్థుల విజ్ఞప్తుల మేరకు రానున్న రోజుల్లో మరిన్ని మాక్ ఇంటర్వ్యూలు నిర్వహిస్తామన్నారు.

# నేటి నుంచే మేడారం మినీజాతర

**20 లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం**

**అన్ని ఏర్పాట్లు చేసిన అధికారులు**

**హైదరాబాద్ ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** నేటి నుంచి మేడారంలో జరగనున్న మినీమేడారం జాతరకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఆసియా ఖండం లోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరొందిన మేడారం సమ్మక్క, సారలమ్మ జాతరకు ములుగు జిల్లాలో జరిగే మేడారం మహాజాతరకు దేశ నలుమూలల నుంచే కాకుండా వివిధ దేశాల నుంచి కూడా భక్తులు తరలి వచ్చి కోర్కెలు తీర్చమని మొక్కులు చెల్లించుకుంటారు. అందుకే ఈ జాతరను తెలంగాణ కుంభమేళా అని కూడా పిలుస్తారు. ములుగు జిల్లాలోని తాడ్వాయి మండలంలోని మేడారం గ్రామంలో నిర్వహించే జాతర సమయంలో వనదేవతలు అయిన సమ్మక్క, సారలమ్మలను పూజించేందుకు కోట్లాది భక్తుల తరలివచ్చి మొక్కులు చెల్లించుకుంటారు. రెండేళ్లకు ఒకసారి నిర్వహించే ఈ మేడారం జాతర మధ్యలో యేడాది మినీమేడారం జాతరను నిర్వహిస్తుంటారు. 2024లో మేడారం జాతర పూర్తవ్వడంతో బుధవారం నుంచి శనివారం వరకు మినీ జాతర మేడారంలో జరనున్న నేపథ్యంలో నేటి నుంచి మినీజాతర ఘట్టం మొదలు కానుంది. మినీ జాతర నేపథ్యంలో ఈ నాలుగు రోజులు ములుగు జిల్లాలోని తాడ్వాయి మండలం సమ్మక్క పుట్టిన గ్రామమైన బయ్యక్కపేటలో జాతర నిర్వహించడంతోపాటు ఏటూరు నాగారం మండలం ఐలాపురం గ్రామంలోని గోవింద రావుపేట మండలంలోని ఫ్రూట్ పారంలోనూ సమ్మక్క సారలమ్మల జాతర నిర్వహిస్తారు. మినీజాతర పేరుతో జరిగే ఈ జాతర మహాజాతరకు భిన్నంగా జరుగుతుంది. సమ్మక్క సారలమ్మలను పూజారులు గద్దెలను శుద్ధిచేసి ప్రత్యేక పూజలు చేసి అమ్మవార్లను కొలిచే పండగను మినీజాతరగా పేర్కొంటారు. బుధవారం సారలమ్మ పండుగ నేపథ్యంలో కొండాయి లోని గోవింద రాజుల గుడిలో, పూనగ్నల్లలోని పగిడిద్దరాజులు గుడితోపాటు కన్నెపెల్లిలోని సారలమ్మ ఆలయాన్ని శుద్ధిచేసి పూజలు నిర్వహిస్తారు. అనంతరం పూజారులు మేడారం ఆలయానికి చేరుకుని సారలమ్మగద్దెను శుద్ధి చేసి ప్రత్యేక పూజలు చేస్తూ జాగరం చేస్తూ అమ్మవార్లను కొలుస్తారు. అక్కడే బుధవారం సారలమ్మ అమ్మవారి గద్దె, గురువారం సమ్మక్క గద్దెను శుద్ధిచేసి సమ్మక్క, సారలమ్మలకు భక్తులు మొక్కుల సమర్పించుకునేందుకు అనుమతులు ఇవ్వాలని కోరుతూ పూజలు నిర్వహిస్తారు. మేడారం మినీ జాతర నిర్వహిస్తున్న నేపథ్యంలో 20 లక్షలకుపైగా భక్తులు వచ్చే అవకాశం ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. దీంతో భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అధికారులు ఏర్పాట్లు చేశారు. జాతర ప్రాంగణంలో 24 గంటలు విద్యుత్ సరఫరా, వైద్యసేవలు, ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక క్యూలైన్లు, మేడారం పరిసర ప్రాంతాల్లో ప్రత్యేక పారిశుధ్య నిర్వహణతోపాటు శాంతిభద్రతల నిర్వహణ కోసం పోలీసు శాఖ దృష్టి సారించగా, హనుమకొండ బస్టాండ్ నుంచి నిరంతరం ఆర్టీసీ అధికారులు బస్సు సౌకర్యం కల్పిస్తున్నారు. శుక్రవారం సమ్మక్క దేవతను అధికారికంగా ఇద్దరు మంత్రులు కొండా సురేఖ, సీతక్క దర్శించుకోనున్న దృష్ట్యా కలెక్టర్ దివాకర్, ఎస్పీ శబరీష్ డీఎస్పీ రవీందర్ ఎండోమెంట్ ఇఒ రాజేందర్ వారి వెంట ఉంటారు.

# ప్రతి మహిళకు రూ.34,000 బాకీపడిన సర్కార్

**ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 11:** కాంగ్రెస్ పార్టీ మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే ప్రజాక్షేత్రంలో పోరాటాలు చేస్తామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత హెచ్చరించారు. మహిళా దినోత్సవంలోపు హామీల అమలుపై రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ ప్రకటించాలని చేయాలని అల్టిమేటం జారీ చేశారు. మంగళవారం నాడు తెలంగాణ జాగృతి మహిళా విభాగం కార్యకర్తలతో తన నివాసంలో ఎమ్మెల్సీ కవిత సమావేశమయ్యారు. మహిళలకు ఇచ్చిన హామీల పై ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకురావడం విషయంలో చర్చలు జరిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.. కేసీఆర్ పాలనలో మహిళలకు పెద్దపీట వేశామని, కానీ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మహిళలను చిన్నచూపు చూస్తున్నారని విమర్శించారు. మాయ మాటలు చెప్పి, అబద్ధపు హామీలు ఇచ్చి మహిళలను రేవంత్ రెడ్డి మోసం చేశారని విరుచుకుపడ్డారు. ప్రతి మహిళకు నెలకు 2500 చొప్పున డబ్బులు అందిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే 14 నెలలు గెలిచినా కూడా అమలు చేయకపోవడం దారుణం. 14 నెలల డబ్బు రూ. 34,000 కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు బాకీ పడింది. మహిళా దినోత్సవం లోపు ఈ హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కల్యాణ లక్ష్మీతో పాటు తులం బంగారం ఇస్తామన్న హామీ, ఆడపిల్లలందరికీ ఉచితంగా స్కూటీలు అందిస్తామన్న హామీలు ఏమయ్యాయని నిలదీశారు. మహిళలకు ఉచిత బస్సు పెట్టి మిగతా పథకాలను తుస్సుమనిపించారని ఎద్దేవా చేశారు. తాము మహిళలకు బస్సులో ఉచిత ప్రయాణాన్ని స్వాగతిస్తున్నామని, కానీ ప్రభుత్వం మరిన్ని బస్సులు పెంచి ప్రజా రవాణాను సులభతరం చేయాలని సూచించారు. కేవలం మహిళలనే కాకుండా అన్ని వర్గాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ద్రోహం చేశారని ధ్వజమెత్తారు. మహిళల పేరిట ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని చెప్పి ఇంతవరకు ఆ ప్రక్రియనే మొదలుపెట్టలేదని ఆరోపించారు.

# ఇళ్లకు సరిపడే ఇసుక అందుబాటులో ఉండేలా కార్యాచరణ



**రాష్ట్రంలో ఇసుక లబ్ధిని సమీక్షించేందుకు మైనింగ్ అధికారులతో సిఎస్ సమావేశం**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 11:** రాష్ట్రంలో ఇసుక లబ్ధిని సమీక్షించేందుకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మంగళవారం తెలంగాణ సచివాలయంలో మైనింగ్ (ఇసుక) అధికారులతో సమావేశమయ్యారు. అనంతరం భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, పెద్దపల్లి, మంచిర్యాల, కరీంనగర్ జిల్లాల కలెక్టర్లతో సి.ఎస్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. నిర్మాణంలో ఉన్న ఇళ్లకు సరిపడ ఇసుక అందుబాటులో ఉండేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ఆమె కలెక్టర్ల ను ఆదేశించారు. రెవెన్యూ, పోలీసు శాఖల అధికారులతో బృందాలను ఏర్పాటు చేసి ఇసుక రీచ్‌లు, స్టాక్ యార్డులను భౌతికంగా తనిఖీ చేయాలని కలెక్టర్లకు ఆమె సూచించారు. తనిఖీలు నిర్వహించే బృందాలలో ఆర్‌డిఓ, డిఎస్‌పి స్థాయి అధికారి ఉండాలన్నారు. అధికారులు స్టాక్‌యార్డులు, ఇసుక రీచ్‌ల ప్రవేశ, నిష్క్రమణ పాయింట్‌లతో పాటు అక్కడ అందుబాటులో ఉన్న సౌకర్యాలను కూడా తనిఖీ చేయాలన్నారు. రాష్ట్రంలోని ప్రధాన ఇసుక మార్కెట్లకు వెళ్లే రహదారులను గుర్తించాలని కలెక్టర్లను ఆదేశించారు. పోలీసు, రవాణా శాఖ అధికారులతో రోడ్డు పెట్రోలింగ్ లు నిర్వహించాలని, తనిఖీల కోసం సంబంధిత శాఖలతో జాయింట్ టీమ్‌ను ఏర్పాటు చేయాలని సీఎస్ సూచించారు. రీచ్‌లు, స్టాక్‌యార్డుల నుండి అనధికారికంగా ఇసుకను తరలించకుండా 24 గంటలు నిఘా ఏర్పాటు చేయాలన్నారు. ఇసుక అక్రమ రవాణాకు ఏమాత్రం అవకాశం లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అన్నారు. డిజిపి జితేందర్, ఇంటెలిజెన్స్ డిజి బి.శివధర్ రెడ్డి, ఎడిజిపి (లా ఆర్డర్) మహేష్ భగవత్, గనుల శాఖ ముఖ్య కార్యదర్శి ఎన్.శ్రీధర్, రవాణా శాఖ కమిషనర్ సురేంద్ర మోహన్, హైడ్రా కమిషనర్ ఎ.వి.రంగనాథ్, డిఎంజి శశాంక, టిజిఎండిసి ఎండి సుశీల్ కుమార్ ఇతర అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

# రావాల్సిన నిధులను ఇవ్వండి

**వెనుకబడిన జిల్లాలకు సహాయ నిధి**

**ఎపి బకాయిల ప్రస్తావన ..**

**కేంద్రానికి రాష్ట్రం విజ్ఞప్తి**

**హైదరాబాద్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** ఇటీవల పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన అంచనా బడ్జెట్‌లో కేంద్రం తెలంగాణకు మొండి చెయ్యి చూపించిన నేపథ్యంలో న్యాయపరంగా రావాల్సిన వాటికై ప్రయత్నాలు ఆరంభించింది. ఇందులో భాగంగా రాష్ట్రానికి రావాల్సిన నిధులను త్వరిత గతిన విడుదల చేయాలని కేంద్రానికి తెలంగాణ సర్కార్ విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలాసీతారామన్‌కు రాష్ట్ర ఆర్థిక శాఖ బృందం ఒక వినతిపత్రం సమర్పించింది. యూనియన్ బడ్జెట్‌లో రాష్ట్రానికి ఎలాంటి ప్రత్యేక ప్రాజెక్టులు కానీ, నిధులు కానీ కేటాయించిన పాపాన పోలేదు, ఇటీవల బడ్జెట్ లో ఏపీ, బీహార్ వంటి రాష్ట్రాలకు అనేక ప్రయోజనాలు చేకూర్చిన కేంద్రం తెలంగాణకు రావాల్సిన నిధుల్ని కూడా విడుదల చేయడం లేదని రాష్ట్ర ప్రభుత్వం అసంతృప్తితో ఉంది. సరిగా ఈ సమయంలోనే రాష్ట్ర బృందం కేంద్ర ఆర్థిక మంత్రితో భేటి కావడం, రాష్ట్రానికి రావాల్సిన నిధుల విషయంపై స్పష్టమైన సమాచారంతో లేఖలు అందించడం ప్రాధాన్యతను సంతరించుకుంది. రాష్ట్రానికి సంబంధించి వివిధ అంశాలు, విభాగాల్లో రాష్ట్రానికి రావాల్సిన నిధుల విషయమై త్వరగా అందించి ఆర్థిక భరోసా కల్పించాలని కోరింది. గతంలో వివిధ అంశాలకు సంబంధించి రాసిన లేఖలపై కూడా స్పందించ లేదనే విషయాన్ని కేంద్రం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిసింది. ఇక ఈ వినతి పత్రంలో రాష్ట్రంలోని వివిధ కార్పొరేషన్‌లు తదితర వాటి పునర్వ్యవస్థీకరణ చేపట్టాలని, ఇందుకు ఆర్థిక సంస్థలకు మార్గదర్శకాలు జారీ చేయాల్సిందిగా పేర్కొంది. అలాగే తెలంగాణ ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం చెల్లించాల్సిన రూ.408 కోట్లపై చిలుకు నిధులను త్వరగా తిరిగి చెల్లింపులు చేయాలని కోరింది. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం-2014, కేటగిరి 94(2) ప్రకారం వెనుకబడిన జిల్లాల ప్రత్యేక సహాయనిధిని త్వరగా విడుదల చేయాలని కోరింది. 2014-15 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కేంద్ర ప్రాయోజిత పథకాల నిధుల విడుదలలో జరిగిన కేటాయింపు పొరపాట్లను సరిచేయాలని విజ్ఞప్తి చేసింది. ఈ పొరబాటు కారణంగా తెలంగాణకు నష్టం కలుగుతుందని తెలిపింది. పునర్వ్యవస్థీకరణ చట్టం -2014 లోని విభాగం 56(2) ప్రకారం రూ.208.24 కోట్లు తిరిగి చెల్లించాలని, ఎపి పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ నుంచి తెలంగాణ పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్‌కు కేటాయించిన అదనపు బాధ్యత మేరకు రాష్ట్ర సంస్థకు రావాల్సిన నిధుల విషయమై చర్చ జరిగింది వారు తెలిపారు.

# జెఇఇ మెయిన్-2025 (సెషన్ 1)లో నారాయణ ఆల్‌టైమ్ రికార్డ్!

**300కు 300 మార్కులతోపాటు.. 100 పర్సంటైల్ సాధించిన నారాయణ విద్యార్థి బణిబ్రతమాజి**

**దేశవ్యాప్తంగా 14 మంది 100 పర్సంటైల్ సాధించగా వారిలో ఐదుగురు నారాయణ విద్యార్థులే**

**హైదరాబాద్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** మంగళవారం విడుదలైన జెఈఈ మెయిన్-2025 తొలి విడత ఫలితాలను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) వెల్లడించింది. యావత్ భారతదేశం నుండి మరి ఏ ఇతర విద్యాసంస్థ సాధించ నటువంటి అరుదైన ఘనతను నారాయణ తన పేరున లిఖించుకుంది. 300 మార్కులకు గాను 300 మార్కులతో 100 పర్సంటైల్లో నారాయణ విద్యార్థి బణి బ్రత మాజి ఆల్‌టైమ్ రికార్డుతో చరిత్ర సృష్టించాడు. అంతే కాకుండా ఆయుష్ సింఘాల్, కుషాగ్ర గుప్తా, విషద్ జైన్, శివిన్ వికాష్.. 100 పర్సంటైల్ సాధించి పూర్తి అధిపత్యం ప్రదర్శించారు. అదేవిధంగా దేశవ్యాప్తంగా 14 మంది విద్యార్థులు 100 పర్సంటైల్ సాధించగా వారిలో ఐదు మంది నారాయణ విద్యార్థులు కావటం గమనార్హం అని తెలిపారు. అలాగే 8 రాష్ట్రాల్లో (తెలంగాణ, కర్ణాటక, రాజస్థాన్, మహారాష్ట్ర, పంజాబ్, చత్తీస్‌ఘడ్, తమిళనాడు, గుజరాత్) స్టేట్ టాపర్స్ గా నిలిచారని నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్లు డాక్టర్ పి సింధూర నారాయణ, పి శరణి నారాయణ తెలియజేశారు. వీరిలో ఎక్కువ మంది నారాయణ స్కూల్స్ లో చదివిన విద్యార్థులే కావటం గమనార్హం. ఇలా ఎందరో విద్యార్థులు నారాయణలో చదివి తమ కలలను సాకారం చేసుకుంటున్నారని నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్లు తెలియజేశారు. ఆన్‌లైన్ ఎగ్జామ్స్ కోసం ప్రత్యేకంగా రూపుదిద్దిన ఎన్‌లెర్న్ యాప్ ద్వారానే ఈ విజయం సాధ్యపడిందని వివరించారు. జాతీయస్థాయిలో నిర్వహించబడే జెఈఈమెయిన్ పరీక్ష కొరకు నారాయణ అందిస్తున్న అనితరసాధ్యమైన శిక్షణ, రీసెర్చ్ ఓరియంటెడ్ ప్రోగ్రామ్స్, పటిష్ట ప్రణాళిక, స్టడీమెటీరియల్ మరియు నిబద్ధతతో కూడిన వారాంతపు పరీక్షల వల్లనే ఈ ఘనత సాధ్యమైందన్నారు. ఆన్‌లైన్ ఎగ్జామ్స్ కోసం ప్రత్యేకంగా ఎన్‌లెర్న్ యాప్‌ను రూపొందించటం జరిగిందన్నారు. దీని ద్వారానే ప్రాక్టీస్ మరియు అనాలసిస్ జరుగుతోందన్నారు. వీటి కోసం ప్రతి క్యాంపస్‌లో ప్రత్యేకంగా కంప్యూటర్ ల్యాబ్‌ను తీర్చిదిద్దినట్లు తెలిపారు. ఇంతటి ఘనవిజయం సాధించిన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, అధ్యాపక బృందానికి అభినందనలు తెలియజేశారు.

ప్రతిష్టాత్మక ఐఐటిలలో ప్రవేశం కొరకు నిర్వహించే జెఈఈ అడ్వాన్స్‌డ్ కొరకు కేవలం నారాయణ విద్యా సంస్థలకు చెందిన అత్యధిక శాతం విద్యార్థులు జెఈఈ మెయిన్ నుండి క్వాలిఫై కావటం గర్వంగా ఉందని వారు పత్రికా ముఖంగా తెలిపారు. అందుకే ఐఐటీకి కేరాఫ్ అడ్రస్ నారాయణే అని మరోసారి నిరూపించామన్నారు.




# డిమాండ్‌కు అనుగుణంగా సరఫరా

**విద్యుత్ అంతరాయం ఉండొద్దు: డిప్యూటీ సిఎం విక్రమార్క**




**హైదరాబాద్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** ఈ వేసవిలో ఎంత డిమాండ్ అయినా ఎక్కడా నిముషం పాటు కూడా అవాంతరం లేకుండా విద్యుత్ సరఫరా చేస్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఇందుకు అవసరమైన విద్యుత్‌ను అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. హైదరాబాద్ సచివాలయంలో మంగళవారం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ రానున్న వేసవిలో డిమాండ్ మేరకు విద్యుత్తును అందుబాటులోకి తెస్తామన్నారు. గత వేసవి డిమాండ్, వచ్చే వేసవిలో పెరిగే విద్యుత్ వినియోగాన్ని బేరీజు వేసుకుని అందుకు తగిన విధంగా చర్యలు చేపట్టాలని చెప్పారు. విద్యుత్ సరఫరా అనేది సున్నితమైన అంశం, నిత్యవసరం కూడా ఈ అంశాన్ని దృష్టిలో పెట్టుకొని నిరంతరం అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి స్పష్టం చేశారు. వేసవి ప్రణాళికపై అన్ని స్థాయిల్లో అధికారులు వెనువెంటనే సమావేశం నిర్వహించుకుని క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను ఎదుర్కొనేందుకు సన్నద్ధం కావాలన్నారు. విద్యుత్ శాఖలో లైన్మెన్ నుండి ఉన్నతాధికారుల వరకు ఒక కుటుంబంలో పనిచేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ఏ సమస్య వచ్చినా వెంటనే పై అధికారికి ఫోన్ చేయాలని వారు స్పందించని పక్షంలో ఆపై అధికారికి, అలా నాకు కూడా ఫోన్ చేయవచ్చని తెలిపారు. క్షేత్రస్థాయిలో కావలసిన వసతులు, సౌకర్యాలు కల్పించేందుకు సిద్ధంగా ఉన్నామని వెల్లడించారు. అలాగే హైదరాబాద్‌లో ఎమర్జెన్సీ వాహనాలతో అందిస్తున్న విద్యుత్ సేవలు గ్రామీణ ప్రాంతాలకు సైతం విస్తరించాలని చెప్పారు. అన్ని అనుమతులు ఇచ్చిన నేపథ్యంలో మార్చి నాటికి సబ్ స్టేషన్ల నిర్మాణం, ఇతర పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. గత మూడు సంవత్సరాలుగా సబ్ స్టేషన్ లపై పెరుగుతున్న లోడ్ భారం వివరాలను డిప్యూటీ సీఎం సమీక్షించారు. బాగా పని చేసే వారికి ప్రోత్సాహకంగా అవార్డులు సైతం ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. విద్యుత్ రంగంలో వస్తున్న మార్పులపై అధికారులు, సిబ్బందికి అవగాహన కల్పించాలని విజ్ఞప్తి చేశారు. విద్యుత్ సమస్యల పరిష్కారానికి ఏర్పాటుచేసిన డయల్ 1912 కు విస్తృతంగా ప్రచారం కల్పించాలన్నారు. ప్రతి వినియోగదారునికి తెలిసేలా వారి మొబైల్ నెంబర్‌కు 1912 ఎస్ఎంఎస్ చేయాలని, కరెంటు బిల్లు పైన సైతం 1912 సేవల గురించి ప్రచురించాలని పేర్కొన్నారు. ఈ విభాగాన్ని పటిష్టం చేసేందుకు సిబ్బంది సంఖ్య పెంచడం, సాంకేతికంగా అదనపు హంగులు కల్పించేందుకు అవసరమైన నిధులు కేటాయించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. స్టోర్స్ లో అందుబాటులో ఉన్న సామాగ్రి, రాబోయే రోజుల్లో డిమాండ్‌కు తగిన విధంగా చేసుకుంటున్న ఏర్పాట్లతో పాటు, గత ఏడాది వచ్చిన ఫిర్యాదులు తగ్గడానికి చేపట్టిన చర్యలను గూర్చి చర్చించారు. ఈ సమావేశంలో విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ట్రాన్స్కో సిఎండి కృష్ణ భాస్కర్, ఎస్పీడీసీఎల్ సిఎండి ముషారఫ్ అలీ తదితరులు పాల్గొన్నారు

# జెఇఇ మెయిన్-2025 సెషన్-1 ఫలితాల్లో శ్రీచైతన్య సంచలన రికార్డ్

**సబ్జెక్టుల వారీగా 100 పర్సంటైల్ సాధించిన విద్యార్థులు 42 మంది**

**మల్టిపుల్ సబ్జెక్టుల్లో 100 పర్సంటైల్ సాధించిన వారు ఎనమండుగురు**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, ఫిబ్రవరి 11:** ప్రాథమిక సమాచారం మేరకు ఎన్‌టిఏ విడుదల చేసిన జేఈఈ మెయిన్ సెషన్1 ఫలితాల్లో శ్రీచైతన్య విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించారు. ఈసారి శ్రీచైతన్య విద్యాసంస్థలు జేఈఈ 2025లో సంచలనం సృష్టించాయి. మ్యాథ్స్, ఫిజిక్స్, కెమెస్ట్రీ సబ్జెక్టుల్లో అత్యధికంగా 42 మంది శ్రీచైతన్య విద్యార్థులు 100 పర్సంటైల్ సాధించారు. అలాగే అత్యధికంగా మల్టిపుల్ సబ్జెక్టుల్లో 100 పర్సంటైల్ 8 మంది విద్యార్థులచే సాధింపజేసే జెఈఈలో మరోసారి తన సత్తా చాటుకున్నారు. సబ్జెక్టుల్లోనూ పర్సంటైల్‌లోనూ అత్యధికంగా 100 పర్సంటైల్ సాధించిన ఘనత శ్రీచైతన్యదే. ఈ సందర్భంగా శ్రీచైతన్య విద్యాసంస్థల అకడమిక్ డైరెక్టర్ సుష్మ మాట్లాడుతూ... నేటి పర్సంటైల్ మాత్రమే కాకుండా రాబోయే ర్యాంకుల్లో సైతం శ్రీచైతన్య విద్యార్థులు మరోసారి తమ సత్తా చాటుతారని, ఇంతటి ఘన విజయాలను కారణం మా విద్యార్థుల నిరంతర కృషితో పాటు అనితర సాధ్యమైన ప్రోగ్రామలు, ప్రణాళికలు, మైక్రో షెడ్యూల్, ఇంటర్నల్ ఎగ్జామ్స్, ర్యాంకింగ్ సిస్టమ్, ఇన్ఫినిటీ లెర్న్ ఆన్‌లైన్ యాప్, దేశంలో టాప్ ఫ్యాక్టరీ శిక్షణ వల్లనే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని అన్నారు.



ప్రజావాణిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న డా. జిచిన్నారెడ్డి.

# ప్రజావాణికి అందిన దరఖాస్తులు 2,480

**హైదరాబాద్ (బేగంపేట), ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** మహాత్మా జ్యోతిబాఫూలే ప్రజాభవన్‌లో మంగళవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 2,480 దరఖాస్తులు అందాయి. వీటిలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి 139, విద్యుత్‌శాఖకు సంబంధించి 110, రెవెన్యూ సమస్యలకు సంబంధించి 36, ఇందిరమ్మ ఇళ్ల కోసం 2,130 దరఖాస్తులు వచ్చాయి. ఇతర శాఖలకు సంబంధించి 64 దరఖాస్తులు, ప్రవాసీ ప్రజావాణిలో 1 దరఖాస్తు అందినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ ఛైర్మన్ డా. జి. చిన్నారెడ్డి ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాభవన్‌కు వచ్చిన వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. పలు సమస్యలను తక్షణమే పరిష్కారం చేసారు.

# సహకార సంఘాల పదవీకాలాన్ని పొడిగించండి

## వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో చైర్మన్ల భేటీ



**హైదరాబాద్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని సహకార సంఘాల పాలకవర్గ పదవీకాల పెంచాలని సంఘాల చైర్మన్లు తెలంగాణ సర్కార్‌ను కోరారు. ఈ మేరకు హైదరాబాద్‌లోని సచివాలయంలో మంగళవారం వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావుతో జిల్లా కేంద్ర సహకార బ్యాంకుల చైర్మన్లు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల పాలకవర్గాలకు సంబంధించిన పదవీ కాలం ఈ నెల 16వ తేదీతో ముగియనున్న నేపథ్యంలో ఈ భేటీకి ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ నేపథ్యంలో సహకార సంఘాల పాలకవర్గాల పదవీ కాలన్ని పొడిగించాలని విజ్ఞప్తి చేశారు. 2020 ఫిబ్రవరి రెండో వారంలో సహకార సంఘాల ఎన్నికలను నిర్వహించారని, అనంతరం సహకార సంఘాల చైర్మన్ల నుండి జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (డిసిసిబి), జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ (డిసిఎంఎస్)లకు చైర్మన్, వైస్ చైర్మన్‌ల పదవులకు ఎన్నిక నిర్వహించారని తెలిపారు. సహకార సంఘాల పదవీ కాలం ముగిసినట్లయితే జిల్లా కేంద్ర సహకార బ్యాంకు, జిల్లా మార్కెటింగ్ సొసైటీ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, డైరక్టర్ల పదవులకు సమస్యలు ఉత్పన్నమవుతాయని, దీన్ని దృష్టిలో ఉంచుకుని వ్యవసాయ సహకార సంఘాల పాలకవర్గాల పదవీ కాలన్ని పొడిగించాల్సిన అవసరం ఉందని వివరించారు. వీటికి మంత్రి స్పందిస్తూ, ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళతామని హామీ ఇచ్చారు. సహకార సంఘా పాలకవర్గాల పదవీకాల పొడగింపుకు కృషి చేస్తానన్నారు. కాగా మరో సమావేశంలో సీతారామ ఎత్తిపోతలు, సీతమ్మ సాగర్ బహుళార్థ సాధక ప్రాజెక్ట్ సమగ్ర ప్రాజెక్ట్ నివేదికకు (డిపిఆర్) సంబంధించిన సాంకేతిక అనుమతుల దస్త్రం సాంకేతిక సలహా కమిటీ ముందుకు వెళ్లిన నేపథ్యంలో, ఈ అంశంపై ముఖ్యమంత్రి, ఇరిగేషన్ మంత్రి, ఇరిగేషన్ అడ్వైజర్, ఇరిగేషన్ సీఈలను కలిసి తగిన చర్యలు తీసుకోవాలని మంత్రి తుమ్మల అధికారులకు సూచించారు.



# పార్లమెంటుకు వస్తున్న కొత్త ఆదాయపు పన్ను బిల్లు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11:** కొత్త ఆదాయపుపన్ను చట్టానికి సంబంధించిన బిల్లును గురువారం పార్లమెంటులోప్రవేశపెడుతున్నట్లు ఎన్డీయే వర్గాలు వెల్లడించాయి. ఈ బిల్లు పన్నుచట్టాల్లో భాషను సరళీకరించడంతోపాటుప్రతి ఒక్కరూ సులువగా రిటర్నులు దాఖలుచేసేందుకు దోహదంచేస్తుందని ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ఇప్పటికే పార్లమెంటులోప్రకటించారు. పార్లమెంటులో ప్రవేశపెట్టినతర్వాతీ బిల్లును ఆర్థికశాఖ స్థాయీ సంఘానికి నివేదిస్తారు. అయితే ప్రస్తుతం ఉన్న పన్నుశ్లాబ్‌లను మార్పుచేయడంకానీ, లేదా ఉన్న పన్ను రిబేట్‌లను సరళీకరించడం కాని లేదని తేలింది. దీనివల్ల వివాదాలు, లిటిగేషన్ తగ్గుతుందని, అంతేకాకుండా పన్నుచెల్లింపుదారులు సకాలంలో చెల్లించేందుకు దోహదంచేస్తుందని ఆర్థికశాఖ ప్రకటించింది. సిబిడిటి ఇందుకోసం ఒక అంతర్గత కమిటీని కూడా నియమించి కొత్తచట్టాన్ని సమీక్షించింది. 22 ప్రత్యేక నైపుణ్యం కలిగిన సబ్‌కమిటీలు ఏర్పాటుచేసి ఈ బిల్లులోని వివిధ అంశాలను పరిశీలించేందుకు ఏర్పాటుచేసింది. ఆరుదశాబ్దాలనాటి పురాతన చట్టం స్థానంలో ఈ కొత్తచట్టం అమలుకువస్తుంది. ఈ కొత్తచట్టంకోసం నిర్వహించిన అభిప్రాయసేకరణకు సుమారు 6500 సలహాలు వచ్చినట్లు ఆర్థిక శాఖప్రకటించింది.

# నీలోఫర్ ఆస్పత్రిలో అరుదైన ఆపరేషన్!

## 27 వారాల గర్భవతికి అరుదైన శస్త్రచికిత్సచేసి కాపాడిన వైద్యులు

### డాక్టర్లను అభినందించిన మంత్రి దామోదర రాజనర్సింహ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, ఫిబ్రవరి 11:** అరుదైన శస్త్ర చికిత్స చేసి రోగిప్రాణాన్ని కాపాడిన నిలోఫర్ వైద్యులను రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అభినందించారు. వికారాబాద్ జిల్లాకు చెందిన పేషంట్ వి కవిత(35)కు ఎలెక్టివ్ హిస్టరీ సిజేరియన్ ఆపరేషన్, హిస్టరీ విత్ బ్లాడర్‌తో తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. నిలోఫర్ ఆసుపత్రి యూరాలజిస్ట్ డాక్టర్లు తీవ్రంగా శ్రమించి అరుదైన శాస్త్ర చికిత్స ద్వారా హిస్టరీ విత్ బ్లాడర్‌ను రిపేర్ చేశారు. ఈ నెల 1వ తేదీన రక్తస్రావంతో ఓ ప్రైవేట్ హాస్పిటల్ నుండి నీలోఫర్ హాస్పిటల్‌కు వైద్యం కోసం వచ్చిన 27 వారాల గర్భవతి అయిన కవితకు ఇన్ బ్రాకెట్స్ జి ఫోర్, ప్లాసెంటా పర్క్రిటా విత్ బ్లాడర్ ఇన్వెన్షన్ అనే అరుదైన ప్రాణాపాయ పరిస్థితిలో ఉన్నారని నీలోఫర్ వైద్యులు గుర్తించి రోగికి ఈ 10వ తేదీన ఎలక్షన్ ఎలెక్టివ్ హిస్టరీ సిజేరియన్ ఆపరేషన్, హిస్టరీ విత్ బ్లాడర్ రిపేర్, మూత్రాశయం మీద ఉన్న అద్దె చీలికలను యూరాలజిస్ట్ వైద్యులు సరి చేశారు. ఈ క్రమంలో ఒక కిలో బరువు ఉన్న మగ శిశువుకు జన్మనిచ్చింది. శిశువుకు ప్రస్తుతం ఎన్ఐసియు విభాగంలో చేర్చి చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం తల్లి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని నిలోఫర్ వైద్యులు తెలిపారు. ఈ అరుదైన శాస్త్ర చికిత్సలో నీలోఫర్ గైనకాలజిస్టు, యూరాలజిస్టులో పాల్గొని విజయవంతంగా శాస్త్ర చికిత్సను పూర్తి చేసినా డాక్టర్లను, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రవికుమార్‌లను మంత్రి దామోదర్ రాజనర్సింహ అభినందించారు.



# ట్రంప్ బహిష్కరణ విధానం విజయవంతం కాదు!

## అధ్యక్షుడి కార్యాచరణపై పోప్‌ఫ్రాన్సిస్

**రోమ్, ఫిబ్రవరి 11:** అక్రమ వలసదారులను వెనక్కి పంపించేందుకు అమెరికా భారీ బహిష్కరణ కార్యాచరణ చేపట్టిన సంగతి తెలిసిందే. తాజాగా పోప్‌ఫ్రాన్సిస్ ఈ విధానంపై స్పందించారు. అక్రమంగా ఉన్నారనే కారణంతో వారిని బలవంతంగాపంపించడం అనేది వారి గౌరవాన్ని తగ్గించినట్లే అవుతుందన్నారు. అమెరికా బిషప్‌లకు లేఖరాసిన పోప్ వలసదారుల అణిచివేతకకు ట్రంప్‌యంత్రాంగంచేపట్టిన కార్యాచరణ విజయవంతం కాదని అన్నారు. నేరస్థులనుంచి తమ ప్రజలను రక్షించుకునే హక్కు ఆయా దేశాలకు ఉందని పోప్ చెపుతూనే తీవ్ర పేదరికం, హింస అభద్రత దాడులు వాతావరణ విపత్తుల కారణంగా సరిహద్దులు దాటివచ్చేవారిని మాత్రం స్వాగతించాలని వారికి రక్షణ కల్పించాలన్నారు. ఇందుకోసం తమ సామర్థ్యాలమేరకు ప్రభుత్వాలు కృషిచేయాలన్నారు. అమెరికాలో కొనసాగుతున్న ఈ ఆపరేషన్ ఆందోళనకు గురవుతున్నదని, ఈవిధానం ఆశించిన ఫలితాలివ్వదని పోప్ అన్నారు. ఇదిలా ఉంటే అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిన తర్వాత సుమారు 8 వేలమంది అక్రమ వలసదారులను అరెస్టుచేసినట్లు వైట్‌హౌస్ వెల్లడించింది కొందరిని వెనక్కిపంపించగా మరికొందరిని జైళ్లలో ఇంకొందరు నిర్బంధ కేంద్రాల్లో ఉన్నట్లు తెలిపింది.

# కొత్త సిఎం ఎంపికపై ఇన్‌ఛార్జితో చర్చలు

## నేడు ఢిల్లీలో బిజెపి ఎమ్మెల్యేలతో సమావేశం

**ఇంపాల్, ఫిబ్రవరి 11:** మణిపూర్‌సిఎం పదవికి బీరేన్‌సింగ్‌రాజీనామాతో ఇక రాష్ట్రముఖ్యమంత్రి ఎవరుంటారన్న ఉత్కంఠ పెరుగుతోంది. కొన్ని నెలలుగా కొనసాగుతున్న అల్లర్ల నేపథ్యంలో అక్కడ సాధారణ పరిస్థితుల్ని పునరుద్ధరించేందుకు కేంద్రం కసరత్తులుచేస్తోంది. రెండురోజులక్రితం బీరేన్‌సింగ్ రాజీనామాచేసినప్పటినుంచి ఈశాన్య రాష్ట్రాల బిజెపి ఇన్‌ఛార్జి సంబిత్‌పాత్ర ఇంపాల్ లోనే మకాంవేసారు. పలువురు ఎమ్మెల్యేలు, మంత్రులు స్పీకర్‌తో వేరువేరుగా సమావేశాలు నిర్వహిస్తున్నారు.

రాష్ట్రంలో శాంతి పునరుద్దరణ కోసమే ప్రధానంగా చర్చిస్తున్నట్లు సమాచారం. మంగళవారం ఆయనతో బిజెపి ఎమ్మెల్యేలు సపమ్ కెబా, ఇబోమ్‌ఛాలు కలిసి చర్చలుజరిపారు. మణిపూర్‌లో శాంతిని పునరుద్ధరించేందుకు కేంద్రం చర్యలు చేపట్టాలనికోరినట్లు తెలిపారు.

కొత్త సీఎంఎవరన్న ప్రశ్నలకు పార్టీ హైకమాండ్‌దే నిర్ణయమన్నారు. రాష్ట్రంలో సాధారణపరిస్థితిని పునరుద్ధరించేందుకు తగిన చర్యలు తీసుకో వాలని సంబిత్ పాత్రా సాయంతో కేంద్రాన్ని అభ్యర్థించామని ఏం చేయాలో కేంద్రం త్వరలోనే నిర్ణయిస్తుందన్నారు.




కొత్త సీఎంను ఎన్నిరోజుల్లో ఎంపికచేసే అవకాశం ఉందనే అంశంపై మేం చర్చించ లేదన్నారు. జాతులమధ్య వైరంతో రగులుతున్న మణిపూర్‌లో శాంతిస్థాపన కోసం సంబిత్‌పాత్రా రాష్ట్రభద్రతా సలహాదారు కుల్దీప్‌సింగ్, హిల్ ఏరియాస్ కమిటీ చైర్మన్ డి గాంగ్మేయ్‌ని వేరువేరుగా కలిసి చర్చలు జరిపారు. మరోవైపు మణిపూర్ బిజెపి ఎమ్మెల్యేలు బుధవారం ఢిల్లీలో సమావేశం అవుతున్నట్లు తెలుస్తోంది. మణిపూర్‌లో కొన సాగుతున్న హింసాత్మక ఘటనలతో ఇప్పటివరకూ 250 మందికి మృతిచెందగా వేలాదిమంది నిరాశ్రయులయ్యారు.

# త్రివేణిసంగమంలో అంబానీ కుటుంబం పుణ్యస్నానం

**మహాకుంభ్‌నగర్, ఫిబ్రవరి 11:** ప్రయాగరాజ్‌లో జరుగుతున్న మహాకుంభమేళాలో వ్యాపార దిగ్గజం రిలయన్స్ అధినేత ముకేశ్ అంబాని తన మొత్తం కుటుంబంతో సహా వచ్చి త్రివేణిసంగమంలో పుణ్యస్నానం ఆచరించారు. అంబాని తన తల్లికుమారులు, మనుమలు, మనుమరాళ్లతో కలిసి పుణ్యస్నానం చేసారు. అంబాని తన తల్లి కోకిలాబెన్, కుమారులు ఆకాశ్, అనంత్, కోడళ్లు శ్లోకా, రాధికా, మనుమలు పృథ్వీ, వేద అక్కడు దీప్తి సల్గావ్కర్, నీనా కొఠారి తదితరులతో కలిసి పవిత్ర స్నానంచేసారు. వీరితోపాటుముకేశ్ అంబాని అత్త పూర్ణిమాబెన్ దలాల్, మరదలు మమతాబెన్ దలాల్‌కూడా పాల్గొన్నారు. నిరంజన్ అఖాడాకు చెందిన స్వామం కైలాసానంద గిరీజీ మహరాజ్ గంగాపూజను నిర్వహించారు. పూజ అనంతరం ముకేశ్ అంబాని పరమార్థ నికేతన్ ఆశ్రమానికి చెందిన స్వామి చిదానంత సరస్వతీమహరాజ్‌ను కలిసారు. ఆశ్రమంలో అంబాని కుటుంబంప్రసాదం, లైఫ్ జాకెట్లను పంపిణీచేసింది. రిలయన్స్ సంస్థమహాకుంభమేళాలో యాత్రీకుల సేవకోసం తీర్థయాత్రిసేవ పేరిట వివిధ సేవలు అందిస్తోంది. ఈ యాత్రలో యాత్రీకుల సంక్షేమం సౌకర్యాలు మెరుగుపరిచేందుకు కంపెనీ ప్రత్యేక సేవలు అందిస్తోంది. వీకేర్ తత్వాన్ని ఆధారంగా తీసుకుని రిలయన్స్ యాత్రీకులకు పౌష్టిక విలువలు కలిగిన భోజనం, పూర్తి వైద్యం, భద్రతా రవాణా మెరుగైన కనెక్టివిటీ వంటి అనేక సేవలను అందిస్తోంది. అంతేకాకుండా పవిత్ర నదీ జలాల్లో భద్రత సౌకర్యవంతమైన విశ్రాంతికేంద్రాలు స్పష్టమైన మార్గదర్శక వ్యవస్థ పరిపాలన పోలీస్ లైఫ్‌గార్డులకు మద్దతు వంటి ఇతర సేవలు కూడా అందిస్తుంది.



# నైపుణ్య శిక్షణలో బహ్రెయిన్‌కు సహకరిస్తాం

## మంత్రి శ్రీధర్‌బాబును కలిసిన బహ్రెయిన్ రాయబారి



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 11:** స్కిల్స్ యూనివర్సిటీ, అంకుర సంస్థల ఆవిష్కరణ కేంద్రంగా ఉన్న టి హబ్, టి వర్క్స్ లాంటి సంస్థలను బహ్రెయిన్ లో ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వపరంగా సంపూర్ణ సహకారం అందిస్తామని రాష్ట్ర ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు భారత్‌లో ఆదేశ రాయబారికి హామీ ఇచ్చారు. మంగళవారం నాడు సచివాలయంలో తనను కలిసిన బహ్రెయిన్ రాయబారి అబ్దుల్ రహమాన్ అల్ గావుద్, బహ్రెయిన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు చేసిన వినతికి శ్రీధర్ బాబు స్పందించారు. ఈ సందర్భంగా తనను బహ్రెయిన్ పర్యటనకు రావాల్సిందిగా రాయబారి కోరడం పట్ల శ్రీధర్ బాబు ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణా ప్రభుత్వం సహకరిస్తే ఆ రెండు సంస్థలలాంటివి తమ దేశంలో కూడా ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్టు బహ్రెయిన్ ప్రతినిధి బృందం మంత్రిని కోరింది. తాము ఏర్పాటు చేసిన స్కిల్స్ యూనివర్సిటీని పరిశ్రమలే నిర్వహించి తమకు అవసరమైన నైపుణ్యంలో యువతకు శిక్షణ ఇస్తాయని శ్రీధర్ బాబు వారికి తెలిపారు. విద్యా సంస్థలకు, పరిశ్రమలకు మధ్య స్కిల్స్ యూనివర్సిటీ వారధిగా పనిచేస్తుందని శ్రీధర్ బాబు వెల్లడించారు. రాష్ట్రంలో ఏటా 2 లక్షల మందికి పైగా ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లు, లక్ష మంది వరకు సాధారణ గ్రాడ్యుయేట్లు చదువులు పూర్తి చేసుకుంటున్నారు. వీరందరు తమకు ఇష్టమైన రంగంలో శిక్షణ పొంది ఉపాధి అవకాశాలు పొందేలా స్కిల్స్ యూనివర్సిటీ సహకరిస్తుంది. ఈ తరహా ప్రయోగం దేశంలో మరే రాష్ట్రంలో జరగలేదు. సిఎం రేవంత్ రెడ్డి చొరవతో స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేసాం. సింగపూర్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఐటిఇ) తో విద్యార్థుల మార్పిడి, బోధనాంశాలను ఇక్కడ ప్రవేశపెట్టడంపై ఒప్పందాలు చేసుకున్నాం. స్కిల్స్ వర్సిటీలో 33 రంగాలకు సంబంధించిన శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామని శ్రీధర్ బాబు వెల్లడించారు. కృత్రిమ మేథలో రాష్ట్రాన్ని అగ్రస్థానంలో ఉంచేందుకు ప్రత్యేకంగా 200 ఎకరాల్లో ఏఐ సిటీని ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. టి హబ్, టి వర్క్స్ సిఇఒలు, స్కిల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ తో వర్చువల్ కాన్ఫరెన్స్ కు ఏర్పాటు చేయిస్తానని బహ్రెయిన్ ప్రతినిధులకు హామీ ఇచ్చారు. సమావేశంలో బహ్రెయిన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఉపాధ్యక్షుడు మహ్మద్ అల్ కూహెజి, టిజిఐఐసి సిఇఒ మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

# పాతబస్తీకి మెట్రో విస్తరణ హైకోర్టులో పిల్ దాఖలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, ఫిబ్రవరి 11:** హైదరాబాద్ మెట్రో రైలు విస్తరణపై తెలంగాణ హైకోర్టులో మంగళవారం ప్రజా ప్రయోజన పిటీషన్ (పిల్) దాఖలైంది. పాతబస్తీలో మెట్రో నిర్మాణంపై ఏపీడబ్ల్యూఎఫ్ అభ్యంతరం వ్యక్తం చేసింది. ఆక్ట్ పబ్లిక్ వెల్ఫేర్ ఫౌండేషన్ అధ్యక్షుడు మహ్మద్ రహీం ఖాన్ ఈ వ్యాజ్యాన్ని దాఖలు చేశారు. మహాత్మాగాంధీ బస్ స్టేషన్ నుంచి చంద్రాయణ్‌గుట్ట వరకు చేపడుతున్న మెట్రో రైలు నిర్మాణం వల్ల చారిత్రక కట్టడాలకు ముప్పు ఏర్పడుతుందని ఆయన పేర్కొన్నారు. మెట్రో మార్గానికి సమీపంలో చార్మినర్, ఫలక్‌నూమా ప్యాలెస్‌తో పాటు పురానా హవేలీ, మొఘల్‌పుర సమాధుల వంటి చారిత్రక కట్టడాలున్నాయని ఆయన తెలిపారు. తెలంగాణ హెరిటేజ్ చట్టం 2017 ప్రకారం చారిత్రక కట్టడాలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఆయన పేర్కొన్నారు. మెట్రో రైలు నిర్మాణ పనులను ఆపేలా ఆదేశాలివ్వాలని మహ్మద్ రహీంఖాన్ ప్రజాప్రయోజన వ్యాజ్యంలో కోరారు. మెట్రో రైలు నిర్మాణానికి సంబంధించిన పూర్తి వివరాలను సమర్పించాలని, చారిత్రక కట్టడాలను పరిరక్షించడానికి ఎలాంటి చర్యలు చేపడుతున్నారో నివేదిక సమర్పించేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని పిటీషనర్ కోరారు. హైకోర్టు లేదా నిపుణుల కమిటీ ఆమోదం తర్వాత మెట్రో రైలు పనులు ప్రారంభించేలా ఆదేశాలు జారీ చేయాలని మహ్మద్ రహీం తన ప్రజాప్రయోజన వ్యాజ్యంలో పేర్కొన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి, మెట్రో రైలు ఎండీ, వక్ఫ్‌బోర్డు సీఈఓను ప్రతివాదులుగా చేర్చారు. ప్రతివాదులకు పిటీషనర్ తరఫు న్యాయవాది వ్యక్తిగతంగా నోటీసులు జారీ చేశారు. ఈ పిటీషన్‌పై విచారణను సీజే ధర్మాసనం 17వ తేదీకి వాయిదా వేసింది.

# పిజి మెడికల్ సీట్ల స్థానికతపై సుప్రీంకోర్టుకు రాష్ట్ర సర్కార్

## హైకోర్టు తీర్పును సవాల్ చేసిన ప్రభుత్వం..

### ఏప్రిల్ 4కి వాయిదా

**హైదరాబాద్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** పీజీ మెడికల్ సీట్ల తీర్పుపై రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. పీజీ మెడికల్ సీట్లలో స్థానికత కోటా చెల్లదంటూ హైకోర్టు ఇచ్చిన తీర్పును తెలంగాణ ప్రభుత్వం మంగళవారం సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం పూర్తిస్థాయి విచారణకు అనుమతించింది. కేసు విచారణ సందర్భంగా పీజీ మెడికల్ సీట్లలో స్థానికత కోటా చెల్లదంటూ కొద్దిరోజుల క్రితం జస్టిస్ సుధాంశు దులియా నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం ఇచ్చిన తీర్పును తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టులో ప్రస్తావించింది. త్రిసభ్య ధర్మాసనం తీర్పును దృష్టిలో ఉంచుకుని తమ పిటిషన్‌ను విస్తృత ధర్మాసనానికి బదిలీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కోరింది. తెలంగాణ ప్రభుత్వం విజ్ఞప్తిని విన్న కోర్టు .. కేసును విస్తృత ధర్మాసనానికి బదిలీ చేయాలంటే ముందు తాము విచారణ చేపడతామని స్పష్టం చేశారు. అనంతరం తదుపరి విచారణను ఏప్రిల్ 4వ తేదీకి వాయిదా వేస్తున్నట్టు సుప్రీంకోర్టు ప్రకటించింది.

# విఐపిల భద్రత కోసం ఎపి ప్రభుత్వం కీలక నిర్ణయం

## 10 బుల్లెట్‌ప్రూఫ్ వాహనాల కొనుగోలుకు హోం శాఖ ఆదేశం

**విజయవాడ, ఫిబ్రవరి 11, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో వీఐపీల భద్రత కోసం ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అందులోభాగంగా వారి కోసం బుల్లెట్ ప్రూఫ్ వాహనాలు కొనుగోలు చేయాలని నిర్ణయించింది. ఆ క్రమంలో 10 బుల్లెట్ ప్రూఫ్ వాహనాల కొనుగోలుకు రాష్ట్ర హోం శాఖ మంగళవారం ఆదేశాలు జారీ చేసింది. అయితే 10 టయోటా ఫార్చునర్ వాహనాలు కొనుగోలు చేసి.. వాటిని బుల్లెట్ ప్రూఫ్‌గా మార్చాలని ఆ ఆదేశాల్లో స్పష్టం చేసింది. ఆంధ్రప్రదేశ్‌లోని కొందరు ముఖ్యులతోపాటు ఇతర ప్రాంతాల నుంచి వచ్చే వీఐపీలకు రక్షణగా ఈ వాహనాలు వినియోగించాలని రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది. 10 టయోటా ఫార్చ్యునర్ వాహనాలు కొనుగోలు చేసి.. వాటిని బుల్లెట్ ప్రూఫ్ ఫ్యాబ్రికేషన్ కోసం రూ. 9.20 కోట్లు కేటాయించాలని ఆ ఆదేశాల్లో పేర్కొంది. రాష్ట్రంలో నిత్యం ఎక్కడో అక్కడ.. ఎప్పుడో అప్పుడు వీఐపీలు పర్యటిస్తున్నారు. అదీకాక.. ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు వివిధ దేశాలకు చెందిన ప్రముఖులు రాష్ట్రానికి తరలి వస్తున్నారు. వారికి భద్రత కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అలాగే ప్రభుత్వంలోని పెద్దలు సైతం తరచు వివిధ ప్రాంతాల్లో పర్యటిస్తున్నారు. వీరిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

# పది, ఇంటర్ పరీక్షలు పూర్తయ్యాకే స్థానిక ఎన్నికలు నిర్వహించాలి

## రాష్ట్ర ఎన్నికల సంఘానికి విజ్ఞప్తి చేసిన సర్పంచ్‌ల సంఘం

**హైద్రాబాద్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై సుమారు 14 గడుస్తున్నా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో కాలయాపన చేస్తుందని రాష్ట్రసర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు గూడరు లక్ష్మీ నర్సింహ్మారెడ్డి అన్నారు. ప్రస్తుత పరీక్షల సమయంలో ఎన్నికలు నిర్వహించడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ అంశంపై తగు చర్యలు తీసుకోవాలని సంఘం ప్రధాన కార్యదర్శి ప్రణీల్ చందర్, తాజా మాజీ సర్పంచ్‌ల సంఘంతో కలిసి మంగళవారం రాష్ట్ర ఎన్నికల సంఘం సంయుక్త కార్యదర్శి జయసింహ రెడ్డికి వినతి పత్రం సమర్పించారు. విద్యార్థుల భవిష్యత్తుకు తొలిమెట్టయిన పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల సమయంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించ వద్దని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎన్నిల నిర్వహణతో విద్యార్థులు తమ చదువులపై ఏకాగ్రతను కోల్పోతారని, తద్వారా వారు తీవ్ర ఒత్తిడికి లోనయ్యే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పరీక్షలు ముగిసిన తర్వాత స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. గత 10 సంవత్సరాల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించినా వాటికి సంబంధించిన బిల్లులు అందక పోవడంతో సర్పంచ్‌లు ఆర్థికంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా సర్పంచ్‌లు అభివృద్ధి పనులు చేసినా వాటికి సంబంధించిన బిల్లులు చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని వారు ఆరోపించారు.

# మెడికల్ హెల్త్ పెండింగ్ ఆడిట్‌లపై సభ్యుల అసంతృప్తి

## పిఎసి సమావేశంలో 3 గంటలకుపైగా సుదీర్ఘ చర్చ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 11:** వైద్య, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖకు సంబంధించి 2014-15 నుండి 2021-22 వరకు ఉన్న పెండింగ్ ఆడిట్ పేరాలపై ప్రభుత్వ ఖాతాల సంఘం (పిఏసి)సమీక్ష నిర్వహించింది. తగినంత సమాచారం లేదని పిఏసి సభ్యులు అసంతృప్తి వ్యక్తం చేశారు. మరింత సమగ్రంగా సమాచారాన్ని సిద్ధం చేయాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు సూచించింది. వచ్చే సమావేశానికి పూర్తి సమాచారాన్ని అందిస్తామని తెలిపిన వైద్య ఆరోగ్య శాఖ అధికారులు తెలిపారు. మంగళవానం శాసనసభ భవనంలోని కమిటీ హాల్‌లో సమావేశం వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖపై పిఏసీ సమీక్ష జరిపింది. పిఏసి ఛైర్మన్ అరికెపూడి గాంధీ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి, వేముల ప్రశాంత్ రెడ్డి, గంగుల కమలాకర్, అహ్మద్ బిన్ అబ్దుల్ బలాల, టి భాను ప్రసాద్ రావు, ఎల్ రమణ, సత్యవతి రాథోడ్, అసెంబ్లీ కార్యదర్శి డా. వి.నరసింహాచార్యులు, ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ పి.మాధవి (ఐఏ అండ్ ఎఎస్), సీనియర్ డిప్యూటీ అకౌంటెంట్ జనరల్ రాకేశ్ సి సజ్జన్ (ఐఏ అండ్ ఎస్), రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ సెక్రటరీ క్రిస్టినా జడ్ చోంగ్తు, కమీషనర్ మెడికల్ హెల్త్ ఆర్. వి.కర్ణన్, తదితర ఉన్నతాధికారులు హాజరయ్యారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు అందుతున్న వైద్య సేవలు, నూతన ఆసుపత్రుల నిర్మాణం, ఆసుపత్రులలో మౌళిక వసతులు, నూతన మెడికల్ కాలేజీల నిర్మాణంపై సమీక్షించారు. ఔషధాల పంపిణీ, డాక్టర్లు, సిబ్బంది సమస్యలు, పిజి సీట్ల వివరాలు తదితర అంశాలపై సుమారు మూడు గంటలకు పైగా పిఏసి కమిటీ చర్చించింది. అధికారులపై సభ్యులు అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజా ఆరోగ్యానికి సంబంధించి వైద్య, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ అత్యంత ప్రాముఖ్యత కలిగినది. ఈ శాఖ ద్వారా మరింత సమర్థవంతంగా గ్రామీణ ప్రాంతాలలో వైద్య సదుపాయాల మెరుగుదలకు పిఏసి సభ్యులు సూచనలు చేశారు.

### పిఎసి నుంచి బిఆర్ఎస్ వాకౌట్

అసెంబ్లీలో నిర్వహించిన 3వ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సమావేశాన్ని బిఆర్ఎస్ సభ్యులు వాకౌట్ చేశారు. ఎమ్మెల్యేలు వేముల ప్రశాంత్ రెడ్డి, గంగుల కమలాకర్, ఎమ్మెల్సీలు ఎల్ రమణ, సత్యవతి రాథోడ్ బహిష్కరించి బయటకు వచ్చేశారు.

ఈ సందర్భంగా బిఆర్ఎసెల్పీ కార్యాలయంలో ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి మాట్లాడుతూ పార్టీ మారిన ఎమ్మెల్యే అరికెపూడి గాంధీని ఈ ప్రభుత్వం పిఏసి చైర్మన్ గా నియమించిందని, హరీష్ రావు వేసిన నామినేషన్‌ను మాయం చేశారని తప్పుపట్టారు. ప్రతిపక్ష నాయకున్ని సంప్రదించి పిఏసి చైర్మన్‌ను నియమించాలి అని అనాదిగా వస్తున్న సంప్రదాయాన్ని ఈ ప్రభుత్వం తుంగలో తొక్కిందన్నారు.

పార్టీ ఆదేశాల ప్రకారం గత రెండు పిఏసి మీటింగ్ లు బహిష్కరించామని, గత 2 వ పిఏసి సమావేశంలో మా సభ్యులు ఎమ్మెల్సీ రమణ, ప్రతిపక్ష నాయకున్ని సంప్రదించి చైర్మన్ ఎంపిక చేయాలని, దీనిపై పునరాలోచించాలని కొరామని చెప్పారు. అందులో ఎలాంటి మార్పు లేనందున ఈ సమావేశాన్ని కూడా నిరసన తెలియజేసి బహిష్కరించామన్నారు. బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీ లోకి మారిన 10 మంది ఎమ్మెల్యేల అనర్హత కేసు సుప్రీం కోర్టులో విచారణలో ఉందని,. అందులో అరికేపూడి గాంధీ ఒకరు. అనర్హత కేసు విచారణలో ఉండగా పార్టీ మారిన గాంధీని పిఏసి చైర్మన్‌గా నియమించి సమావేశాలు నడపడం సమంజసం కాదన్నారు. గంగుల కమలాకర్ మాట్లాడుతూ పార్టీకి వెన్నుపోటు పొడిచి పార్టీ మారిన ఎమ్మెల్యేకు సంప్రదాయానికి విరుద్ధంగా పిఏసి చైర్మన్ గా నియమించినందుకు నిరసనగా సమావేశాన్ని బహిష్కరించామన్నారు.

ఇంకా 30 సార్లు జరిగిన బహిష్కరిస్తామన్నారు. వెన్నుపోటు దారున్ని ఎట్టి పరిస్థితుల్లో పిఏసి చైర్మన్ గా ఒప్పుకొం...గాంధీ స్థానంలో చైర్మన్‌గా హరీష్ రావును నియమించాలని డిమాండ్ చేశారు. పిఏసి చైర్మన్ నియామకంలో అనాదిగా వస్తున్న పార్లమెంట్, అసెంబ్లీ సంప్రదాయాలను ఈ ప్రభుత్వం తుంగలో తొక్కిందన్నారు. తాను గతంలో ఎస్టిమేట్ కమిటీలో పని చేసానని, సభ్యుల మైక్ కట్ అనేది అసెంబ్లీలో చూసేవాళ్ళం కానీ పిఏసి మీటింగ్ లో మాకు మాట్లాడనీయకుండా మైక్ కట్ చేశారని తెలిపారు.

# 'లైలా' ప్రీ రిలీజ్ ఈవెంట్ సక్సెస్


మాస్ కా దాస్ విశ్వక్సేన్ యూనిక్ రొమాంటిక్ యాక్షన్ ఎంటర్టైనర్ లైలా ఎక్సయిటింగ్ ప్రమోషనల్ కంటెంట్‌తో స్ట్రాంగ్ బజ్ క్రియేట్ చేస్తోంది. ఈ చిత్రానికి రామ్ నారాయణ్ దర్శకత్వం వహించారు. షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి నిర్మించారు. ఆకాంక్ష శర్మ హీరోయిన్‌గా నటిస్తోంది. పాటలు చార్ట్ బస్టర్ హిట్ అయ్యాయి. లేటెస్ట్‌గా విడుదలైన ట్రైలర్‌కు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. లైలా ఫిబ్రవరి 14న బిగ్ స్క్రీన్స్‌లో విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ మెగా మాస్ ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. మెగా స్టార్ చిరంజీవి ముఖ్య అతిధిగా హాజరైన ఈ వేడుక చాలా గ్రాండ్‌గా జరిగింది. మెగా మాస్ ప్రీరిలీజ్ ఈవెంట్ మెగాస్టార్ చిరంజీవి మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. ఇలాంటి ఈవెంట్స్‌కి రావడం వల్ల ఇక్కడున్న ఎనర్జీ నాకు ఎంతో ఉత్సాహం ఇస్తుంది. ఇంత ఎనర్జీ ఇచ్చిన అందరికీ నా హృదయపూర్వక నమస్కారాలు. విశ్వక్ సేన్ ఫంక్షన్ కి వెళ్తున్నావా? అని అడిగారు. ఏం ఎందుకు వెళ్ళకూడదు? అతను మన మనిషి కాదు.. బాలకృష్ణ.. అప్పుడప్పుడు తారక్ అంటాడు. అంటే మనుషులంటే వేరే వాళ్ళ మీద అభిమానం ప్రేమ ఉండకూడదా? మా ఇంట్లోనే మా అబ్బాయికి సూర్య అంటే చాలా ఇష్టం. అంత మాత్రాన వాడి ఫంక్షన్‌కి నేను వెళ్ళకూడదా? విశ్వక్‌కి ఈ ప్రశ్న అడగడం నేను చూశాను. దానికి విశ్వక్ చాలా చక్కని సమాధానం చెప్పాడు. మా ఇంటికి కాంపౌండ్ ఉంటుంది కానీ సినిమా ఇండస్ట్రీకి కాంపౌండ్ లేదు అన్నాడు. నిజంగా తనని అభినందిస్తున్నాను. అభిమానులు వాల్ పోస్టర్లు చింపుకోవడం నేను చూశాను. నెల్లూరులో మా కజిన్స్ ఒకరు రామరావు గారిని, ఒకరు ఏఎన్ఆర్ అభిమానించి ఒకరిని ఒకరు కొట్టుకునేవారు. హీరోలు బాగానే వుంటారు. అభిమానులు కొట్టుకుంటున్నారనే ఆలోచన ఆ రోజు నుంచే నాకు మొదలైయింది. నేను ఫిల్మ్ యాక్టర్ అయిన తర్వాత హీరోల మధ్య సక్యత సహృద్భావ వాతావరణం ఏర్పాటు చేయాలని బలంగా కోరుకున్నాను. మద్రాస్‌లో హనీ హౌస్‌లో అందరం కలిసి పార్టీలు చేసుకునే వాళ్ళం. ఈ రోజుకి బాలకృష్ణ, వెంకటేష్, నాగార్జున మేమంతా కలసికట్టుగా వుంటాం. బాలయ్య 50 ఇయర్స్ వేడుకకు నేను వెళ్లాను. మా మధ్య ఎలాంటి అరమరికలు లేవు. అందరం కలివిడిగా వుండాలి. పుష్ప 2 పెద్ద హిట్ అయ్యింది. దానికి నేను గర్విస్తాను. ఇండస్ట్రీలో ఒక సినిమా ఆడింది అంటే అందరం ఆనందం పడాలి. ఆ ఆనందం ఇవ్వడానికి ఈ వేడుకకు వచ్చాను. ఇండస్ట్రీ ఒకటే కాంపౌండ్. ఈ సినిమా ట్రైలర్ చూసిన తర్వాత ఎక్కడో అనగారిపోయిన కోరిక గబుక్కున పెళ్ళుబికింది. లైలా గెటప్ లో విశ్వక్ కసక్ లా అనిపిస్తున్నాడు (నవ్వుతూ). విశ్వక్ నిజంగా ఆడపిల్ల అయివుంటే గుండెజారి గల్లంతయ్యేది (నవ్వుతూ). అంతగ్లామర్‌గా వున్నాడు. నేను, నరేష్, రాజేంద్ర ప్రసాద్ లేడి గెటప్స్ వేశాం. ఆ సినిమాలన్నీ హిట్ అయ్యాయి. లైలా కూడా హిట్ గ్యారెంటీ. తప్పకుండ ఈ సినిమాకి ఆడియన్స్ వెళ్తారు. ఎంజాయ్ చేస్తారు. విశ్వక్ మాస్ క్లాస్ ఇటు అమ్మాయిగా అద్భుతంగా చేశాడు. దర్శకుడు రామ్ చాలా ఎంటర్ టైన్మెంట్‌తో తీశాడు. ఈ సినిమా బ్లాక్ బస్టర్. విశ్వక్ చాలా ప్రతిభావంతుడు. తన ఇండస్ట్రీలో జెండా పాతాలి. ఇప్పటికే ప్రూవ్ చేసుకున్నాడు. ఈ సినిమాతో మగవాళ్ళ గుండెల్లో స్థానం సంపాదించుకుంటాడు. అభిమన్యు సింగ్, పృధ్వీ, ఆకాంక్ష, కామక్షిఅందరూ చక్కగా పెర్ఫార్ చేశారు. టీం అందరికీ ఆల్ ది బెస్ట్. సాహు నిర్మాతగా ఇప్పుడే బ్లాక్ బస్టర్ ఇచ్చిన అనిల్ రావిపూడి దర్శకత్వంలో నేను ఒక సినిమా చేయబోతున్నాను. సినిమా సమ్మర్‌లో ప్రారంభం కాబోతోంది. ఇది ఆద్యంతం కామెడీగా వుంటుంది. ఎప్పుడు సెట్స్‌లోకి వెళ్లి నటిస్తానా అనే ఉత్సాహం వుంది. సాహు, గోల్డ్ బాక్స్ కొణిదెల సుస్మిత కలసి ఈ సినిమాని నిర్మిస్తారు. అందరికీ ఆల్ ది వెరీ బెస్ట్. అందరికీ నమస్తే. జై హింద్ అన్నారు. మాస్ కా దాస్ విశ్వక్సేన్ మాట్లాడుతూ, అందరికీ గుడ్ ఈవినింగ్. చిరంజీవి ఈ సినిమా ట్రైలర్ చూసిన తర్వాత ఆయన కళ్ళలో ఒక ఆర్టిస్ట్ ఆనందంగా ఫీలవ్వడం కనిపించింది. అది నాకు ఫస్ట్ అవార్డ్, రివార్డ్. మా నాన్న చిరంజీవికి పెద్ద ఫ్యాన్. రాజకీయాల్లో ఆయన అనుచరునిగా వున్నప్పుడు మా కారు ఎవరో కాల్చేశారు. అది న్యూస్‌గా వచ్చింది. మేము భయంలో వున్నాం. డాడీ ఫోన్ రింగ్ అయితే నేను లిఫ్ట్ చేశాను. హాలో ఎవరు అంటే నేను చిరంజీవి అనే వాయిస్ వినిపించింది. వెంటనే డాడీకి ఫోన్ ఇచ్చాను. అప్పుడు అనిపించింది మా కారు కాలిపోవడం మంచి పని అయ్యిందని.(నవ్వుతూ) కారు కాలిపోయిందనే దిగులుమర్చిపోయి చిరంజీవి కాల్ చేశారని సెలబ్రేట్ చేసుకున్నాం.అదొక మెమరబుల్ మూమెంట్. నా సినిమాకి ఆయన సపోర్ట్ చేయడానికి రావడం అదృష్టంగా భావిస్తున్నాను. ఈ కథ నాదగ్గరకి తీసుకొచ్చింది సాహు. ఇది నా కెరీర్‌లో స్పెషల్ మూవీ.



# పైరసీకారులకు 'తండేల్' హెచ్చరిక

కొంతమంది తెలిసి, మరికొంత మందికి తెలియక పైరసీ చేస్తున్నారు. క్రిమినల్ కేసు ఫైల్ అయితే, వెనక్కి తీసుకోలేము. యువత ఇందులో ఇరుక్కోవద్దు. ఈరోజు ప్రతిదీ ట్రాక్ చేయొచ్చు. మా సినిమా క్లిప్ ఒక్కటి ప్లే చేసినా కేసు పెడతాం: నిర్మాత బన్నీవాసు

కత్వం అన్నారు నిర్మాత అల్లు అరవింద్. నాగచైతన్య, సాయిపల్లవి జంటగా చందూ మొండేటి దర్శకత్వంలో రూపొందిన మూవీ తండేల్. ప్రెస్ మీట్‌లో నిర్మాత అల్లు అరవింద్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. మీ అందరి సహకారంతో తండేల్ సినిమా పెద్ద సూపర్ హిట్ అయింది. మా టీమ్ అంతా కలిసి ఆంధ్రాలో సక్సెస్ టూర్ చేస్తున్నారు. ప్రజల నుంచి చాలా అద్భుతమైనటువంటి స్పందన వస్తుంది. ఇవాళ కలవడానికి ముఖ్య ఉద్దేశం పైరసీ. నిర్మాతలు, ఫిల్మ్ ఛాంబర్, ఓటీటీ చర్యల వల్ల కొన్ని సంవత్సరాలుగా సినిమా పైరసీ ఆగింది. అయితే రెండు నెలల నుంచి మళ్లీ పైరసీ రాక్షసి పడగ విప్పి నాట్యం ఆడుతోంది. మొన్న దిల్ రాజు సినిమాని ఇలాగే ఆన్‌లైన్‌లో విడుదల చేశారు. చాలా ప్రయత్నాలు చేసి, లింక్‌లు తొలగించాం. పైరసీపై పోరాటం చేసేందుకు ఫిల్మ్ ఛాంబర్‌లో సెల్‌ఏర్పాటు చేశాం. వాళ్లు పగలూ రాత్రి పైరసీ నియంత్రణకు పనిచేస్తూ ఉంటారు. సమస్య ఏంటంటే, చాలా మంచి ప్రింట్ ఎక్కువగా వచ్చేస్తోంది. వాట్సప్ గ్రూపుల్లో లింకులను ఫార్వర్డ్ చేస్తున్నారు. ఇలా చేస్తున్న వాట్సప్, టెలిగ్రామ్ గ్రూప్‌ల అడ్మిన్‌లను గుర్తించాం. వారిని సమాచారాన్ని సైబర్ క్రైమ్ దృష్టికి తీసుకెళ్లాం. వారందరినీ అరెస్ట్ చేయిస్తాం. వాట్సాప్, టెలిగ్రామ్ గ్రూప్ అడ్మిన్‌లకు ఇదే నా హెచ్చరిక. అడ్మిన్లు జాగ్రత్తగా ఉండండి. మీరు జైలు వెళ్లే అవకాశం ఉంది. మేము పట్టుదలతో ఉన్నామన్నారు.



వాట్సాప్, టెలిగ్రామ్ గ్రూప్ అడ్మిన్‌లకు ఇదే నా హెచ్చరిక. అడ్మిన్లు జాగ్రత్తగా ఉండండి. మీరు జైలు వెళ్లే అవకాశం ఉంది. మేము పట్టుదలతో ఉన్నాం.పైరసీ పెద్దక్రైమ్. ఇప్పుడు సైబర్ సెల్స్ బాగా పనిచేస్తున్నాయి. ఇప్పుడు మిమ్మల్ని పట్టుకోవడం కూడా తేలిక.ఆర్టీసీ బస్సుల్లో సినిమా పైరసీ ప్రింట్ ప్రదర్శించడం డ్రైవర్ అమాయ

# 'సంక్రాంతికి వస్తున్నాం' విక్టరీ వేడుక

విక్టరీ వెంకటేష్, బ్లాక్ బస్టర్ హిట్‌మెషిన్ అనిల్ రావిపూడి, మోస్ట్ సక్సెస్‌ఫుల్ బ్యానర్ శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ పొంగల్ బ్లాక్‌బస్టర్ సంక్రాంతికి వస్తున్నాం. దిల్ రాజు సమర్పణలో శిరీష్ ఈ చిత్రాన్ని గ్రాండ్‌గా నిర్మించారు. మీనాక్షిచౌదరి, ఐశ్వర్య రాజేష్ హీరోయిన్స్‌గా నటించారు. సెన్సేషనల్ కంపోజర్ భీమ్స్ సిసిరోలియో చార్ట్ బస్టర్ మ్యూజిక్ ఇచ్చారు. జనవరి 14న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం అందరినీ అద్భుతంగా అలరించి, అత్యధిక వసూళ్ళు సాధించిన మొదటి తెలుగు రిజినల్ చిత్రంగా చరిత్ర సృష్టించి సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతోంది. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ విక్టరీ వేడుకని నిర్వహించింది. దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు ఈ వేడుకకు అతిధిగా హాజరయ్యారు. డైరెక్టర్ హారీష్ శంకర్, వశిష్ట, వంశీపైడిపల్లి స్పెషల్ గెస్టులుగా హాజరయ్యారు. ఈ వేడుకలో నిర్మాతలు చిత్ర యూనిట్‌తో పాటు ఎగ్జిబిటర్స్ డిస్ట్రిబ్యూటర్స్‌కి షీల్డ్స్ అందించారు. విక్టరీ వేడుకలో విక్టరీ వెంకటేష్ మాట్లాడుతూ, అందరికీ థాంక్ యూ. మీరంతా ఈ వేడుకకు రావడం చాలా సంతోషంగా వుంది. ఇండస్ట్రీ బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ సంక్రాంతికి వస్తున్నాం ని సెలబ్రేట్ చేసుకోవడం ఆనందంగా వుంది. ఓ మంచి దేవుడా.. నేను అడగకుండానే కలియుగ పాండవులు



సినిమా ఇచ్చావు. నేను అడగకుండానే చాలా హిట్లుఇచ్చావు. చంటి లాంటి సినిమా ఇచ్చి పెద్ద బ్లాక్ బస్టర్ చేశావు(నవ్వుతూ) ప్రేమించుకుందాం రా, బొబ్బిలి రాజా, సీతమ్మ వాకిట్లో, గణేష్, లక్ష్మీ, తులసి, రాజా ఇలా ఎన్నో ఇచ్చావు. 2000లో మళ్ళీ ఒక ఇండస్ట్రీ హిట్ కలిసుందాంరా ఇచ్చావ్. 2025లో ఏం ఆడకుండా సైలెంట్‌గా ఇంత పెద్ద బ్లాక్ బస్టర్ ఇచ్చావు. ఇది కలా నిజమా తెలియడం లేదు. అభిమానులు ప్రేక్షకులు ఇండస్ట్రీలో వున్న వారంతా కోరుకోవడం వలనే ఇది సాధ్యపడిందని భావిస్తున్నాను. ఇంత పెద్ద బ్లాక్ బస్టర్ ఇచ్చిన అందరికీ థాంక్ యూ. ఈ సినిమా బిగినింగ్ నుంచి చాలా ఎంజాయ్ చేశాను. మా గురువు రాఘవేంద్రరావు మంచి ఫ్యామిలీ ఫిల్మ్ చేయ్ పెద్ద హిట్ అవుతుందని చెప్పేవారు.

జియా శంకర్ నయా లుక్



# 'ఎస్‌వి18' టైటిల్, గ్లింప్స్ అదుర్స్

ది కింగ్ ఆఫ్ ఎంటర్‌టైన్‌మెంట్ ఈజ్ బ్యాక్ డిఫరెంట్ స్క్రిప్ట్‌లను ఎంచుకుంటూ ఎంటర్టైన్మెంట్‌ని అందించే హీరో శ్రీ విష్ణు ప్రస్తుతం తన ఎస్‌వి18 మూవీ చేస్తున్నారు. ఈ చిత్రాన్ని ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ గీతా ఆర్ట్స్ సమర్పిస్తోంది. నిను వీడని నీడను నేనే ఫేం కార్తీక్ రాజు దర్శకత్వం వహిస్తున్నారు. మెగా నిర్మాత అల్లు అరవింద్ సమర్పణలో కళ్యా ఫిల్మ్స్‌తో కలిసి ఎస్‌వి18 చిత్రాన్ని విద్యా కొప్పినీడి, భాను ప్రతాప, రియాజ్ చౌదరి నిర్మిస్తున్నారు. ఈ చిత్ర టైటిల్‌ను హిలేరియస్ పోస్టర్, ఆసక్తికరమైన గ్లింప్స్ ద్వారా మేకర్స్ రిలీజ్ చేశారు. ఈ పోస్టర్‌లో శ్రీ విష్ణు రిబెలియస్ లుక్‌లో, ఒక చేతిలో మ్యూజిక్ సిస్టం, మరొక చేతిలో దీపావళి క్రాకర్ పట్టుకుని రావడం ఆకట్టుకుంది. 35 ఏళ్ల వయసులో కూడా తాను ఎందుకు ఒంటరిగా ఉన్నాడో హిలేరియస్ గా వివరిస్తూ వెన్నెల కిషోర్ డైలాగ్ తో టైటిల్ గ్లింప్స్ ప్రారంభమవుతుంది. శ్రీ విష్ణు వాలెంటైన్స్ డే రోజున ఒక పార్కులోకి మ్యూజిక్ సిస్టమ్, క్రాకర్ కాల్చడం వంటి సన్నివేశాలు అలరిస్తాయి. అతను రెడ్ బెలూన్లు పేల్చడం, అతని చుట్టూ ఉన్న జంటలను అప్సెట్ అవుతారు. ఆసక్తికరంగా, ఇద్దరు వేర్వేరు అమ్మాయిలు అతన్ని ప్రేమిస్తున్నప్పటికీ, అతను ఒంటరిగా ఉండటం, సినిమా టైటిల్ అండ్ సింగిల్ అని రివిల్ అవ్వడం క్యూరియాసిటీ పెంచింది. పోస్టర్, గ్లింప్స్, టైటిల్ యూత్ ఫుల్‌గా వున్నాయి. శ్రీ విష్ణు స్టైలిష్ మేకోవర్ ఆకట్టుకుంది. ఈ గ్లింప్స్ హీరోయిన్లు కేతికా శర్మ, ఇవానా పరిచయమయ్యారు. నేపథ్యంలో ఒంటరి వాడిని అనే టైమ్‌లెస్ పాట ఉంది, ఇది సన్నివేశానికి ఒక ఫన్నీ ఎలిమెంట్ ని జోడిస్తుంది. ఆర్ వేల్‌రాజ్ విజువల్స్ కలర్‌ఫుల్‌గా, డైనమిక్‌గా ఉన్నాయి, విశాల్ చంద్రశేఖర్ సంగీతం ఉత్సాహంగా మరింత పెంచింది. ఈ చిత్రానికి ప్రవీణ్ కెవెల్ ఎడిటింగ్‌ను నిర్వహిస్తుండగా, చంద్రిక గొర్రెపాటి ఆర్ట్ డైరెక్టర్. హిలేరియస్ టైటిల్ గ్లింప్స్‌తో, ఫన్ ఫుల్ రోలర్‌కోస్టర్ రైడ్‌గా ఉంటుందని హామీ ఇస్తుంది. నటీనటులు: శ్రీవిష్ణు, కేతిక శర్మ, ఇవానా, వెన్నెల కిషోర్ తదితరులు. సాంకేతిక సిబ్బంది: సమర్పణ: అల్లు అరవింద్, రచన, దర్శకత్వం: కార్తీక్ రాజు, నిర్మాతలు: విద్యా కొప్పినీడి, భాను ప్రతాప, రియాజ్ చౌదరి, బ్యానర్లు: గీతా ఆర్ట్స్, కళ్యా ఫిల్మ్స్, సంగీతం: విశాల్ చంద్ర శేఖర్. డిఓపి: ఆర్ వెల్‌రాజ్,



ఎడిటర్: ప్రవీణ్ కెవెల్, డైలాగ్స్: భాను భోగవరపు అండ్ నందు సవిరిగాన, ఆర్ట్: చంద్రికా గొర్రెపాటి, కాస్ట్యూమ్ డిజైనర్: అయేషా మరియం, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: అజయ్ గద్దె, డైరెక్షన్ టీం: రామ నరేష్ నున్న, ప్రసన్న నెట్టెం, శంకర్‌కొత్త.

# 'కన్నప్ప' నుంచి శివా శివా శంకరా సాంగ్ విడుదల

డైనమిక్ హీరో విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్‌గా 'కన్నప్ప' చిత్రాన్ని అవా ఎంటర్టైన్మెంట్స్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్ల మీద డా. మంచు మోహన్ బాబు భారీ ఎత్తున నిర్మిస్తున్నారు. ఈ మూవీకి ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఏప్రిల్ 25న ఈ మూవీని ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ చేస్తున్నారు. ఈ క్రమంలోనే కన్నప్ప టీం ప్రమోషన్స్‌ను మరింతగా పెంచేసింది. మ్యూజికల్ ప్రమోషన్స్‌లో భాగంగా కన్నప్ప నుంచి ఫస్ట్ సింగిల్‌ను రిలీజ్ చేశారు. బెంగళూరులోని ఆర్ట్ ఆఫ్ లివింగ్‌లో శ్రీ శ్రీ రవి శంకర్ గురూజీ చేతుల మీద ఈ పాటను విడుదల చేశారు. బెంగుళూరులోని శ్రీ శ్రీ రవిశంకర్ ఆశ్రమంలో డా.మోహన్ బాబు, విష్ణు మంచు, దర్శకుడు ముఖేష్ కుమార్ సింగ్, కన్నడ డిస్ట్రిబ్యూటర్ రాక్‌లైన్ వెంకటేష్, నటి సుమలత, భారతి విష్ణువర్ధన్, సంగీత దర్శకుడు స్టీఫెన్ దేవస్సీ, నటుడు అర్పిత్ రాంకా, రామజోగయ్య శాస్త్రితో సహా కన్నప్ప బృందంతో ఈ పాటను రిలీజ్ చేశారు. 'ఈ చిత్రం భక్తిశ్రద్ధలతో కూడినది, మా మొదటి పాటను శ్రీ శ్రీ రవిశంకర్ గురూజీ ఆవిష్కరించడం నిజంగా మా అదృష్టం' అని కన్నప్ప టీం తెలిపింది. కన్నప్ప నిర్మాత డా. మోహన్ బాబు మాట్లాడుతూ..'శ్రీశ్రీ రవిశంకర్ గురూజీ ఈ పవిత్ర గీతాన్ని ఆవిష్కరించడం గౌరవంగా భావిస్తున్నాను. కన్నప్ప అనేది శివునితో మమేకం చేయబడిన చిత్రం. ఇదే మా ప్రయాణానికి అపారమైన ఆధ్యాత్మిక విలువను జోడిస్తుంది' అని అన్నారు. 'శివా శివా శంకరా' అంటూ సాగే ఈ పాటను విజయ్ ప్రకాష్ ఆలపించారు. స్టీఫెన్ దేవస్సీ ఆహ్లాదకరమైన బాణీకి.. రామజోగయ్య శాస్త్రి సాహిత్యం మరింత అందాన్ని తీసుకొచ్చింది. ఇక ప్రభుదేవా కొరియోగ్రఫీ పాటను మరింత అర్థవంతంగా మార్చింది. న్యూజిలాండ్ అందాలను చూసిఆడియెన్స్ అబ్బురపోయేలా ఈలిరికల్ వీడియో ఉంది. ఇక హిందీలో ఈపాటను జావేద్ అలీ పాడగా.. శేఖర్ అస్తిత్వ సాహిత్యాన్ని అందించారు. ఎంతో పాజిటివిటీని పెంచేలా ఉన్న ఈ పాటతో కన్నప్ప మీద ఒక్కసారిగా అంచనాలు పెరిగిపోయాయి. కన్నప్ప సినిమామేకింగ్, క్వాలిటీ ఏ రేంజ్‌లో ఉంటుందో చెప్పేందుకు ఈ ఒక్క పాట చాలు అన్న స్థాయిలో ఉంది. ఈ చిత్రంలో రుద్రుడిగా ప్రభాస్, శివుడిగా అక్షయ్ కుమార్, పార్వతీ మాతగా కాజల్ పాత్రలకు సంబంధించిన ఫస్ట్ లుక్‌లకు మంచి రెస్పాన్స్ వచ్చిన సంగతితెలిసిందే. ఈ సినిమాలో డా. మోహన్ బాబు, మోహన్ లాల్, శరత్ కుమార్, బ్రహ్మానందం వంటి మహామహులెందరో నటిస్తున్నారు.




# 'గార్డ్' మీట్ ది ప్రెస్

రాజ్ రెడ్డి చీలం హీరోగా జగ పెద్ది దర్శకత్వంలో అను ప్రొడక్షన్స్ బ్యానర్ మీద అనసూయ రెడ్డి నిర్మించిన చిత్రం 'గార్డ్'. రివేంజ్ ఫర్ లవ్ అనేది ఉప శీర్షిక. ఈ చిత్రాన్ని ఫిబ్రవరి 28న రిలీజ్ చేయబోతోన్నారు. సినిమా మొత్తాన్ని ఆస్ట్రేలియాలో షూట్ చేయడం విశేషం. హారర్, థ్రిలర్, లవ్ ఎలిమెంట్స్‌తో రాబోతోన్న ఈ చిత్రంలో మిమీ లియానార్డ్, శిల్పా బాలకృష్ణ కథానాయికలుగా నటించారు. ఈ మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా చిత్ర యూనిట్ మీడియా ముందుకు వచ్చింది. ఈ మేరకు నిర్వహించిన ప్రెస్ మీట్‌లో.. విరాజ్ రెడ్డి చీలం మాట్లాడుతూ, 'గార్డ్ మూవీ



కోసం ఇలా మొదటి సారిగా మీడియా ముందుకు వచ్చాను. గార్డ్ కోసం చాలాకష్టపడ్డాం. మీడియా సపోర్ట్ ఉంటేనే ఇండస్ట్రీలో ఏదైనా సాధించగలం. మా టీంను మీడియా సపోర్ట్ చేస్తుందని భావిస్తున్నాను. మా టీజర్ నచ్చితే మాకు సపోర్ట్ చేయండి. మా డైరెక్టర్, టీం ఆస్ట్రేలియాలో ఉంది. రాజేష్ ఎడిటింగ్ చాలా బాగుంటుంది. అవుట్ పుట్ బాగా ఇచ్చాడు. సౌండ్ డిజైనింగ్, మిక్సింగ్ చేసిన బీనా లేడీ బాస్ టైపులో ఉంటారు. పార్థు పోస్టర్లను చక్కడా డిజైన్ చేశారు. సందీప ఈ ప్రాజెక్ట్ కోసం చాలా కష్టపడ్డారు. ప్రణయ్ మా సినిమాకు మంచి మ్యూజిక్ ఇచ్చారు. మంచి లవ్ సాంగ్స్ ఇచ్చారు. సిద్దార్థ్ బీజీఎం గురించి అందరూ మాట్లాడుకుంటారు. జగపెద్ది మా సినిమాకు దర్శకుడు. ఆయన్నుంచి నేను చాలా నేర్చుకున్నాను. ఈ సినిమాలో ఏ ఒక్కరూ కొత్త యాక్టర్ అన్న ఫీలింగ్‌రాదు. మిమి లియోనార్డ్, శిల్పా ఇలా అందరూ అద్భుతంగా నటించారు. అందరి సపోర్ట్ వల్లే ఈ సినిమాను ఇంత బాగా తీయగలిగాను. చిన్నచిత్రాలను అందరూ సపోర్ట్ చేయండి' అని కోరారు. మ్యూజిక్ డైరెక్టర్ ప్రణయ్ మాట్లాడుతూ, 'గార్డ్ పాటలు అద్భుతంగా ఉంటాయి. కేవలం లవ్‌స్టోరీ మాత్రమే కాకుండా థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ ఉంటాయి. మ్యూజిక్ బాగుంటుంది. సాంగ్స్, ఆర్ఆర్ అందరినీ మెప్పిస్తుంది. ఆడియో,సౌండ్‌మిక్సింగ్ కూడా మా స్టూడియోలోనే జరిగింది. నన్ను నమ్మి అవకాశం ఇచ్చిన అనసూయ మేడంకు థాంక్స్. విరాజ్‌లో నటన పట్ల చాలా ప్యాషన్ ఉంది. సినిమా అందరినీ ఆకట్టుకునేలా ఉంటుంది' అని అన్నారు.నేపథ్య సంగీత దర్శకుడు సిద్దార్థ్ మాట్లాడుతూ, 'గార్డ్ చిత్రానికి నేను ఆర్ఆర్ ఇచ్చాను. ఇలాంటి థ్రిల్లర్ చిత్రాలకు ఆర్ఆర్ చాలా ఇంపార్టెంట్. విరాజ్‌కు అన్ని క్రాఫ్ట్‌ల మీద నాలెడ్జ్ ఉంది. జగా ఈమూవీని ఎంతో చక్కగా తీశారు.

# 'రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్' ట్రైలర్ లాంచ్

దక్షిణ భారత చలనచిత్ర పరిశ్రమలో ప్రముఖ నిర్మాణ సంస్థల్లో ఒకటైన తిబిళీ ఎంటర్‌టైన్‌మెంట్ వరుసగా హిట్ చిత్రాలను నిర్మిస్తోంది. ఎజిఎస్ ఎంటర్‌టైన్‌మెంట్, ప్రదీప్ రంగనాథన్ కాంబోలో బ్లాక్ బస్టర్ 'లవ్ టుడే' చిత్రం వచ్చింది. ఇప్పుడు మళ్లీ ఈ కాంబో 'రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్' ఆడియెన్స్ ముందుకు రాబోతోంది. ఈ చిత్రాన్ని కల్పాతి ఎస్. అఘోరం, కల్పాతి ఎస్. గణేష్, కల్పాతి ఎస్. సురేష్ నిర్మించారు. ఒరి దేవుడా సినిమాతో గుర్తింపు తెచ్చుకున్న అశ్వత్ మరిముత్తు దర్శకత్వం వహించారు. ఈమూవీ ఫిబ్రవరి 21న రాబోతోంది. ఈ క్రమంలో తాజాగా ట్రైలర్‌ను రిలీజ్ చేశారు. తెలుగులో ఈ చిత్రాన్ని మైత్రీ మూవీస్ విడుదల చేస్తున్నారు. కోస్తాంధ్రలో పూర్వీ పిక్చర్స్ రిలీజ్ చేస్తున్నారు. ఈ ట్రైలర్‌లో అన్ని రకాల అంశాలను జోడించారు. యూత్‌కి కావాల్సినంత వినోదం, ప్రేమ, రొమాన్స్, ఫ్యామిలీ ఎమోషన్స్ ఇలా అన్నింటినీ జోడించారు. ఇంజినీరింగ్‌లో 48 బ్యాక్‌లాగ్‌లు పెట్టుకున్న హీరో.. కాలేజీలో పనీ పాటా లేనీ గాలికి తిరిగే ఓ కుర్రాడిగా కనిపించాడు. ప్రేమ, బ్రేకప్, లైఫ్‌లో సెటిల్ అవ్వడం కోసం కష్టపడే తీరు ఇలా అన్నీ చూపించారు. ఫ్యామిలీ ఎమోషన్‌ను కూడా ట్రైలర్‌లో చూపించారు. బాధత్యా రాహిత్యంగా ఉండే కుర్రాడి జీవితంలో వచ్చే సమస్యలు, సవాళ్లను చూపిస్తూ.. అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఓ ఎంటర్టైనర్ మూవీ అవుతుందని ట్రైలర్ చూస్తేనే తెలుస్తోంది. ఈ చిత్రంలో కె.యస్. రవికుమార్, గౌతమ్ వాసుదేవ్ మీనన్, మిస్కిన్ వంటి స్టార్ డైరెక్టర్లు ముఖ్య పాత్రలను పోషించారు. ఇప్పటి వరకు రిలీజ్ చేసిన అనౌన్స్‌మెంట్ వీడియో, టీజర్, పాటలు సినిమాపై భారీ అంచనాలను క్రియేట్ చేశాయి. ఇక ఈ ట్రైలర్‌తో సినిమాపై మరింత బజ్ ఏర్పడింది. ఈ మూవీకి క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా అర్చన కల్పాతి, అసోసియేట్ క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా ఐశ్వర్య కల్పాతి పనిచేస్తున్నారు. లియోన్ జేమ్స్ సంగీతం అందించగా, నికేత్ బొమ్మి సినిమాటోగ్రఫర్‌గా పని చేశారు, ప్రదీప్ ఇ. రాఘవ్ ఎడిటర్‌గా, ఎస్.ఎమ్. వెంకట్ మాణిక్యం ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా వ్యవహరించారు. ఈ చిత్రంలో వి.జె. సిద్ధు, హర్షత్ ఖాన్, మరియం జార్జ్, ఇందుమతి మణికందన్, తేనప్పన్ తదితరులు కీలక పాత్రల్లో నటించారు. ఫిబ్రవరి 21న థియేటర్లలో ఈచిత్రం భారీ ఎత్తున విడుదల కాబోతోంది.



# కమలమ్మకు ప్రధాని ప్రశంస !

'ప్లాస్టిక్ చెత్త ఏరుకునే ముసలమ్మ'.. కమలా మోహరానాకి ఆ ఊళ్లో అదే పేరు. అలాంటామెను ప్రధాని పొగడటమే కాదు... పాదాభివందనం చేశారు కూడా. అంతేకాదు, గణతంత్రదినోత్సవ వేడుకలకీ ఆహ్వానించారు. ఇంతకీ ఎవరీమె?



మంచి ఆలోచనాతీరుకు పెద్ద పెద్ద చదువులే అవసరం లేదు అనడానికి కమలమ్మ పెద్ద ఉదాహరణ. పాల దగ్గర్నుంచి, వేడుకల దాకా ఎక్కడ చూసినా ప్లాస్టిక్ మయమే. ఇవన్నీ భూమిమీద చేరి కాలుష్యానికి కారణమవడం చూడలేకపోయింది. వాట నడిబొడ్డు ఏరుకొచ్చి, శుభ్రం చేసి గృహాలంకరణ వస్తువులుగా తీర్చిదిద్దడం మొదలుపెట్టింది. ఈమెది ఒడిశాలోని ఖైరాబాద్, ఎందుకీ చెత్త పనులు అని ఎంతమంది వారించినా ఆమె వినిపించుకోలేదు. ఆ పనికిరాని చెత్తని అందమైన బుట్టలు, పెన్ను, మొబైల్ స్టాండ్లు, పూల కూజాలు... ఇలా ఎన్నో రకాలుగా తీర్చిదిద్దేది. ఆపై వాటిని స్థానికంగా అమ్మడం మొదలు పెట్టింది. చెత్తను ఉపాధిగా మార్చుకుంటున్న కమలను చూసి మరికొందరు ఆమె దగ్గర చేరారు. వాళ్లకి శిక్షణ ఇవ్వడమే కాదు... ఎంతో మందిని వాళ్ల కాళ్లమీద వాళ్ళు నిలబడేలా చేసింది. తమ వస్తువులకున్న ఆదరణ చూసి 2016లో యాభై మందితో ఓ స్వయం సహాయక బృందాన్నీ ఏర్పాటు చేసింది. వాళ్ల ఆర్థికంగా నిలదొక్కుకునేలా సాయపడింది. ఖప్లాస్టిక్, పాలిథీన్ పర్యావరణానికి పెద్ద సమస్య. అవి భూమిలో త్వరగా కరగవు. అందుకే ఆ వృథా పైనే దృష్టి పెట్టా, అది మరికొందరి జీవితాలను నిలబెట్టింది అనే 66ఏళ్ల కమలమ్మ కృషిని 'మన్ కీ బాత్'లో ప్రధాని పొగడటమే కాదు, ఓసారి కలిసినప్పుడు ఆమె పాదాలకు నమస్కరించారు. ఆమె ప్రయత్నానికి గుర్తింపుగానే గణతంత్ర వేడుకలకీ ఆహ్వానించారు. ◻

# వన్యప్రాణుల సంరక్షణలో..

ఆదో కీకారణ్యం... మధ్యలో ఓ లోతైన బావి. అందు లోకి జారిపడింది ఓ చిరుత. దానికోసం ప్రాణాలకు తెగించి బావిలోకి దిగారామె. అదొక్కటే కాదు, అలాంటి ఎన్నో జంతువులను రక్షిస్తూ, అవసరమైనవాటికి శస్త్ర చికిత్స చేస్తూ సేవచేస్తున్నారు డాక్టర్ మేఘనా పేమయ్య. కర్ణాటక లోని కొడగు జిల్లా హాలుగుండ గ్రామానికి చెందిన మేఘనాకు బాల్యం నుంచీ జంతువులంటే అమితమైన ప్రేమ. తండ్రి పోలీసు ఆఫీసర్. తల్లి గృహిణి. తండ్రి ఉద్యోగరీత్యా సమీప ప్రాంతాలలో ఎక్కువగా ఈమె బాల్యం గడిచింది. ఇదే ఆమెకు వన్యప్రాణులపై ప్రేమను పెంచింది. ఈ ఆసక్తితో బెంగళూరులో వైల్డ్లైఫ్ అండ్ సర్జరీలో మాస్టర్స్ చేశారామె. రాష్ట్ర కార్యాలయంలో పనిచేసే భర్త డాక్టర్ యశస్వితో కలిసి మంగళూరు వెళ్లినప్పుడు ఆన్‌ఫీల్డ్ రెస్క్యూయింగ్ లోకి అడుగుపెట్టే అవకాశాన్ని అనుకోకుండా అందుకున్నారు. అలాజంతువుల రక్షణలో కనిపించడం.




**ఆమె ధైర్యం....** 2023లో మంగళూరుకు దాదాపు 35 కిలోమీటర్ల దూరంలో అడవిలో ఓ బావిలో చిరుత చిక్కుకుంది. ఆ రోజు ఉదయం తొమ్మిదిన్నరకు రైల్వేశాఖ నుంచి బావిలో చిరుత పడిన సమాచారం వచ్చింది. మా వైద్యబృందం అక్కడికెళ్లి పరిస్థితిని పరిశీలించాం. 25 అడుగుల్లోతు కావడంతో పైనుంచి బావి అడుగున ఉన్న చిరుత కనిపించలేదు. దీంతో దాని పరిస్థితి అర్థం కాలేదు. పైనుంచి రెస్క్యూ ఆపరేషన్ చేయడం వీలుకాలేదు. ఇక బావిలోకి దిగి రక్షించే మార్గం. ఒక్కటే మిగిలింది. బృందం నుంచి నేను ముందుకొచ్చి బావిలోకి దిగుతానని చెప్పగానే అందరూ ఆశ్చర్యపోయారు. మత్తు ఇంజెక్షన్‌ను షూట్ చేసే తుపాకీతో బోనులో కూర్చుని బావిలోకి దిగింది. ఆ ఎండిన బావిలో చిరుతను గుర్తించా. 36 గంటలపాటు బావిలో ఉండటంతో దాహం, కోపం,భయం దానికీ ఉంటాయి. నేను ఏదైనా చేస్తానేమో అనే భయంతో నాపై దాడికి దిగింది. అందుకే దాన్నుంచి తప్పించుకుంటూనే ఎంత మత్తు ఇవ్వాలో క్షణాల్లో ఆలోచించుకుని గన్‌లో లోడ్ చేసుకున్నా. అంతేకాదు, నా పని మొదటి షాట్‌లోనే పూర్తికావాలి. లేదంటే మరో ఛాన్స్ చిరుత నాకు ఇవ్వదు. అనుకున్నట్లుగానే ఒకే షాట్‌లో ఇంజెక్ట్ చేయగలిగారు, దానికి మత్తు ఎక్కడికి పావుగంట పట్టింది. అలాపు నా స్వీయరక్షణలో నేనున్నా. ఆ తర్వాత నేనున్న బోనులోకి దాన్ని ఎక్కించడం కూడా కష్టమైంది. ఎలాగో పని పూర్తిచేసి చిరుతతో కలిసి ఒకే బోనులో పైకి వచ్చా. ఆ తర్వాత దాన్ని సహాయశాఖ సహకారంతో అడవిలోకి వదిలేశాం. ప్రమాదంలో ఉన్నవాటిని రక్షించి ఇలా తిరిగి అడవిలోకి వదిలేటప్పుడు చాలా సంతోషంగా అనిపిస్తోందినే మేఘన చేసిన ఈ రెస్క్యూ ఆపరేషన్ వీడియో అప్పట్లో ప్రపంచవ్యాప్తంగా వైరల్ అయ్యింది. ఆమె ధైర్యాన్ని అంతా ప్రశంసించారు. వెనకాడ కుండా... పులులు, చిరుతలు, కొండచిలువలు, నక్కలు, పక్షులు... ఇలా వందలాది జీవ జాతులను డాక్టర్ మేఘన ఇప్పటివరకు రక్షించారు. ఖరెస్క్యూ మిషన్‌లోకి అడుగుపెట్టిన తర్వాత జంతువుల ప్రాణాలను కాపాడేందుకే ప్రాధాన్యమిస్తా. ఆ తర్వాతే నా గురించి ఆలోచిస్తా. ఓసారి చిరుత జనావాసంలోకి వచ్చి, భయంతో ఓ భవనంలోని మొదటి అంతస్థులోని ఇంట్లో చిక్కుకుపోయింది. చుట్టూ జనం. అది బయటికొస్తే చంపేస్తారు. అలాగే ఆత్మరక్షణలో భాగంగా జనంపై చిరుత దాడికి గురవుతుంది. మొదటి అంతస్థుకు వెనక నుంచి చేరుకున్నా. చిరుతకు గన్షాట్తో మత్తు ఇచ్చా. ఆ తర్వాత అక్కడి నుంచి ప్రాణాలతో తరలించాం. ప్రజలకూ హాని కలగనివ్వలేదు. గాయాలు బారినపడే వన్యప్రాణులను చూసినప్పుడల్లా బాధతోపాటు భయం కూడా కలుగుతుంది. ప్రకృతిలో వీటిని జీవించేలా చేస్తేనే పర్యావరణం మేఘనంగా ఉంటుంది అని చెప్పేది, మంగళూరులోని వైల్డ్లైఫ్ రెస్క్యూ అండ్ రిసెర్చ్ సెంటర్‌లో సేవలు అందిస్తాయి. వన్యప్రాణుల సంరక్షణలో ఈమె కనిపించే ధైర్యసాహసాలు స్ఫూర్తిదాయకం . ◻



# పరీక్షకు సిద్ధం చేస్తాయి !

ఇంట్లో పరీక్షలకు సిద్ధమవుతున్న పిల్లలున్నారా? వాళ్కల స్టడీ టేబుల్, గోడలన్నీ టైమ్‌టేబుల్, కాగితాలు,పుస్తకాలతో నిండిపోతాయి కదా! కిన్నొ సార్లుపాపం వాళ్లే వీటన్నింటితో గజిబిజిగా ఫీలవుతారు. తీసేద్దామంటే అన్నీ కావాలినసందే పోనీ వీటి సాయం తీసుకోండి.

**చదవడం తేలిక :** పుస్తకానికీ,కంటికీ మధ్య నిర్ణీత దూరం ఉండాలి. అప్పుడే కళ్లే ఆరోగ్యంగా ఉంటాయి. ఇది మనందరికీ తెలిసిందే. పరీక్షల హడావుడిలో ఉన్న పిల్లలు




ఇవన్నీ పట్టించుకుంటారా? చెప్పినా పెడచెవిన పెడతారు. అలాగని మనం వదిలేయకూడదు కదా! అందుకే ఈ రీడింగ్ బుక్ స్టాండ్ తెచ్చివ్వండి. దీనికి పుస్తకాన్ని అమర్చుకుంటే . వంగిపోతారన్న బెంగా ఉండదు.కళ్లకీ రక్ష. అంతేనా.. లెక్కలు బొమ్మలు వంటివి సాధన చేసుకోవడం సులువుగానూ ఉంటుంది. అన్నీ.. ఒక్కచోటే ... ముఖ్యమైన ఈక్వేషన్లు, పాయింట్లు స్టికీ నోట్స్ మీద రాసుకుని ఎదురుగా అంటించుకోవడం చాలామంది చేసేదే! కానీ వాటిని పదేపదే వెతుక్కోవడమే సమస్య. పిల్లల సన్నద్ధతకు భంగం కాకుండా ఈ నోట్ప్యాడ్ మెమో బుక్ని తెచ్చివ్వండి. వివిధ టివి. పరిమాణాల్లో స్టికీప్యాడ్స్, డైరీ తరహా మెమోప్యాడ్, పెన్ను ఉంటాయి. కీలకమైన పాయింట్లు రాసుకోవచ్చు. రఫ్ బుక్లోనూ వాడుకోవచ్చు. పైగా అన్నీ ఒక్కచోటే ఉంటాయి.

**మోడరన్ పలక ......** టెక్స్ట్ బుక్, నోట్స్ ప్రాక్టీసు పేపర్లు... ఒక్కో సబ్జెక్టుకీ ఎంత సరంజామానో! వీటన్నింటి మధ్య ప్రాక్టీసు కోసం అదనంగా ఇంకో పుస్తకం అవసరమా అనిపిస్తుంది. అందుకేనేమో చిన్నచిన్న లెక్కలు, ఈక్వేషన్లను ఏ పేపరు మూలనో, పుస్తకం అంచునో చిన్న ఖాళీ ఉన్నచోట చేసేస్తుంటారు. ఆ ఇబ్బంది లేకుండా ఈ డెస్క్‌టాప్ వైట్‌బోర్డు తెచ్చివ్వండి. తరవాత చేద్దామను కున్న పనులు, సిలబస్, లెక్కలు, సందేహాలు... ఇలా రాసి పెట్టుకుంటారు. పూర్తయ్యాక కావాలంటే తుడిపేయొచ్చు. మొబైల్, ట్యాబ్‌లో చదువుకోవాలన్నా పెట్టుకునేలా ఉంటుంది దీని అమరిక ఇంకా దీనికి ఉంది స్టోరేజీలో పెన్, పెన్సిల్ వంటివన్నీ పెట్టుకోవచ్చు.

**టైం టేబుల్ కళ్లముందే** ..ఈరోజు ఇన్ని పాఠాలు చదవాలి, ఈ పేపర్లు ప్రాక్టీస్ చేయాలి, ఇంతసేపు విరామం తీసుకోవాలి... అంటూ పరీక్షల సమయంలో బోలెడు ప్రణాళికలు వేసుకుంటారు పిల్లలు. అవి కళ్లముందు కనిపిస్తోంటే మరింత ఉత్సాహంగా చదువుకోగలుగుతారు. అందుకు సాయపడుతుంది అక్రిలిక్ ఎస్ఈడీ రైటింగ్ బోర్డు. కరెంట్తో పనిచేస్తుంది. మార్కట్ ఈరోజు ఏం చేయాలో రాసుకుని అనుసరించే సరి. కొన్నింటిలో భోజన వేళలు, తాగాల్సిన నీరు వంటివీ జోడించుకునేలా ఉన్నాయి. మీ చిన్నారికి అనువైనదేదో చూసి కొనిస్తే సరి. ◻

# పూమిస్ స్టోన్ వాడుతున్నారా ?



చర్మంపై పేరుకున్న దుమ్ము, ధూళి, మృతకణాలను తొలగించడానికి క్లెన్సింగ్, స్క్రాబింగ్ చేయడం సహజమే. ప్యూమిస్ స్టోన్ ఉపయోగించడంతో పాటు స్నానం చేసే సమయంలో కొంతమందికి అలవాటు. అయితే దీనివల్ల పలు సౌందర్య ప్రయోజనాలను చేకూర్చేందుకు నిపుణులు. అవేంటో తెలుసుకుందాం రండి..

**ఎలా వాడాలి?** ప్యూమిస్ స్టోన్ ఉపయోగించే ముందు ఆయా శరీర భాగాలను గోరువెచ్చటి నీళ్లలో కాసేపు నాననివ్వాలి. అలాగే ప్యూమిస్ స్టోన్ని కూడా నాన బెట్టాలి. ఆపై ఈ రాయితో ఆ ప్రదేశంలో గుండ్రంగా, మృదువుగా, సున్నితంగా రుద్దుకోవాలి.



**పాదాలకు ఇలా!** పాదాలను గోరువెచ్చని నీటిలో పదిహేను నిమిషాల పాటు ఉంచాలి. కావాలనుకుంటే ఈ నీటి కొంచెం ఎప్సమ్ సాల్ట్, కలపచ్చు. పాదాలు నీటిలో నాని, మెత్తగా. ఆపై ప్యూమిస్ స్టోన్తో మడమలు, అరికాళ్లను మృదువుగా మర్ధన చేస్తే.. అక్కడి మృతకణాలు, ము సులభంగా తొలగిపోతాయి.

**గోళ్లకు కూడా..** చేతులు మృదువుగా మారాలన్నా, చేతి వేళ్లు, గోళ్లు అందంగా, ఆకర్షణీయంగా కనిపించాలన్నా తరచూ మానిక్యూర్ చేయించుకుంటాం. దీని కోసం ప్యూమిస్‌స్టోన్ ని ఉపయోగించినా సమాన ఫలితాలుంటాయంటున్నారు నిపుణులు.



**అవాంఛిత రోమాలు మాయం!** పాదాలు, చేతులు, సంరక్షణకే కాదు.. అవాంఛిత రోమాలు తొలగించుకోవడానికి కూడా ప్యూమిస్ స్టోన్ ని ఉపయోగించవచ్చని నిపుణులు భావిస్తున్నారు. కాళ్లు, చేతులు, ఇతర శరీర భాగాల్లో ఉండే అవాంఛిత రోమాల్ని తొలగించుకోవాలంటే. ముందుగా ఆ నీటితో తడిపి సబ్బు రాయాలి. తర్వాత ప్యూమిస్ స్టోన్తో ఆ ప్రాంతంలో నెమ్మదిగా రుద్దితే అవాంఛిత రోమాలను సులభంగా తొలగించుకోవచ్చు. అయితే దీనికి కాస్త సమయం పడుతుంది. తరచుగా ప్యూమిస్ స్టోన్ ను ఉపయోగించడం వల్ల ఆయా భాగాల్లో వెంట్రుకలు పెరగడం కూడా తగ్గుతుందని నిపుణులు భావిస్తున్నారు.

**తేమ కోల్పోకుండా..!** ప్యూమిస్ స్టోన్ ఉపయోగించి చర్మం శుభ్రపరుచుకున్న వెంటనే మాయిశ్చరైజర్ రాసుకోవాలి. ఎందుకంటే గరుకుగా ఉంటే ఈ రాయి వల్ల చర్మం తేమను కోల్పోయే అవకాశం ఉంటుంది. ఫలితంగా చర్మం నిర్జీవంగా, పొడిబారిపోయే ప్రమాదం ఎక్కు! కాబట్టి మాయిశ్చరైజర్ ప్యూమిస్ స్టోన్ వాడేటప్పుడు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలంటున్నారు నిపుణులు. .. ఇతర శరీర భాగాల మాదిరిగా ముఖంపై ప్యూమిస్ స్టోన్ ఉపయో గించ కూడదు. .. అలాగే పగిలిన చర్మంపై ప్యూమిస్ స్టోన్లోని రుద్ద కూడదు. ఎందుకంటే దానివల్ల సమస్య మరింత ఎక్కువ వుతుందంటున్నారు నిపుణులు. ఒకరు వాడిన ప్యూమిస్ స్టోన్ ఇంకొకరు వాడకూడదు. దీనివల్ల చర్మ సమస్యలు, ఇన్ఫెక్షన్లు ఒకరి నుంచి మరొకరికి సులభంగా వ్యాపించే అవకాశాలుంటాయి.

**శుభ్రం చేయాలి!** ప్యూమిస్ స్టోన్‌ని ఉపయోగించిన తర్వాత దాన్ని శుభ్రం చేయడమూ ముఖ్యమే! ఈ క్రమంలో ఈ రాయిని వేడి నీటిలో కాసేపు మరగబెడితే సరిపోతుంది. దీనివల్ల ఈ స్టోనికి ఉండే చిన్న చిన్న రంధ్రాల్లో చేరిన మురికి పూర్తిగా తొలగిపోతుంది. తద్వారా దాన్ని మళ్లీ ఉపయోగించినప్పుడు ఇతర చర్మ సమస్యలు రాకుండా జాగ్రత్తపడచ్చు. ◻

# మీలో ఇలాంటి లక్షణాలున్నాయా?

కొంత మంది అమ్మాయిలు తమలో ఆత్మ విశ్వాసం లోపించారని.. ఫలితంగా తామేమీ సాధించలేకపోతున్నామని.. ఏ పని చేయా లన్నా ఇతరులపై ఆధారపడాల్సి వస్తోందని బాధపడుతుంటారు. అలాంటి వారు ఆత్మవిశ్వాసం మెండుగా ఉంటే వారిలో ఎలాంటి లక్షణాలుంటాయో తెలుసుకోగలిగితే.. వారి నుంచి స్ఫూర్తి పొందవచ్చని చెబుతున్నారు. నిపుణులు.

**సొంతంగా నిర్ణయాలు..** అమ్మాయిలు ఏం చదవాలి.. ఎక్కడ చదవాలి.. ఎలాంటి ఉద్యోగం చేయాలి.. మొదలైన అంశాల్లో కొన్ని కుటుంబాల్లో ఇప్పటికీ తుది నిర్ణయం పెద్దదేనని చూస్తున్నాం. వారిది చిన్న వయసు కావడం వల్ల వారికేమీ తెలీదనే భావన కూడా ఓ కారణం కావచ్చు. అయితే ఆత్మవిశ్వాసం ఉన్న అమ్మాయిల్లో తాము ఏం చేయాలో వారే నిర్ణయం తీసుకొనే సామర్థం ఉంటుంద! అలాగని ఇతరుల అభిప్రాయాలకు విలువ ఇవ్వరని కాదు. ఎదుటివారి భావాలను గౌరవిస్తూనే.. తమ వాణిని బలంగా వినిపించే ప్రయత్నం చేస్తారు. అలాగే తాము తీసుకొన్న నిర్ణయం సరైనదేనా? కాదా? అని ఆలోచించుకోవడంతో పాటు.. దానివల్ల జరిగే మంచిచెడులను కచ్చితంగా బేరీజు వేసుకోగలుగుతారు. ఫలితంగా తమ లక్ష్యం వైపు ప్రోత్సహించేలా కుటుంబ సభ్యులు, స్నేహితులనూ వీరు ఒప్పించగలరని నిపుణులు చెబుతున్నారు. ఎవరైనా మనకు ఏదైనా పని అప్పగించినప్పుడు కొన్ని సందర్భాల్లో ఇష్టం లేకపోయినా.. మొహమాటానికి పోయి ఆ పనిని పూర్తి చేయాల్సి వస్తుంది. అలాంటి సందర్భాల్లో మేం ఈ పని చేయలేమని ధైర్యంగా చెప్పలేకపోతాం. కానీ ఆత్మవిశ్వాసం మెండుగా ఉన్న అమ్మాయిలు తమకు నచ్చని పనులు చేయమని చెప్పడానికి వెనుకాడర! అలాగే ఆ పనిని తాము ఎందుకు చేయమంటున్నారో దానికి గల కారణాలను సైతం వారు చెప్పడానికి మొహమాటపడం! అసూయ ఉండదు.. ఇతరులు తమకంటే కొన్ని విషయాల్లో మెరుగ్గా ఉన్నా లేదా వారు చేస్తున్న పనిలో విజయం సాధించిన వారిని చూసి అసూయపడే వారు చాలామందే ఉంటారు. కానీ ఆత్మవిశ్వాసం ఉన్న వారు ఇతరులను చూసి ఇలా అసూయ పడర! తమ పనేదో తాము చూసుకొని ముందుకు సాగుతుంటారే తప్ప.. ఇతరుల గురించి పట్టించుకోవాలన్న ఆసక్తి వారికి ఉండదు. ఫలితంగా తాము చేస్తున్న పని పైనే పూర్తి శ్రద్ధ పెట్టి, సాధించాలనుకొన్న లక్ష్యాలను చేరుకోగలుగుతారు. అంతేకాదు.. అవసరంలో ఉన్న వారికి సహాయం చేయడానికి వీరు వెనకాడర! అలాగే ఇతరులను ప్రోత్సహించడంలోనూ వీరు ముందుంటారు. ◻

# ఆవనూనెతో నొప్పులు మాయం !

వంటలకు ప్రత్యేక రుచి రావాలన్నా... బియ్యం పప్పులు నిల్వ ఉంచేటప్పుడు కీటకాలు చేరకుండా ఉండాలన్నా... ఆవనూనెను విరివిగా వాడుతాం. ఇవేకాదు, అనారోగ్య సమస్యలను నివారించవచ్చు అంటున్నారు నిపుణులు.



◆ డెస్క్ ఉద్యోగాలు చేస్తున్నవారికి గంటల కొద్దీ కూర్చొనే పని. దాంతో మెడ, కండరాలు, కీళ్ల నొప్పులతో ఎక్కువగా బాధపడుతుంటారు. అలాంటి వాళ్లు నొప్పి ఉన్నచోట ఆవనూనె రాసి, వృత్తాకారంలో మసాజ్ చేస్తే ఉపశమనం లభిస్తుంది.

◆ ఆవనూనెలో ఉంటే ఏ, ఈ, కె విటమిన్లు చర్మసమస్యలకు చెక్ పెడతాయి. చర్మం పొడిబారడం, పొలుసులు రావడం వంటి సమస్యలున్న వారు స్నానం తర్వాత దీన్ని రాసుకుంటే సహజనూనెలు కోల్పోకుండా కాపాడు తుంది.

◆ ఈ నూనెతో మసాజ్ చేయడం వల్ల ఒత్తిడీ, ఆందోళన దూరమవుతుంది. దాంతో మంచి నిద్ర పడుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. ◻

# బంధం పదిలంగా..



మీ భాగస్వామితో మాట్లాడేటప్పుడు ముఖంలో ప్రశాంత తను చెరగనివ్వకండి. మీ పేదలపై కనిపించే ఆ చిరునవ్వు అవతలివాళ్లని ఎంతటి సమస్య నుంచైనా బయటపడేలా చేస్తుంది. మీ తోడు వాళ్లలో భరోసా నింపుతుంది. వారానికొకసారైనా ఇద్దరూ మనసుకు నచ్చిన చోటుకు వెళ్ల డానికి సమయం

● ప్రేమించు కున్న పుడు సమయంతో సంబంధం లేకుండా చెప్పుకొనే ' ఐలవ్యూ ' రోజుకొకసారైనా చెప్పుడు మరవద్దు. ● ఇరువురూ కలిసి వచ్చిన వంటకు చేసు కుంటూ గత అనుభవాల గురించి మాట్లాడుకుంటే గంటలు కూడా నిమి షాల్లో గడిచిపోతాయి. అలాగే భాగస్వామి కబోర్డు సర్దుతూ ఆయా మస్తుల వెనక ఉన్న జ్ఞాపకాలను పంచుకుంటే మనసు ఆనందంతో నిండుతుంది. ● అప్పుడప్పుడూ మీ అల్బమ్ తిరగేయండి. వేడి కాఫీ తాగుతూ ఆ ఫొటోల వెనక ఉన్న సంఘటనల గురించి ఒకరికొకరు చెప్పుకోవాలి. ఆందోళన, ఒత్తిడి వల్ల ఎదుటివారిపై తగ్గుతున్న ప్రేమ మళ్లీ గుర్తుకొస్తుంది. ఆ జ్ఞాపకాలు తిరిగి మీ బంధానికి వారధిలా మారతాయి.6. ఆఫీసుకెళ్లాక ప్రేమగా ఓ చిన్న మెసేజ్, తిన్నారా లేదా అనే సమాచారాన్ని తెలుసుకోవడం వంటివన్నీఎదుటివారికి ఆనందాన్నికలిగిస్తాయి. ఆ రోజు ఆఫీసు విశేషాలు చెబుతుంటే మీరు మంచి శ్రోతగా ఉండండి. దాంతో వారి మనసులోని ఆందోళనలాంటిది ఉన్నా తెలికపడుతుంది. ● మీ ఇద్దరూ కలిసి ఉన్న ఫొటోను అందంగా ప్రేమ్‌లో బిగించి కానుకగా అందించి సర్‌ప్రైజ్ చేయండి. ఇద్దరూ కలిసి ఏదైనా చిన్న టూర్‌కెల్లండి. అది మీ వైవాహిక బంధాన్ని ప్రేమబంధంతో ముడివేస్తుంది. ◻

# ప్రకృతి మాత

ప్రకృతి పెట్టిన భిక్షతోనే సమస్త ప్రాణికోటి జీవిస్తోంది. తులసిమొక్కను పూజించటం మన ఆచారం. నిత్యం పూజలందుకుని, సకల సౌభాగ్యాలనూ అందించే చల్లని తల్లి తులసిమాత.

ఆయుర్వేదంలో తులసికున్న ప్రాధాన్యత అంతా ఇంతా కాదు. తులసి ఆకులు, రసం ఆరోగ్యదాయకాలు. అంతేనా! మన ఆఖరి మజిలీ అయిన మరణ సమయంలో నోట్లో తులసితీర్థం పోస్తారు. అలా చేస్తే మోక్షం ప్రాప్తిస్తుందని ప్రగాఢంగా విశ్వసిస్తారు.బోడి వేపాకులు, కాయలు, బెరడు, కొమ్మలు ఒకటేమిటి వేపచెట్టులోని అణువణువూ మందుల ప్రాయమే.అవి అమ్మ వారు పోసినప్పుడు సోకాలని రెమ్మలతో విసరడం తెలిసిందే. వేప చర్మరోగాలను నశింప చేస్తుంది. అమ్మవారు అనే వ్యాధికి వేపలో నిక్షిప్తమై ఉన్న జగన్మాతే రక్ష అరుణాచల పర్వతానికి ప్రదక్షిణం చేసి భక్తులు తరిస్తారు. ఆ గిరి ప్రదక్షిణ చేస్తేనే ఆ క్షేత్ర దర్శన ఫలం దక్కుతుంది. మేరువు, సహ్య, మైనాకం మొదలైనవన్నీ దేవగిరులే. పరమశివుని నివాసం కైలాస పర్వతం. గంగాదేవి దాని మీది నుంచే భూలోకానికి చేరింది. పర్వతాలు భూమి పైభాగాన ఉన్నట్లు కనిపించినా.. నిజానికి భూమి చాలా లోతుగా వ్యాపించి ఉన్నాయి. అందుకే పర్వతాలను భూధరాలు, భూమిని పర్వతస్తని అనిపిలుచుకుంటాం.ప్రకృతి ఆరోగ్య ప్రదాయినే కాదు.. ఆ సౌందర్యం చూస్తే అప్రమేయమైన, మానసిక ప్రశాంతత కలుగుతుంది. ఉల్లాసం, తేజస్సు సొంతమవుతుంది. ఉపకారంతో పాటు ఉప దేశాన్ని అందిస్తుంది ప్రకృతి. సర్వులకూ సదా మేలు చేయమని, ప్రతి ప్రాణినీ సమంగా చూడమని, అందరినీ ఆదరించమని బోధిస్తుంది. సజీవమైన ప్రకృతి మనకు తల్లి, తండ్రి, గురువు, దైవం. కొండకోన, చెట్టుపుట్టా, పశువూ పక్షి . అవే మనకు అండాదండా. వాటి నుంచి నేర్చు కోవలసిందేంటో. మనలో సాత్విక, రాజస, తామసిక గుణాలను ప్రకృతే కల్పిస్తోంది. సృష్టి స్థితి లయలకు ఈ గుణత్రయమే ఆధారం! ప్రకృతి మాతను పూజిద్దాం. ప్రశాంత చిత్తంతో మనుగడ సాగిద్దాం. ◻

ఆధ్యాత్మికం

# చికెన్ పచ్చడి



**కావలసినవి :** బోన్లెస్ చికెన్ కిలో, కారం కప్పు, ఉప్పు: ముప్పావు కప్పు, గసగసాలు: 3 టేబుల్స్పూన్లు, అల్లం: 50గ్రా. వెల్లుల్లి పావుకిలో, నిమ్మరసం అరకప్పు, జీలకర్ర పొడి: టీస్పూను, మెంతిపొడి టీస్పూను, జీలకర్ర 2 టీస్పూన్లు, ఆవాలు: 2 టీస్పూన్లు, పసుపు: టీస్పూను, నూనె: సరిపడ, మసాలాకోసం ధనియాలు: 3 టేబుల్ స్పూన్లు, లవంగాలు: ఆరు, దాల్చిన నాలుగు టీస్పూన్లు అనాసపువ్వు ఒకటి(ఇవన్నీ బాణలిలో ఓ రెండు నిమిషాలు వేయించి చల్లారాక పొడి చేయాలి.), నూనె:

**తయారుచేసే విధానం:** .. గసగసాలు వేయించాలి. మిక్సీలో వేసి మెత్తగా అయ్యాక అల్లంవెల్లుల్లి కూడా వేసి తిప్పాలి. చికెన్ ముక్కల్ని ఉప్పు, పసుపు వేసి కడిగి పక్కన ఉంచాలి. బాణలిలో నూనె వేసి ముక్కల్ని కొంచెంకొంచెంగా వేసి మీడియం మంటమీద బాగా వేయించాలి. తరవాత బాణలిలో నాలుగైదు టేబుల్స్పూన్ల నూనె మాత్రమే ఉంచి ఆవాలు, జీలకర్ర వేసి వేయించాలి. తరువాత అల్లంవెల్లుల్లిముద్ద, పసుపు గరంమసాలా వేసి బాగా వేయించి చల్లారనివ్వాలి. ఇప్పుడు వెడల్పాటి గిన్నెలో కారం, ఉప్పు, జీలకర్రపొడి, మెంతిపొడి వేసి కలపాలి. ఆరిన తరవాత వేయించిన పోపు, వేయించి పక్కన ఉంచిన చికెన్ ముక్కలు వేసి బాగా కలపాలి. చివరగా నిమ్మరసం కూడా వేసి కలపాలి. మర్నాటికి ముక్క ఊరి బాగుంటుంది. పులుపు సరిపోలేదనుకుంటే మరికాస్త నిమ్మరసం పిండుకుంటే సరి. ◻

## జాతీయ క్రీడలు: తెలంగాణ ఖాతాలో

# మరో పతకం

### టేబుల్ టెన్నిస్‌లో కాంస్యం



**న్యూఢిల్లీ:** జాతీయ క్రీడల్లో తెలంగాణ ఖాతాలో పదో పతకం వచ్చి చేరింది. ఉత్తరాఖండ్ వేదికగా జరిగిన ఈ జాతీయ క్రీడలకు సంబంధించి టేబుల్ టెన్నిస్ విభాగంలోని టీమ్ ఈవెంట్లో తెలంగాణపురుషుల జట్టుకు పోరాడి ఓడి మూడో స్థానంలో సరిపెట్టుకోవడంతో ఎట్టకేలకు కాంస్య పతకం లభించింది. సూరావజ్జుల స్నేహిత్, అలీ మొహమ్మద్, మొహమ్మద్ అలీ, స్వర్ణేందు చౌధురీ, సంతోష్ రమేశ్ కుమార్లతో కూడిన తెలంగాణ జట్టు సెమీఫైనల్లో ఓడిపోయింది. మహారాష్ట్రతో జరిగిన సెమీఫైనల్ మ్యాచ్‌లో తెలంగాణ 0-3తో పరాజయం పాలైంది. తొలి మ్యాచ్‌లో స్నేహిత్ 6-11, 7-11, 9-11తో జశ్ మోదీ చేతిలోను, రెండో మ్యాచ్‌లో మొహమ్మద్ అలీ 9-11, 9-11, 6-11తో రీగన్ చేతిలో, మూడో మ్యాచ్‌లో స్వర్ణేందు చౌధురీ 12-10, 1-11, 9-11, 3-11తో చిన్మయ సోమయ్య చేతిలో ఓడిపోయారు. కాగా మరో సెమీఫైనల్లో తమిళనాడు 2-3తో పశిమ్చ బెంగాల్ చేతిలో పరాజయం చూవిచూసి కాంస్యంతో సరిపెట్టుకుంది. ఫైనల్లో పశిమ్చ బెంగాల్ 3-0తో మహారాష్ట్రపై నెగ్గి పసిడి పతకం సొంతం చేసుకుంది. మహిళల విభాగంలోనూ పశిమ బెంగాల్ జట్టుకే స్వర్ణ పతకం లభించింది. సుతీర్థ ముఖర్జీ, ఐహిక ముఖర్జీ, పొయ్మంతీ బైస్యా, మోమా దాస్, మోహిత దత్తాలతో కూడిన పశ్చిమ బెంగాల్ ఫైనల్లో 3-0తో మహారాష్ట్రపై గెలిచింది. ఈ జాతీయ క్రీడల్లో ఇప్పటి వరకూ తెలంగాణ 10 పతకాలతో (1 స్వర్ణం, 2 రజతాలు, 7 కాంస్యాలు) 29వ స్థానంలో ఉంది.

## ప్రపంచకప్ ట్రయల్స్‌లో

# మెరిసిన తెలంగాణ షూటర్ ఇషా

### అగ్రస్థానాల్లో రుద్రాంక్ష్, సిఫ్ట్‌కౌర్



**న్యూఢిల్లీ:** కర్ణిసింగ్ షూటింగ్ రేంజ్ వేదికగా జరుగుతున్న షూటింగ్ ప్రపంచ కప్ ట్రయల్స్ 1లో తెలంగాణ యువ షూటర్ ఇషా సింగ్ మెరిసింది. మహిళల 25 మీటర్ల పిస్టల్ ట్రయల్స్‌లో ఒలింపియన్ ఇషా సత్తాచాటింది. తన గురికి తిరుగులేదని నిరూపిస్తూ ఈ యువ షూటర్ 35 పాయింట్లతో రెండో స్థానంలో నిలిచింది. పంజాబ్‌కు చెందిన సిమ్రన్ ప్రీత్ కౌర్‌బ్రార్ (36), ఒలింపిక్ డబుల్ మెడలిస్ట్ మనుభాకర్ (31) వరుసగా ఒకటి, మూడు స్థానాలు దక్కిం చుకున్నారు. మరోవైపు పురుషుల 10 మీటర్ల ఎయిర్‌రైఫిల్‌లో మహారాష్ట్ర షూటర్‌రుద్రాంక్ష్ పాటిల్, మహిళల 50 మీటర్ల రైఫిల్ త్రీ పొజిషన్స్‌లో సిఫ్ట్‌కౌర్ సమ్రా అగ్రస్థానాల్లో నిలిచారు.

# 'రంజీ'లో.. సౌరాష్ట్ర విఫలం

### 98 పరుగుల తేడాతో గుజరాత్ గెలుపు

**న్యూఢిల్లీ:** రంజీ ట్రోఫీ నాలుగో క్వార్టర్ ఫైనల్లో సౌరాష్ట్రపై గుజరాత్ ఇన్నింగ్స్ 98 పరుగుల తేడాతో గెలుపొందింది. తద్వారా సెమీస్‌కు అర్హత సాధించింది. ఈ మ్యాచ్‌లో సౌరాష్ట్ర ప్లేయర్లు రెండు ఇన్నింగ్స్‌లో దారుణంగా విఫలమయ్యారు. తొలిఇన్నింగ్స్‌లో చిరాగ్‌జానీ(69), రెండో ఇన్నింగ్స్‌లో హార్విక్ దేశాయ్ (54) మాత్రమే అర్ధ సెంచరీలతో పర్వాలేదనిపించారు. ఈమ్యాచ్‌లో టీమిండియా నయావాల్ చతేశ్వర్ పుజారా రెండు ఇన్నింగ్స్‌ల్లో విఫలమయ్యాడు. తొలి ఇన్నింగ్స్‌లో 26 పరుగులు చేసిన పుజారా, రెండో ఇన్నింగ్స్‌లో 2 పరుగులకే ఔటయ్యాడు. ఇక మంగళవారం తొలుత బ్యాటింగ్ చేసిన సౌరాష్ట్ర 216 పరుగులకే ఆలౌటైంది. చింతన్‌గజా 4, జయ్‌మిత్ పటేల్, సిద్దార్థ్ దేశాయ్‌తలో 2, నగస్వల్లా, రవి బిష్ణోయ్ చెరోవికెట్ పడగొట్టారు. సౌరాష్ట్ర బ్యాటర్లలో చిరాగ్ జానీ హాఫ్ సెంచరీతో పర్వాలేదనిపించగా,




హార్విక్‌దేశాయ్(22), పుజారా, షెల్డన్‌జాక్సన్ (14), వసవద (39నాటౌట్), ధర్మేంద్రజడేజా (22), ఉనద్కత్ (14) రెండంకెల స్కోర్లు చేశారు. అనంతరం బరిలోకిదిగిన గుజరాత్ బ్యాటర్లు చెలరేగి ఆడారు. జయ్మిత్ పటేల్ (103), ఉర్విల్ పటేల్ (140) సెంచరీలతో కదంతొక్కగా, మనన్ హింగ్ రజియా (81) భారీఅర్ధ సెంచరీతో రాణించాడు. వీరికి తోడు రవి బిష్ణోయ్ (45), చింతన్ గజా (39), విశాల్ జేస్వాల్ (28), ప్రియాంక్ పంచల్ (25) ఓమోస్తరు స్కోర్లు చేయడంతో గుజరాత్ తొలి ఇన్నింగ్స్‌లో 511 పరుగుల భారీ స్కోర్ చేసింది. సౌరాష్ట్ర బౌలర్లలో ధర్మేంద్ర జడేజా ఐదు, చిరాగ్ జానీ 4, జయదేశ్ ఉనద్కత్ ఓ వికెట్ పడగొట్టారు. 295 పరుగులు వెనుకపడి రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన సౌరాష్ట్ర ఈ ఇన్నింగ్స్‌లో ఇంకా దారుణమైన ప్రదర్శన చేసింది. గుజరాత్ బౌలర్లు పిజడేజా (4 వికెట్లు), నగస్వల్లా (3), బిష్ణోయ్ (2), చింతన్ గజా (1) ధాటికి రెండో ఇన్నింగ్స్‌లో 197 పరుగులకే చాప చుట్టేసింది. ఫలితంగా గుజరాత్ ఇన్నింగ్స్ తేడాతో ఘన విజయం సాధించింది. సౌరాష్ట్ర సెకెండ్ ఇన్నింగ్స్‌లో హార్విక్ దేశాయ్ (54) టాప్ స్కోరర్గా నిలిచాడు. చిరాగ్ జానీ (26), షెల్డన్ జాక్సన్ (27), వసవద (11), డిజడేజా (19), ఉనద్కత్ (29) రెండంకెల స్కోర్లు చేశారు. మిగతా మూడు క్వార్టర్ ఫైనల్స్‌లో ముంబై, హార్యానా, విదర్భ, తమిళనాడు.. జమ్మూ అండ్ కశ్మీర్, కేరళ జట్లు తలపడుతున్నాయి.










## అంతర్జాతీయ క్రికెట్‌లో..

# సెంచరీల హీరోలు

### 100 సెంచరీలతో వరల్డ్ హీరో సచిన్

### రెండు, మూడు స్థానాల్లో కోహ్లీ, రోహిత్

**న్యూఢిల్లీ:** భారత్ కెప్టెన్ రోహిత్ శర్మ తన అద్భుతమైన బ్యాటింగ్‌తో భారత్‌ఇంగ్లాండ్ జట్ల మధ్య జరిగిన మూడో వన్డేలో ఎన్నో రికార్డులను సృష్టించాడు. తన తుఫాన్ వన్డే సెంచరీ ద్వారా అనేక రికార్డులు బద్దలు కొట్టాడు. ద్రవిడ్ రికార్డును అధిగమించిన రోహిత్, 30 ఏళ్ల లోపు అత్యధిక సెంచరీలు చేసిన భారతీయ బ్యాట్స్‌మన్‌గా నిలిచాడు. అతని అద్భుత ప్రదర్శన భారతదేశానికి విజయాన్ని అందించింది. రోహిత్ తనవన్డే కెరీర్‌లో 32వసెంచరీ సాధించాడు. అతను అంతర్జాతీయ క్రికెట్‌లో అనేక గొప్ప సెంచరీలు సాధించాడు. భారతదేశం తరపున అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక సెంచరీలు చేసిన ముగ్గురు భారతీయ బ్యాట్స్‌మెన్ల జాబితాలో రోహిత్ ఒకడిగా చేరాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక సెంచరీలు చేసిన భారత్ ప్లేయర్లలో సచిన్ టెండూల్కర్ తన పేరు లిఖించుకున్నాడు. ప్రపంచంలో 100 సెంచరీలు చేసిన ఏకైక బ్యాట్స్‌మన్‌గా అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. ఈ రికార్డును ఇప్పటివరకు ఎవరూ బద్దలు కొట్టలేకపోయారు. సచిన్ టెండూల్కర్ టెస్ట్, వన్డేలలో చాలా గొప్ప ఇన్నింగ్స్‌లు ఆడాడు. విరాట్ కోహ్లీ 81 సెంచరీలు: ఈ జాబితాలో టీమిండియా మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ రెండవ స్థానంలో ఉన్నాడు. అతను ఇప్పటివరకు తన కెరీర్‌లో భారతదేశం తరపున మొత్తం 81 అంతర్జాతీయ సెంచరీలు సాధించాడు. సచిన్ టెండూల్కర్ అత్యధిక సెంచరీల రికార్డును బద్దలు కొట్టగల ఏకైక బ్యాట్స్‌మన్ విరాట్ కోహ్లీ. అయితే, గత కొంతకాలంగా కోహ్లీ మంచి ఫామ్‌లో లేదు. ఇక అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక సెంచరీలు కొట్టిన టీమిండియా జాబితాలో కెప్టెన్ రోహిత్ శర్మ తదుపరి స్థానంలో ఉన్నాడు. ఇప్పటి వరకూ అతడు 49 సెంచరీలు చేశాడు. ఈ జాబితాలో టీమిండియా ప్రస్తుత టెస్ట్, వన్డే కెప్టెన్ రోహిత్ శర్మ మూడో స్థానానికి చేరుకున్నాడు. అతను భారతదేశం తరపున మొత్తం 49 సెంచరీలు చేశాడు. రోహిత్ ఇప్పుడు అంతర్జాతీయ క్రికెట్‌లో టెస్టులు, వన్డేలు, టీ20లతో సహా మొత్తం 49 సెంచరీలు సాధించాడు. ప్రత్యేకత ఏమిటంటే రోహిత్ శర్మ కూడా తన కెరీర్‌లో మూడు డబుల్ సెంచరీలు సాధించాడు. భారతదేశంలోనే కాదు, ప్రపంచంలోనే ఈ ఘనత సాధించిన ఏకైక బ్యాట్స్‌మన్ అతను. అతని ఈ రికార్డును ఎవరూ బద్దలు కొట్టలేకపోయారు.

# గుకేశ్‌కు షాక్

### ఫాబియానో చేతిలో ఓటమి

**న్యూఢిల్లీ:** భారత యువ గ్రాండ్ మాస్టర్, ప్రపంచ చాంపియన్ దొమ్మరాజు గుకేశ్‌కు ఫ్రీస్టయిల్ గ్రాండ్‌స్లామ్ చెస్ టోర్నీలో షాక్ తగిలింది. వరుసగా రెండో క్వార్టర్స్ మ్యాచ్‌లోనూ అతడు అమెరికా ఆటగాడు ఫాబియానో కరువానా చేతిలో ఓడిపోయాడు. ఈ టోర్నీ బరిలో నిలవాలంటే తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో గుకేశ్ 18 ఎత్తుల్లో చిత్తయ్యాడు. టైటిల్ పోరు నుంచి నిష్క్రమించిన గుకేశ్. ఇక చివరి నాలుగు స్థానాల కోసం ఆడనున్నాడు. అంతకు ముందు ఫ్రీస్టయిల్ గ్రాండ్‌స్లామ్ చెస్ టూర్‌లో క్వాలిఫయర్స్ చివరి మ్యాచ్‌లో స్టార్




ప్లేయర్ మాగ్నస్ కార్లసన్ చేతిలో ఓటమి పాలైనప్పటికీ గుకేశ్ ముందంజ వేశాడు. ఈ టోర్నీ మొత్తంలో 9 మ్యాచ్‌లు ఆడిన గుకేశ్ స్థాయికి తగ్గ ప్రదర్శన కనబర్చలేకపోయాడు. ఒక్క మ్యాచ్‌లోనూ విజయం సాధించని భారత గ్రాండ్‌మాస్టర్ ఏడు మ్యాచ్‌లను డ్రా చేసుకొని మరో రెండు మ్యాచ్‌ల్లో ఓటమి పాలయ్యాడు. ఫలితంగా గుకేశ్ ఖాతాలో 3.5 పాయింట్లు చేరాయి. పది మంది ప్లేయర్లు పాల్గొంటున్న ఈ టోర్నీలో ఎనిమిదో స్థానంలో నిలవడం ద్వారా గుకేశ్ నాకౌట్లో అడుగుపెట్టాడు.

క్వాలిఫయింగ్ దశ ముగిసే సరికి ఫ్రాన్స్ గ్రాండ్‌మాస్టర్ అలిరెజా ఫిరౌజా, ఉజ్బేకిస్తాన్‌కు చెందిన జవోకిర్ సిందరోవ్ చెరో 6.5 పాయింట్లతో తొలి రెండు స్థానాల్లో నిలిచారు. అమెరికా గ్రాండ్‌మాస్టర్ ఫాబియానో కరున (6 పాయింట్లు) మూడో స్థానం దక్కించుకోగా మాగ్నస్ కార్లసన్ (నార్వే), హికారు నకమురా (అమెరికా) చెరో 5.5 పాయింట్లతో వరుసగా నాలుగో, ఐదో స్థానాల్లో నిలిచారు. జర్మనీకి చెందిన విన్సెంట్ కైమెర్ 4 పాయింట్లతో ఆరవ ప్లేస్ దక్కించుకున్నాడు. ఉజ్బేకిస్తాన్‌కు చెందిన నొదిర్బెక్ అబ్దుసత్తోరోవ్, గుకేశ్ చెరో 3.5 పాయింట్లతో వరుసగా ఏడు, ఎనిమిదోస్థానాల్లో నిలిచారు.

# రూ.9లక్షల కోట్లు ఇన్వెస్టర్లకు లాస్!



**ముంబై, ఫిబ్రవరి 11:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం భారీ నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాల నేపథ్యంలో వరుసగా ఐదో రోజూ సూచీలు భారీ నష్టాలు ఎదుర్కొన్నాయి. స్టీల్, అల్యూమినియం దిగుమతులపై 25శాతం టారిఫ్ విధిస్తానని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పేర్కొనడం, ఈ విషయంలో ఎలాంటి మినహాయింపులూ ఉండవన్న ప్రక టనలు వాణిజ్య యుద్ధ భయాలను తీవ్రతరం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో అంతర్జాతీయ మార్కెట్లతో పాటు మన మార్కెట్లూ అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. స్మాల్, మిడ్‌క్యాప్ స్టాక్స్‌లో కూడా అమ్మకాలు వెల్లు వెత్తాయి. ఓ దశలో సెన్సెక్స్ 1200 పాయింట్ల మేర నష్ట పోగా, నిఫ్టీ 23వేల దిగువకు చేరింది. చివరికి సెన్సెక్స్ 1080.20 పాయింట్ల నష్టంతో 76,293.60 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 309.80 పాయింట్లు నష్టపోయి 23,071.80 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ 60పైసలు పెరిగి రూ.86.85 వద్ద ముగిసింది. ఒక్క భారతీ ఎయిర్‌టెల్ మినహా మిగిలిన అన్ని షేర్లూ నష్టాల్లోనే ముగిసాయి. జొమాటో, టాటా స్టీల్, టాటామోటార్స్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎల్‌అండ్‌టి వంటి షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. ఇన్వెస్టర్ల సంపదగా భావించే బిఎస్ఇలో నమో దిత కంపెనీల మొత్తం విలువ దాదాపు రూ.9 లక్షల కోట్లు లావిరైరూ.408 లక్షల కోట్లకు చేరింది. అంతర్జాతీయంగా బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 76 డాలర్ల వద్ద ట్రేడవగా, బంగారం ఔన్సు 2932 డాలర్ల వద్ద కొన సాగింది. స్టీల్, అల్యూమినియంపై టారిఫ్ విధించడంతో పాటు రానున్న రెండ్రోజుల్లో తమపై సుంకాలువేస్తున్న వారిపై ప్రతీకార సుంకాలు విధిస్తానంటూ ట్రంప్ చేస్తున్న వ్యాఖ్యలు వాణిజ్య భయాలను పెంచుతున్నాయి. దేశీయ ఈక్విటీ మార్కెట్‌లో విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్ల అమ్మకాలు కొన సాగుతున్నాయి. ఫిబ్రవరి 10న కూడా రూ.2,463 వేల కోట్ల విలువైన షేర్లను విక్రయించారు. దేశీయంగా రూపాయి మరింత బలహీన పడుతుండడం కూడా విదేశీ ఇన్వెస్టర్ల అమ్మ కాలకు ప్రధాన కారణంగా నిలుస్తోందని విశ్లేషకులు చెబుతు న్నారు.

## రాబడులపై భయాలు వద్దు: రాధికా గుప్తా

**ముంబై, ఫిబ్రరి 11:** అంతర్జాతీయ మార్కెట్లలో ప్రతికూల సంకేతాల నడుమ స్టాక్ మార్కెట్లు గత కొన్ని రోజులుగా వరుసగా నష్టాల్లోకి జారుకుంటున్నాయి. దీంతో మిడ్ క్యాప్, స్మాల్ క్యాప్ సిప్‌ల రాబడులపై ఇన్వెస్టర్లలో భయాందోళనలు నెలకొన్నాయి. ఈ విషయంపై సోషల్ మీడియా వేదికగా చర్చలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఎడెల్వీస్ మ్యూచువల్ ఫండ్ సీఈఓ, ఎండీ రాధికా గుప్తా ఇన్వెస్టర్లకు కొన్ని విలువైన సూచనలు చేశారు. సిస్టమాటిక్ వెస్ట్‌మెంట్‌ప్లాన్‌లపై భయాందోళన చెందాల్సిన అవసరం లేదని ఆమె తెలిపారు. మిడ్, స్మాల్ క్యాప్ సిప్‌లకు కేటాయింపుల్లో సమతౌల్యం పాటించాలని ఎక్స్ వేదికగా ఆమె సూచించారు. మిడ్, స్మాల్ క్యాప్ సిప్‌లలో పెట్టుబడి పెట్టేవారు ముఖ్యంగా ఈ కింద విషయాలను గుర్తుంచుకోవాలని రాధికా గుప్తా తెలిపారు. అందులో మొదటిది మిడ్, స్మాల్‌క్యాప్ సిప్‌లలో అనుగుణంగా ముఖ్యమన్నారు. మొత్తం పెట్టుబడుల్లో 30శాతం ఫ్లెక్సీక్యాప్ ఫండ్లలో పెట్టాలని సూచించింది. మార్కెట్లలో ఉంటే అస్థిరత గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని గుప్త అన్నారు. దీనికోసం ఓ ఉదాహరణను తెలిపారు. 2006 నుంచి




2013 వరకు రాబడుల్ని ఒసారి గుర్తించేంత ఆసక్తికరమైన రిటర్నులు ఉండవు. స్వల్పకాలంలో వచ్చేమార్కెట్ భయాలను పట్టించుకోవద్దని రాధిక.. సిప్‌లలో లాభాలు రావాలంటే దీర్ఘకాలం మదుపు చేయాలని సూచించారు. ఈ విషయంతో ఎవరూ రావాలంటే దీర్ఘకాలం మదుపు లాభాలు రావాలంటే ఈ విషయంతో ఎవరూ విభేదించలేరు. సిప్‌లలో మంచి రాబడులు రావాలంటే కనీసం 10 సంవత్సరాలు, అంతకంటే ఎక్కువసంవత్సరాలు సహనంతో వేచిఉండాలి. మానుగత పెట్టుబడుల ప్రణాళిక అనేది సామాన్యులకు ఓ సాధారణ పొదుపు పెట్టుబడి సాధనం అని గుప్త అన్నారు. క్రమశిక్షణతో కూడిన ఈ దీర్ఘకాలిక వ్యూహాలపై దృష్టిసారించాలన్నారు. స్వల్పకాలిక ఆందోళనలతో భయపడుతున్నారు.

## పిఎఫ్ వడ్డీరేట్లపై కీలక సమీక్ష

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11:** ప్రభుత్వ, ప్రైవేట్ రంగ ఉద్యోగులకు గుడ్‌న్యూస్. 2024-25 ఆర్థిక సంవత్సరానికిగాను ప్రావిడెంట్ ఫండ్ వడ్డీరేటు పెంపుపై ఫిబ్రవరి 28న జరగనున్న ఇపిఎఫ్ఒ బోర్డు సమావేశంలో చర్చించనున్నారు. మధ్యతరగతి ప్రజలకు ఊరటనిచ్చే ఉద్దేశ్యంతోనే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకునే ఛాన్స్ ఉంది. 2025 బడ్జెట్‌లో మధ్యతరగతి ప్రజలకు ప్రభుత్వం అనేక ప్రకటనలు, హామీలు ఇచ్చింది. వీటిలో ముఖ్యమైంది రూ.12 లక్షల వరకు వార్షిక ఆదాయంపై పన్ను మినహాయింపు. ఇప్పుడు ప్రభుత్వం త్వరలోనే ఉద్యోగస్థులైన మధ్యతరగతి వారికి మరో గుడ్‌న్యూస్ చెప్పనుంది. పిఎఫ్ వడ్డీరేటును ప్రభుత్వం పెంచుతున్నట్లు అధికారిక వర్గాల ద్వారా తెలుస్తోంది. ప్రభుత్వం ప్రస్తుతం ఆర్థిక వ్యవస్థను పునరుద్ధరించడంపై ఫోకస్ పెట్టింది. డిమాండ్, వినియోగాన్ని పెంచడం అవసరం ఉంటుంది. ఆదాయపు పన్ను మినహాయింపు పరిమితిని పెంచిన తర్వాత ఇప్పుడు పిఎఫ్ వడ్డీరేటును పెంచడాన్ని ప్రభుత్వం పరిశీలించే అవకాశం ఉంది. దీని వల్ల మధ్య తరగతి ఉద్యోగుల పిఎఫ్ పొదుపుపై ఎక్కువ రాబడి వస్తుంది. దీంతో వారు ఇతర ఖర్చులను కూడా పెంచుకోవచ్చు.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.